సమావేశము - VII
వాల్యూము - II
సెం. 3

వెల : రూ. 18-00
25 మార్చి, 2017
శనివారం,
(శక సం. 1939,
చైత్రం - 4)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

<u>విషయ సూచిక</u>

I. సభా కార్యక్రమం : ... 1

1. ప్రకటన:
శాసన సభలో ప్రభుత్వ బిల్లులు ఆమోదించడం గురించి.

II. ప్రశ్నోత్తరాలు ... 1

III. లఘు చర్చ : ... 19

1. బలహీన వర్గాల సంక్షేమం గురించి (కొనసాగింపు)

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (ఏడవ సమావేశము – ఎనిమిదవ రోజు)

## శనివారం, మార్చి 25, 2017

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### I. సభా కార్యక్రమం

### 1. ప్రకటన

MR. CHAIRMAN: I am to announce to the House that I have received following Message from the Hon'ble Speaker, Telangana Legislative Assembly:

"In accordance with Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, I transmit a copy in each of the following Bills as passed by the Legislative Assembly on 23.3.2017 and 24.3.2017:

1. The Telangana Payment of Salaries and Pensions and Removal of Disqualification (Amendment) Bill, 2017 (L.A. Bill No.1 of 2017).
2. The Telangana Bhoodan and Gramdan (Amendment) Bill, 2017 (L.A. Bill No.2 of 2017).
3. The Telangana State Scheduled Castes and Scheduled Tribes Special Development Fund (Planning, Allocation and Utilization of Financial Resources) Bill, 2017 (L.A. Bill No.3 of 2017).

The above Bills will be taken-up on 27.3.2017."

### II. ప్రశ్నోత్తరాలు

గౌరవ సభ్యులందరికీ ఒక చిన్న సూచన. ఈరోజు బిజినెస్ ఎక్కువగా ఉన్న కారణాన లిస్ట్ అయిన బిజినెస్ మాత్రమే టేకప్ చేయడం జరుగుతుంది. Other than this business, ఇక ఏదీ టేకప్ చేయబడదు. క్వశ్చన్స్ విషయానికి వస్తే – ఎవరైతే క్వశ్చన్ వేశారో వాళ్లు ఆ క్వశ్చన్‌కే పరిమితం కావాలని విజ్ఞప్తి చేస్తూ, నేటి బిజినెస్ పూర్తి కావడానికి సహకరించవలసిందిగా కోరుతున్నాను. Now, Question Hour.

### సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం సరఫరా

ప్రశ్న నెం. 1843 (51)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ:– గౌరవనీయులైన ఆర్థిక మరియు ప్రణాళిక మరియు పౌర సరఫరాల శాఖల మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

అ) పలు సాంఘిక ఆశ్రమ పాఠశాలలు మరియు వసతి గృహాలకు చౌక ధరల దుకాణాల ద్వారా సరఫరా చేయబడుతున్న సన్న బియ్యం నాసిరకంగా ఉంటున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయినచో, పౌర సరఫరాల సంస్థ నుండియే నేరుగా సన్న బియ్యాన్ని వసతి గృహాలకు సరఫరా చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా? మరియు

ఇ) అయినచో, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

గౌ. ఆర్థిక మరియు ప్రణాళిక మరియు పౌర సరఫరాల శాఖల మంత్రి (శ్రీ ఈటల రాజేందర్):– అ) లేదండీ

ఆ) తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లిమిటెడ్, మండల స్థాయి స్టాక్ పాయింట్ల నుండి హాస్టళ్లకు మేలు రకం బియ్యాన్ని(సన్న బియ్యం) సరఫరా చేస్తున్నది.

ఇ) నిర్దిష్ట ప్రమాణాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ సన్న బియ్యాన్ని సేకరిస్తున్నది. వండిన బియ్యాన్ని పరీక్షించిన తర్వాత అనుమతించడమవుతుంది. బియ్యం బాగా

నాణ్యమైనవని సంతృప్తి చెందిన తర్వాత హాస్టళ్లకు సరఫరా చేయడమవుతున్నది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, మొట్టమొదటగా గౌరవ ఆర్థిక మరియు ప్రణాళిక మరియు పౌర సరఫరాల శాఖల మంత్రిగారికి, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి తప్పకుండా మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో, మేము కూడా ఆ బ్యాక్‌గ్రౌండు నుంచి వచ్చిన వాళ్లమే, సన్న బియ్యం ఇవ్వడం ఒక మంచి పరిణామం, దీన్ని మేము స్వాగతిస్తున్నాం. ఇంకా మెరుగైన పద్ధతి కోసం, సప్లైలో చోటుచేసుకుంటున్న ల్యాప్సెస్ ఏమిటి, వాటిని ఎలా అరికట్టాలో సూచించే ప్రయత్నం చేస్తాను. ముఖ్యంగా సివిల్ సప్లైస్ డిపార్టుమెంటులో సంస్కరణలు తీసుకొచ్చిన తర్వాత, ఇదే సందర్భాన్ని పురస్కరించుకొని సైబరాబాదు పోలీసు కమిషనర్‌గా పని చేసిన, ప్రస్తుతం సివిల్ సప్లైస్ కార్పోరేషన్ కమిషనర్‌గా పని చేస్తున్న సి.వి. ఆనంద్ గారికి ఇన్నోవేటివ్ లీడర్‌షిప్ అవార్డు వచ్చినందుకు మీద్వారా ఒక సభ్యుడిగా నేను అభినందనలు తెలియజేస్తున్నాను. రూ.10600కోట్లు పెండింగున్న నేపథ్యంలో కొంత ఆదాయం సమకూర్చిన పరిస్థితి ఉంది. ఇదే ఒరవడి కమర్షియల్ ట్యాక్సెస్ వ్యవహారంలో కొనసాగిస్తే చాలా ఆదాయం వచ్చే అవకాశం ఉంది. దాని వల్ల ఇంకా ఎక్కువ అప్పులు చేసే అవసరం ఉండకూడదన్నదే మా ప్రయత్నం.

సన్నబియ్యం వచ్చే సన్న ధాన్యాన్ని మిల్లర్లు యంయస్‌పి కంటే ఎక్కువగా క్వింటాలుకు రూ.1800 ల చొప్పున చెల్లిస్తూ కొనుగోలు చేసి, ప్రభుత్వానికి సప్లై చేసే కార్యక్రమం ఉంది. ఏ ఏ మిల్లర్లకు ఎలాట్‌మెంటు ఇచ్చారు, ప్రభుత్వం నిర్దేశించిన ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేశారా లేదా అన్నది సంబంధిత జిల్లా జాయింట్ కలెక్టరు, డియస్‌ఓ సర్టిఫై చేసి, ఆ వివరాలు పొందుపరచాలి. కానీ ఏమి జరుగుతోందంటే, వరుస కరువులతో నల్గొండ జిల్లాలో ఈసారి సన్న ధాన్యం దిగుబడి కొంత తగ్గింది. నల్గొండ సెంటర్‌గా, వీళ్లు సిద్దిపేట, వనపర్తి, మహబూబ్‌నగర్ వంటి ఆరు చుట్టుప్రక్కల జిల్లాలకు సప్లై చేయాలి, కానీ అంత కెపాసిటీ లేదు. ఇటీవల బీహారులో కొనుగోలు చేసి, అక్కడి నుంచి రైల్వే వ్యాగన్ల ద్వారా బీహార్ టు మిర్యాలగూడ ఒక పాయింట్ పెట్టుకొని, ఏజెంట్స్ ద్వారా సప్లై చేస్తున్నారు.

సివిల్ సప్లైస్ డిపార్టుమెంటుకి చెందిన విజిలెన్స్ వాళ్లు రూ.5 కోట్ల విలువైన సన్న ధాన్యాన్ని సీజ్ చేయడం జరిగింది. అక్కడ క్వింటాలు రూ.2వేలకు కొని ఇక్కడ ప్రభుత్వానికి రూ.3వేల చొప్పున విక్రయిస్తున్నారు. మంత్రిగారు చాలా అవగాహన ఉన్న వ్యక్తి. హెచ్‌డిపిఇ ప్లాస్టిక్ వైట్ బ్యాగుల్లో ప్యాక్ చేస్తున్నారు, బిపిటి సన్నబియ్యం ఇస్తున్నారు, ఇంకా ఇవ్వవలసిన అవసరం ఉంది. అయితే వార్డెన్లు, టీచర్లు కొన్ని చోట్ల దుర్వినియోగం చేస్తున్నారు. వాళ్లు మధ్యాహ్నం అక్కడే భోజనం కూడా చేస్తున్నారు. అయితే విద్యార్థుల ఫుల్ అటెండెన్స్ చూపించి బియ్యాన్ని డ్రా చేస్తూ, బియ్యాన్ని ప్రక్కదారి పట్టిస్తున్నారు కొంత మంది వార్డెన్లు, టీచర్లు. దాని మీద ఏమి చర్యలు తీసుకున్నారు? మీరు కమాండ్ కంట్రోల్ సెంటర్లు పెట్టారు, బాగానే ఉంది. 1500 వాహనాలు తిరుగుతున్నాయి, నిన్న కూడా మీరు మీటింగు పెట్టారు. రూపాయికి కిలో బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తున్నారు

రేషన్ షాపు డీలర్లు మిల్లర్స్‌కి అమ్మితే ఇన్‌టర్న్ మిల్లర్స్ మార్కెట్లో వాటిని కోళ్ల ఫారాలకి సప్లై చేస్తున్నారు. రీసైక్లింగ్‌కి సంబంధించి మీరు కూడా నిన్న స్ట్రిక్ట్ వార్నింగ్ ఇచ్చారు. అలాంటి వాటి మీద మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారు? సన్నబియ్యం ప్రక్కదారి పట్టకుండా మిల్లర్ల మీద ఏమి యాక్షన్ తీసుకుంటున్నారు, బయటి నుంచి వస్తున్న ధాన్యం విషయంలో అక్రమాలు జరగకుండా ఏమి ప్రయత్నాలు చేస్తున్నారో చెప్పాలని కోరుతున్నాను.

ఇది మంచి కార్యక్రమం, ఇంకా దీన్ని విస్తరించాలి. బడ్జెటులో తక్కువ కేటాయింపులు చేశారు. రూ.2200కోట్లు గత బడ్జెటులో ఉంటే, 2017-18లో ప్రగతి పద్దు కింద రూ.1732కోట్లు, నిర్వహణ పద్దు కింద రూ.27కోట్లు మాత్రమే కేటాయించారు. ఇంత పెద్ద ఎత్తున మీరు సంస్కరణలు తీసుకొచ్చినపుడు, ఈ-పాస్ ప్రవేశపెట్టినపుడు, కావలసిన వాహనాలు కొనుగోలు చేయాలనుకున్నపుడు, టీములు ఏర్పాటు చేసినపుడు ఖర్చు ఎక్కువ అవుతుంది కాబట్టి ఏ మార్గాల ద్వారా మీరు నిధులు సమకూర్చుకుంటారో తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ స్కీమును అభినందించినందుకు వారికి నా తరఫున ధన్యవాదాలు చెబుతున్నాను. 2016-17, 2017-18 సంవత్సరాలకు సన్న బియ్యం కోసం టెండర్లు పిలిచాము. గతంలో సన్న బియ్యం అంటే చాలా రకాల సన్న బియ్యాన్ని జీ.ఓ.లో చేర్చడం వల్ల కొంత ఇబ్బంది అయింది. గతంలో ఉన్న అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఈసారి బిపిటి వెరైటీ గానీ, సోన మసూరి, సోనా మసూరి.. బిపిటిలో 5204 వెరైటీ... ఈ మూడు వెరైటీలకు మాత్రమే జీ.ఓ. ఇవ్వడం జరిగింది. ఎందుకంటే, గతంలో సన్న బియ్యాలంటే నెల్లూరు సన్నాలు తీసుకొచ్చి పెట్టారు. చూడడానికి సన్నగానే ఉంటాయి కానీ వండితే అన్నం దొడ్డుగా అవుతుంది. మొదటి

సంవత్సరంలో కొంత ఇబ్బంది జరిగిన మాట వాస్తవమే. ఈసారి అలా కాకుండా స్పెసిఫిక్‌గా జీ.ఓ. ఇచ్చాం. వాస్తవానికి దొడ్డు వడ్ల కంటె సన్న వడ్లకి యంయస్‌పి తక్కువ. కానీ సన్న వడ్లు తక్కువ ఈల్డింగ్ వస్తుంది, ఎక్కువ డ్యురేషన్ ఉంటుంది.

మీకు తెలుసు, సన్న బియ్యం అంటే తెలంగాణ ప్రాంతంలో కొంచెం ఆర్థికంగా ఎక్కువ ఉన్న వాళ్లు తినే బియ్యం. అసలు తక్కువ డిమాండు ఉన్న వాటికి ఎక్కువ ధర ఉండడం, ఎక్కువ డిమాండు ఉన్న వాటికి తక్కువ ఉండడం జరిగింది. మొన్నటి సారి ఏమి చేశామంటే ... కేంద్ర ప్రభుత్వ యంయస్‌పి ఏమైనప్పటికీ, క్వింటాలు రూ.1800ల చొప్పున వడ్లు కొనుగోలు చేయాలని ఆర్డర్ చేసి 99.9శాతం ఎలౌ చేశాం. గవర్నమెంటు ఒకసారి ప్రొక్యూర్‌మెంటు చేస్తోందనే న్యూస్ పొక్కగానే, పదిహేను రోజుల ముందే సెట్ అయి, ఈరోజు బిపిటి వడ్ల ధర రూ.2200లు అయింది. ప్రభుత్వం ఎప్పుడైతే సన్నవడ్లను కొనుగోలు చేస్తోందని స్టేటుమెంటు ఇచ్చామో, తద్వారా కనీవినీ ఎరుగని రీతిలో రైతాంగానికి గొప్ప మేలు జరిగిన మాట వాస్తవం.

కొత్త బియ్యం వండితే కొంత ఇబ్బంది అవుతుంది కాబట్టి కొంత స్టీమ్ రైసును, అదే విధంగా కొంత రా రైసును ప్రొక్యూర్ చేయాలని చెప్పి స్టీమ్ రైసుకి కిలో రూ.30.50 పైసలు, రా రైసు రూ.30లుగా ధర నిర్ణయించాం. బిపిటి వడ్లు క్వింటాలు రూ.2200లకు పెరిగిన తర్వాత, ఆ ధరపడకవాళ్లు కొంత కిందకి మీదకి చేస్తున్నారు. మొన్ననే పిలిచి చెప్పాం, మీరు కనుక ఒప్పుకున్న రేటు ప్రకారం బియ్యం ఇవ్వకపోతే ఇబ్బందులు వస్తాయి, లాభం వచ్చినా నష్టం వచ్చినా మీరే భరించాలి, కాంట్రాక్ట్‌లో ఒకసారి టెండర్ ఎంటర్ అయిన తర్వాత మీరే చూసుకోవాలి, అది మాకు సంబంధం లేదని చెప్పాం. ధర రూ.2200లకు పెరిగిన తర్వాత, బీహార్ మరియు యు.పి నుంచి రైళ్లలో ధాన్యాన్ని తీసుకొచ్చి ఇక్కడ అమ్ముతున్న సందర్భంలో వాళ్లు మాకు దొరికారు. ఆల్‌రెడీ దాన్ని సీజ్ చేశాం. గొప్ప కాన్సెప్ట్‌తో కూడిన స్కీము కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో ఈ మూడు వెరైటీలు తప్ప వేరే వెరైటీకి పోయే ఆస్కారం లేదని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

బియ్యం దుర్వినియోగం గురించి గౌరవ సభ్యులు ప్రస్తావించారు. చౌకధరల దుకాణాల నుంచి ఈబియ్యం హాస్టల్స్‌కి పోవడం లేదు, నేరుగా మండల స్థాయిలో ఉండే స్టాక్ పాయింట్ల నుంచే పోతోంది. ఎక్కడా ఇబ్బంది లేదు. గతంలో పిల్లలకు 175 గ్రాములు, 165 గ్రాములని ఇచ్చే వారు. ఎదిగే పిల్లలు కాబట్టి లిమిట్ లేకుండా ఎంత తింటే అంత డ్రా చేసుకోండి, టీచర్లకు, అటెండర్లకు కూడా అన్నం పెట్టండి, వాళ్లు అక్కడ తినడం వల్ల కొంత శుచి, శుభ్రతకి ఆస్కారం కలుగుతుంది, క్వాలిటీ మెయిన్‌టెయిన్ అయ్యే అవకాశం ఉంది, లిమిట్‌లెస్‌గా పెట్టండని ఆర్డర్ ఇచ్చాం. ఎక్కడైనా దుర్వినియోగం జరుగుతుంటే మాదృష్టికి తీసుకురండి, చర్యలు తీసుకుంటాం.

అధ్యక్షా, వాస్తవానికి ఒకసారి బియ్యం డ్రా చేసుకున్న తర్వాత దాన్ని నియంత్రించవలసింది ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు. సివిల్ సప్లైస్ డిపార్టుమెంటుకి సంబంధం ఉండదు. అయినా మాకున్న టాస్క్‌ఫోర్సు టీములతో ఎప్పటికప్పుడు స్కూల్స్, హాస్టల్స్ దగ్గర దాడులు చేయించి దుర్వినియోగం కాకుండా, బియ్యం పక్కదారి పట్టకుండా చేస్తున్నాం. దొడ్డు బియ్యాన్ని సన్నబియ్యంగా మారుస్తున్నారనే మాట సుధాకర్ రెడ్డిగారు అన్నారు. అది అసాధ్యం. దొడ్డు బియ్యాన్ని సన్నబియ్యంగా మార్చే ఆస్కారం లేదు., అవి ఉండవు, అవి విరిగిపోతాయి. గతంలో కూడా ఆరోపణ చేశారు, అది సైంటిఫిక్ కాదు. దయచేసి దాన్ని మీ మదిలోంచి తీసేయాలని కోరుతున్నాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ డిపార్టుమెంటులో వెయ్యి కోట్లకు పైగా సేవ్ చేశారని ఈరోజు మీరే చెప్పారు. అది మామూలు విషయం కాదు. 2014, జూన్ 2 నుంచి దానికి ఎన్ని ప్రయత్నాలు చేశామో, ఎన్ని రకాలుగా టీములు ఏర్పాటు చేశామో, ఎంత merciless గా ఉన్నామో, ఎంత stubborn గా ఉండి ఎన్ని కేసులు పెట్టామో అది చేసే వాళ్లకే తెలుస్తుంది. సివిల్ సప్లైస్ డిపార్టుమెంటులో గతంలో ఉన్న రుగ్మతలను 70,75శాతం రూపుమాపామనే విషయాన్ని తెలియజేస్తున్నాను. మిగతా లీకేజీలను అరికట్టి, సివిల్ సప్లైస్ డిపార్టుమెంటు ఒక గొప్ప ప్రజాకోణం ఉండే డిపార్టుమెంటని, ప్రజలకు అన్నం పెట్టే డిపార్టుమెంటని రుజువు చేసుకోవడానికి మా డిపార్టుమెంటు తప్పకుండా ప్రయత్నం చేస్తుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : సన్నబియ్యం సబ్జెక్టు కాదు. కొంత మంది డీలర్లు బియ్యాన్ని మిల్లర్లకు అమ్ముకుంటున్నారు, మిల్లర్లు వాటిని కోళ్ల ఫారాలకు సరఫరా చేస్తున్నారు, ఆవిధంగా రీసైక్లింగు జరుగుతోంది. నిన్న మీరు నిర్వహించిన రెవ్యూ మీటింగులో కూడా ఈ అంశం చర్చకి వచ్చింది. రీసైక్లింగ్ మీద చర్చించారు. దొడ్డు బియ్యాన్ని సన్నబియ్యంగా మార్చే విషయం కాదు. రాష్ట్ర ఫుడ్ కమిషన్‌ని ఏర్పాటు చేయమని సుప్రీంకోర్టు డైరెక్షన్ ఇచ్చింది. ఫుడ్ కమిషన్‌ని ఏర్పాటు చేయని రాష్ట్రాలలో తెలంగాణ కూడా ఉంది. ఆ ఫుడ్ కమిషన్‌ని ఏర్పాటు చేయడానికి మీరు తీసుకుంటున్న చర్యలేమిటో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్‌: రాష్ట్ర ఫుడ్‌ కమిషన్‌ ఏర్పాటు ప్రక్రియ జరుగుతోంది. త్వరలో దాన్ని ఏర్పాటు చేయబోతున్నాం. గ్రామ స్థాయి నుంచి మొదలుపెట్టి రాష్ట్రస్థాయి వరకు ఏర్పాటు చేయడానికి ప్రక్రియ జరుగుతోంది.

గౌరవ సభ్యులు చెప్పింది నిజమే. బియ్యం తీసుకొనిపోయి, గిర్నీలో పోసి నూకలు చేసి వాటిని కోళ్ల ఫారాలకు సరఫరా చేసిన చరిత్ర ఉంది. వాస్తవానికి తెలంగాణ వచ్చే నాటికి మూడు కోట్ల పైబడి జనాలకు బియ్యం ఇచ్చేది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మూడున్నర కోట్లలో మూడు కోట్ల ఐదువేల మందికి బియ్యం ఇస్తున్నాం, ఎలా సాధ్యమవుతోందని మేము బాగా రీసెర్చ్‌ చేశాం. డబుల్‌ కార్డులుండడం, సొంతూరులో ఒక కార్డుంటే, హైదరాబాదులో ఇంకొక కార్డుంటుంది. పరిస్థితి ఈవిధంగా ఉంటే దాన్ని స్ట్రీమ్‌లైన్‌ చేసి, ఆధార్‌సీడింగ్‌ చేసి చివరికి 2.74కోట్ల మందిని అర్హులుగా గుర్తించడం జరిగింది.

కేంద్ర ప్రభుత్వమేమో దారిద్ర్య రేఖ క్రింద ఉన్న కుటుంబాలు 50లక్షల పైచిలుకని గుర్తించింది. గౌరవ సభ్యులు సుధాకర్‌ రెడ్డి గారికి బాగా తెలుసు. 1.91కోట్ల మందికి మాత్రమే బియ్యం ఇవ్వాలని, వాళ్లు మాత్రమే ఎలిజిబిలిటీ ఉన్న వాళ్లని కేంద్ర ప్రభుత్వం యన్‌యఫ్‌యస్‌ఏ చట్టం చేసినపుడు మనకు ఇచ్చిన డేటా. నేను అనేకసార్లు రామ్‌ విలాస్‌ పాశ్వాన్‌ గారి దగ్గరికి పోయి, అయ్యా! ఆంధ్రప్రదేశ్‌ కాంటెక్స్ట్‌లో ఈ దారిద్ర్య రేఖకి దిగువన ఉన్న కుటుంబాలను గుర్తించడం జరిగింది, ఇపుడు తెలంగాణ కాంటెక్స్ట్‌లో చేయాలని కోరాను. అప్పుడు వారన్న మాట ఏమంటే – అసలు తెలంగాణ కాంటెక్స్ట్‌లో సర్వే చేస్తే ఇంకా తగ్గిపోయే ప్రమాదం ఉంది, మీకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది, మీరు చప్పుడు చేయకుండా ఆ 1.91 కోట్ల మందికి తీసుకోమని చెప్పారు. కానీ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కడుపునిండా అన్నం పెట్టాలనే కాన్సెప్ట్‌తో అడిగిన ప్రతి వారికీ బియ్యం ఇవ్వాలనే ఉద్దేశంతో 2.74కోట్ల మందికి ఇస్తున్న మాట వాస్తవం. కానీ ఈ రేషన్‌ కార్డు మీద కొంత మంది బియ్యం తీసుకోవడం లేదు. ఈ రేషను కార్డును ఆరోగ్యశ్రీ కోసం, ఫీజు రీయింబర్స్‌మెంటు కోసం, కళ్యాణ లక్ష్మీ పథకం కోసం, ఇతరత్రా వాడుకుంటున్న సందర్భంలో మేము ఏమి చేశామంటే – Ration card is meant for rice only, not for other purposes అని చెప్పాం. అయినా కూడా డిపార్టుమెంట్స్‌ ఎందుకో రేషన్‌ కార్డునే ప్రామాణికంగా తీసుకొని చేస్తున్నాయి.

గ్రామీణ ప్రాంతాలలో కార్డు ఉంటుంది కానీ ఆ కార్డు మీద బియ్యం తీసుకోరు. ఆ కార్డు బియ్యం డీలరు దగ్గరే ఉంటుంది, డీలరు బియ్యం డ్రా చేసుకొని అమ్ముకుంటున్నాడు. అందుకే ఈ–పాస్‌ మిషన్లు తీసుకొచ్చి, ఏ కుటుంబానికైతే కార్డుందో, ఆ కుటుంబ సభ్యుడు మాత్రమే బియ్యం షాపుకు పోతే ఆ బియ్యం డ్రా అయ్యేలా హైదరాబాదులో ఇప్పటికే ఇంప్లిమెంటు చేస్తున్నాం. దాని వల్ల 20 , 25శాతం సేవింగ్స్‌ ఉన్న మాట వాస్తవం. మిగతా గ్రామీణ ప్రాంతాలలో కూడా వచ్చే ఏప్రిల్‌, మే నెలల నుంచి ఈ–పాస్‌ మిషన్లు పెట్టి అక్రమంగా బియ్యం డ్రా చేసుకోవడాన్ని, తినని వాళ్ల బియ్యం డ్రా చేసుకోవడాన్ని అరికడతాం. ఎవరైతే తినని వాళ్ల బియ్యాన్ని డ్రా చేసుకొని అమ్ముకుంటున్నారో, వాళ్ల మీద ఉక్కుపాదం మోపుతున్నాం. పి.డి. యాక్టు పెట్టి జైలుపాలు చేసిన చరిత్ర దేశంలో ఎక్కడా లేదు, అది కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉంది. తప్పకుండా ఈ డిపార్టుమెంటుకి మంచి పేరు తేవడంలో ప్రభుత్వం కమిట్‌మెంటుతో ఉంది. తప్పకుండా ఆ గౌరవాన్ని పొందుతుందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

**10.20 ఉ.** | **వ్యవసాయోత్పత్తులకు నూతన గోదాములు**

ప్రశ్న నెం.1995(52)

సర్వశ్రీ ఉల్లోళ్ల గంగాధర్‌ గౌడ్‌, బలసాని లక్ష్మీనారాయణ, బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎం.ఎల్‌.సి.లు:– గౌరవనీయులైన సాగునీరు & మార్కెటింగ్‌ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసేందుకు రాష్ట్రంలో కొత్త గోదాములను నిర్మించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన సాగునీరు & మార్కెటింగ్‌ శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్‌రావు):– అ) అవునండీ.

ఆ) రూ.102450 కోట్ల ఆర్థిక వ్యయంతో 17.075 మెట్రిక్‌ టన్నుల నిల్వ సామర్థ్యంతో 330 గోదాములను జి.ఓ.ఆర్‌టి.నెం.398, తేదీ 24-08-2015 ద్వారా మంజూరు చేయడమయింది.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్‌ గౌడ్‌ (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, రైతు పండించిన పంటను గోదాముల్లో నిల్వ చేసుకొని పండించిన పంటకు గిట్టుబాటు ధర వచ్చినప్పుడే అమ్ముకునే విధంగా ఇంత పెద్ద ఎత్తున గోదాముల నిర్మాణం చేపట్టిన గౌరవ మంత్రివర్యులు మరియు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వీటి నిర్మాణ విషయంలో కేంద్ర ప్రభుత్వం నుండి మన రాష్ట్రప్రభుత్వానికి ఏమైనా గ్రాంట్స్‌ వచ్చాయా? వీటి నిర్మాణానికి టెండర్స్‌ ఎలా పిలిచారు? టెండర్స్‌ విధానంలో మన ప్రభుత్వానికి

ఏమైనా నిధులు ఆదా అయ్యాయా? ఒకవేళ ఏమైనా నిధులు ఆదా అయితే వాటితో ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపడుతోంది? ఇంకా ఏదైనా మండలాల్లో ప్రభుత్వం గోదాముల నిర్మాణం చేపట్టే అవకాశం ఉందా? అనే విషయాలను తెలియజేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో వరి మరియు ఇతర వాణిజ్య పంటలను ఆరబెట్టుకోడానికి ప్లాట్‌ఫామ్స్ లేవు, వాటికి కూడా నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను. నిజామాబాద్(రూరల్) నియోజకవర్గంలోని డిచ్‌పల్లి మరియు ధర్‌పల్లి మండల కేంద్రంలో గోదాములు ఏర్పాటు చేయాలని, డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో ఒక గోదాముతోపాటు ఒక ప్లాట్‌ఫామ్ మంజూరు చేయాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ (స్థానిక సంస్థలు – ఖమ్మం) : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రైతులకు పెద్ద ఎత్తున గిట్టుబాటు ధర రావడం కోసం ప్రభుత్వం 330 గోదాముల మంజూరు చేయడం జరిగిందని గౌరవ మంత్రివర్యులు తెలిపారు. మంజూరు చేసిన గోదాముల్లో ఎన్ని గోదాములు పూర్తయ్యాయి? మండల కేంద్రాల్లోనే కాకుండా పెద్ద గ్రామ పంచాయతీల్లో కూడా గోదాముల నిర్మాణం చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే కొందరు మార్కెట్‌లో e-NAM ని రద్దు చేయాలనే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. దయచేసి e-NAM రద్దు అంశం మీద వివరణ ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, గత ప్రభుత్వాలు గోదాముల నిర్మాణంపై ఏదైతే అశ్రద్ధ చేశారో, దానికి భిన్నంగా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఎక్కడ చూసినా కలర్‌ఫుల్ గోదాములు దర్శనమిస్తున్నాయి. గతంలో కేవలం నియోజకవర్గ కేంద్రంలో, జిల్లా కేంద్రంలో మాత్రమే గోదాములు ఉండేటివి. కానీ, ఈరోజు చూస్తూ ఉంటే మండల కేంద్రంలో గోదాములు నిర్మాణం జరుగుతోంది. అందులో భాగంగానే ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్ని గోదాములు నిర్మాణం పూర్తి చేసింది? మిగతావి కూడా ఎప్పటివరకు పూర్తి చేస్తారనేది కూడా తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వం నిర్మాణం చేపట్టిన గోదాములపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వం వద్ద ఏమైనా ఉందా? ప్రస్తుతం నిర్మించిన గోదాములు దేనికి ఉపయోగిస్తున్నారో తెలియజేయాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి గోదాముల నిర్మాణంలో గ్రాంట్స్ ఏమైనా వచ్చాయా? అని అడిగారు. వాస్తవానికి గోదాముల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుండి గోదాముల నిర్మాణం కొరకు గ్రాంట్స్ రూపంలో వచ్చే పథకం ఏమి లేనప్పటికీ, కేంద్ర వ్యవసాయ మంత్రివర్యులు మెదక్ జిల్లాలోని హార్టీకల్చర్ యూనివర్సిటీ శంఖుస్థాపనకు వచ్చినప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ గోదాముల నిర్మాణం కొరకు గ్రాంట్స్ మంజూరు చేయాలని ప్రత్యేకంగా వారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. తదనంతరం రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఒక సంవత్సరం పాటు pursue చేసిన దరిమిలా, RKVY(Rashtriya Krishi Vikas Yojana) grants నుండి రూ.265కోట్లు గ్రాంట్స్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. ఇందులో ఇప్పటివరకు రూ.132.74కోట్లు విడుదల చేయడం జరిగింది. విడుదల చేసిన నిధులు కూడా ఖర్చు చేసి దానికి సంబంధించిన యు.సి. కూడా కేంద్ర ప్రభుత్వానికి అందజేయడం జరిగింది. మిగతా నిధులు కూడా కేంద్ర ప్రభుత్వం నుండి విడుదల చేసుకోవడం కొరకు ప్రయత్నం చేస్తున్నాము. బహుశా అది ఈ నెలాఖరు వరకు వచ్చే అవకాశం ఉందని మీద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

అదేవిధంగా టెండర్స్ ఎలా చేశారు, ప్రభుత్వానికి నిధులేమైనా ఆదా అయ్యాయా అని అడిగారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని శాఖల్లోను అత్యంత పారదర్శకంగా టెండర్ల విధానాన్ని పాటిస్తున్నాము. మార్కెటింగ్ శాఖలో రూ.1024కోట్లతో గోదాములు నిర్మించే సివిల్ టెండర్లలో దాదాపు 12శాతం లెస్‌కి కోట్ చేయడం ద్వారా రూ.150కోట్లు రాష్ట్రప్రభుత్వానికి ఆదా అయింది. ఒకవేళ ఆదా అయితే, ఆదా అయిన నిధులని ఏమి చేశారో తెలియజేయాలని కూడా అడిగారు. ఆ ఆదా అయిన నిధుల్లో రూ.15కోట్లతో గోదాములు నిర్మించిన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల్లో భాగంగా విద్యుదీకరణ పనులు చేస్తున్నాము. అలాగే రూ.15కోట్లతో వేయింగ్ బ్రిడ్జెస్ నిర్మాణం చేస్తున్నాము. అలాగే రూ.20కోట్లతో డన్నేజీ(మార్కెట్‌లో వేసిన బస్తాలు అటూ, ఇటూ పడిపోకుండా ఐరన్‌వి రాడ్స్ గానీ, చెక్క పీటలు గానీ ఇలాంటి scientific godownsలో ఉండాల్సిన standards, warehousing department ఇస్తుంది)ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

అదేవిధంగా లేని మండలాల్లో గోదాములు నిర్మించాలని, నిజామాబాద్ జిల్లాలో డిచ్‌పల్లి, ధర్‌పల్లి మండలాల్లో గోదాములు నిర్మించాలని గౌరవ సభ్యులు గంగాధర్ గౌడ్ గారు కోరడం జరిగింది.

ముఖ్యంగా ఎక్కడ స్థలం ఇస్తే అక్కడ గోదాములు నిర్మించడం జరిగింది. రాష్ట్రంలో ప్రతి మండల కేంద్రంలో గోదాములు ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి గారు చెబుతారు. రాష్ట్రం ఆవిర్భవించిన రోజు రాష్ట్రం మొత్తంగా కేవలం 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాములు ఉంటే, ఇప్పుడు 21లక్షల మెట్రిక్ టన్నుల గోదాములను మన రాష్ట్రంలో నిర్మిస్తున్నాము. ఈ గోదాముల నిర్మాణం దాదాపు 80 నుండి 85శాతం పూర్తి అయింది. కొన్ని చోట్ల, ఎక్కడైతే స్థలాలు చూపించలేదో అక్కడ మాత్రమే మండల కేంద్రాల్లో గోదాములు ఇవ్వలేదు. వారు కోరినట్లుగా డిచ్‌పల్లిలో గానీ, ధర్‌పల్లిలో గానీ స్థలాలు చూపించాలి, ఎక్కడో గ్రామం బయట ఇస్తే సెక్యూరిటీ సమస్యలు ఉంటాయి. లారీలు అక్కడివరకు వెళ్లాలంటే రోడ్డు సౌకర్యం కూడా బాగుండాలి. కాబట్టి, గౌరవ సభ్యులు కోరినట్లుగా వారు అనువైన స్థలాన్ని చూపెడితే గోదాములు లేని ప్రతి మండలంలో కూడా గోదాములు నిర్మిస్తామని మీద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు రాంపూర్ గ్రామంలో కూడా గోదాములు ఇవ్వాలని అడిగారు, గ్రామాల్లో గోదాములు ఇవ్వడం కొద్దిగా కష్టం. మేము మండల కేంద్రం వరకు మాత్రం తప్పకుండా ఇస్తున్నాము. భవిష్యత్తులో అవసరాన్ని బట్టి తిరిగి ఆలోచిస్తాం. రైతులు వడ్లు గానీ, ఇతర వాణిజ్య పంటలు గానీ ఆరబెట్టుకోడానికి ఇబ్బంది అవుతోందని, డ్రైయింగ్ ప్లాట్‌ఫామ్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా డ్రైయింగ్ ప్లాట్‌ఫామ్స్ రైతుల యొక్క వ్యవసాయ క్షేత్రాల్లో పంటలను ఆరబెట్టుకోడానికి అవకాశం ఇచ్చాం. మెటీరియల్‌కాంపోనెంట్ క్రిందనే దీనిని చేసేటటువంటి అవకాశం ఉంది. గౌరవ సభ్యులు వారి జిల్లాలోని District Rural Development Officer గారిని సంప్రదించి ఈ డ్రైయింగ్ ప్లాట్‌ఫామ్స్ ఏర్పాటు చేయించుకోవాల్సిందిగా కోరుతున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ బలసాని లక్ష్మీనారాయణ గారు మేజర్ గ్రామ పంచాయతీల్లో ఇప్పటివరకు ఎన్ని గోదాములు నిర్మించారని అడిగారు. ఇప్పటివరకు 222 గోదాములను 10,77,500 మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల గోదాములను పూర్తి చేయడం జరిగింది. 330లో దాదాపు 222 పూర్తి అయ్యాయి. మిగతావి కూడా యుద్ధప్రాతిపదికన నిర్మించడం జరుగుతోంది. ఈ మాసం చివరికల్లా కొన్ని, ఏప్రిల్ చివరికల్లా కొన్ని నిర్మిస్తాము. మొత్తంగా కొన్ని సైట్స్ డిస్‌ప్యూట్స్‌లో ఉండడం వల్ల లోకల్‌గా కొన్ని సమస్యలు వచ్చాయే తప్ప, అన్నీ పూర్తి చేయాలనే ముందుకు పోతున్నాము. డిస్‌ప్యూట్స్ ఉన్నటువంటివి కూడా case to case pursue చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాము. e-NAM లో కొన్ని ఇబ్బందులు వస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా e-NAM అనేది ఒక గొప్ప మార్పు. వాస్తవానికి చెప్పాలంటే దేశ వ్యాప్తంగా కొన్ని ఏళ్ల తరబడి పాటపాడే పద్ధతి ఉన్నది. ఈ పాటపాడే దానిలో అవకతవకలు జరుగుతున్నాయని అందులో మార్పు తీసుకురావాలని ప్రభుత్వం భావించింది. యాభై, వంద ఏండ్ల పద్ధతిలో ఒకసారి మార్పు తీసుకురావాలంటే మన మనస్సు అంత తొందరగా అంగీకరించదు. వాస్తవానికి e-NAMతో పారదర్శకత, పోటీతత్వం పెరుగుతోంది. అయితే రైతుల ముసుగులో కొంతమంది వ్యాపారస్థులు, వ్యాపారస్థుల గుమాస్తాలు రైతులని ఎగేసి e-NAMతో తక్కువ డబ్బులు వస్తాయని e-NAMని అడ్డుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. గౌరవ ప్రజాప్రతినిధులు కూడా సహకరిస్తే e-NAM వల్ల భవిష్యత్తులో కూడా రైతులకి లాభం ఉంటుంది. e-NAM బాగా అమలు చేస్తున్న మార్కెట్‌యార్డులను దేశవ్యాప్తంగా 50 మార్కెట్‌యార్డులను షార్ట్‌లిస్ట్ చేశారు. ఆ యాభైలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన నిజామాబాద్ మార్కెట్ యార్డు కూడా ఉంది. యాభై నుండి ఐదుకు చేశారు, ఐదు నుండి మూడుకు కూడా చేశారు. ఆ మూడు మార్కెట్ యార్డుల్లో కూడా నిజామాబాద్ మార్కెట్ యార్డు ఉంది. ఒకటి హర్యానాది ఉంది, మరొకటి గుజరాత్ మార్కెట్ ఉంది, తెలంగాణ రాష్ట్రం నుండి నిజామాబాద్ మార్కెట్ యార్డ్ కూడా e-NAMను బాగా అమలు చేసే మార్కెట్‌యార్డులో ఉంది. బహుశా ఈ మూడు మార్కెట్ యార్డుల్లో కూడా నెంబర్ వన్ ప్రైజ్ కూడా మన రాష్ట్రానికి, మన నిజామాబాద్ మార్కెట్ యార్డుకే వస్తుందని ఆశిస్తున్నాము. అక్కడి జిల్లా కలెక్టర్ గారు బాగా ఇంట్రెస్ట్ తీసుకొని చాలా బాగా చేస్తున్నారు. ఏవైనా చిన్న, చిన్న ఇబ్బందులుంటే వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించుకొని ముందుకుపోతాం.

గౌరవ సభ్యులు శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ, ఎన్ని గోదాములు నిర్మాణంలో ఉన్నాయి? ఎన్నింటిని పూర్తి చేశారని, ఇంకా కొత్తవి నిర్మాణం చేసే ఆలోచన ఏమైనా ఉందా అని అడిగారు. పూర్తి చేసినవి 222 గోదాములని ఇప్పటికే చెప్పాను. కొత్తవి కూడా కొన్ని నిర్మిస్తున్నాము. అలాగే ఇప్పుడు అనుకున్న 330 గోదాములు గాక, 34 మండలాల్లో మరో 34 గోదాములను 1,22,500మెట్రిక్ టన్నుల కెపాసిటితో నిర్మించేందుకు నాబార్డుకి ప్రతిపాదనలు పంపాము. ఇవి ముంబయిలోని నాబార్డు పరిశీలనలో ఉన్నాయి. ఒక వారం, పది రోజుల్లో వాటికి కూడా అనుమతులు రావచ్చు, అనుమతులు పొందిన వెంటనే వాటిని కూడా నిర్మాణం చేస్తాం.

ప్రభుత్వం గోదాములపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉందా అని అడగడం జరిగింది. సోలార్ విద్యుత్తు వినియోగం రోజు, రోజుకి ఎక్కువ అవుతోందని భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని Pre Engineering Building (PEB) technology కి వెళ్లాం. ఈ పిఇబి టెక్నాలజీ ఏమిటంటే మనం నిర్మించే గోదాములపై సోలార్ ప్యానెల్స్‌ని నిర్మాణం చేసుకుంటే మనకు ఉచితంగా విద్యుత్తు వచ్చే అవకాశం ఉంటుందని ప్రయోగాత్మకంగా నల్లొండ జిల్లా చౌటుప్పల్‌లో సోలార్ ప్యానెల్స్‌ని ఏర్పాటు చేసి ఆ warehousingకి కావాల్సిన విద్యుత్తుని పూర్తిగా ఉచితంగా వినియోగిస్తూ గ్రిడ్‌కి కూడా అనుసంధానించడం జరిగింది. ఈ టెక్నాలజీకి అనుగుణంగానే గోదాముల నిర్మాణం చేశాం. రాబోయే రోజుల్లో టెండర్స్ పిలిచి ఎవరైనా ముందుకువస్తే ఈ సోలార్ ప్యానెల్స్‌ని కూడా గోదాములపై ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందని మీద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

## మండల కేంద్రాలలో కళ్యాణ మండపాలు

ప్రశ్న నెం.2074(53)

శ్రీ కర్నె ప్రభాకర్, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) మండల కేంద్రాలలో పేదల లబ్ధి కోసం కళ్యాణ మండపాలను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) (శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ):- అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కర్నె ప్రభాకర్ (నామినేటెడ్) : అధ్యక్షా, పేదోడి పెళ్లి భారం అవుతున్న సందర్భాలను అనేక ఉదంతాలుగా పత్రికల్లో గానీ, ప్రత్యక్షంగా గానీ ప్రస్తుత పరిస్థితుల్లో మనం చూస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రి గారు తాను ప్రత్యక్షంగా అనుభవించిన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొనే కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా అయితేనేమి, షాదీ-ముబారక్ పథకం ద్వారా అయితేనేమి రూ.51 వేలు ఇవ్వాలని నిర్ణయించి, మళ్లీ అది సరిపోదని ఈ మధ్యకాలంలో రూ.75,116/-లు ఇవ్వాలని నిర్ణయించినందుకు నిజంగా ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి మీద్వారా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా, గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు సమాధానమిస్తూ ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అని తెలియజేసే కంటే దీనిని పరిశీలిస్తామని చెబితే బాగుండేది. పేదవాడు పెండ్లి చేసుకోవాలంటే పెండ్లి మండపాలకే వారికి దాదాపు రూ.30వేల నుండి రూ.40వేలు ఖర్చు అవుతోంది. కాబట్టి, వారికొరకు ప్రతి మండల కేంద్రంలో ఈ కళ్యాణ మండపాలు నిర్మించినట్లయితే ప్రభుత్వం వారికి ఎంతో వెసులుబాటు కల్పించినట్లు అవుతోంది. గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు రెవెన్యూ మంత్రిగా ఉన్నారు, ఏదైనా సమస్య వస్తే వెంబడే స్పందిస్తారు, గౌరవ ముఖ్యమంత్రి గారితో మాట్లాడే చనువు కూడా ఉంది. కాబట్టి, ఆ ప్రతిపాదనని దయచేసి పరిశీలించి, వెంటనే ఈ ప్రతిపాదనను గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టిలో పెట్టినట్లయితే తప్పకుండా అమలై పేదవాడికి లాభం జరుతుందనే ఉద్దేశంతో మీద్వారా ఈ ప్రతిపాదన ప్రభుత్వం ముందర పెట్టే ప్రయత్నం చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు అంటున్నారు. కానీ, ఈ రాష్ట్రంలో చాలా మండపాలు మైనారిటీల కొరకు, వెనుకబడిన తరగతుల కొరకు నిర్మించారు. చాలా మండపాల్లో విద్యుత్ బిల్లులు చెల్లించలేదని విద్యుత్ సరఫరా నిలిపివేయడం గానీ, బోర్‌వెల్స్ రిపేరు వచ్చి బోర్‌వెల్స్ ఆగిపోయాయి. కొన్ని చోట్ల, కొన్ని మండపాల తలుపులు, కిటికీలు కూడా తీసుకొని పోయారు. అలాంటి కళ్యాణ మండపాలన్నీ కూడా ప్రభుత్వ సొమ్ము, ప్రజల సొమ్ము, అవన్నీ కూడా మూలకు పడిపోతున్నాయి. ఇలాంటి మూతపడి ఉన్నటువంటి కళ్యాణ మండపాలన్నీ కూడా టైలరింగ్ సెంటర్లుగా గానీ, బ్యూటీపార్లర్ సెంటర్లుగా గానీ ఏర్పాటు చేసి ఆయా గ్రామాల్లో ఉంటున్నటువంటి మహిళలకు గానీ, యువకులకు గానీ ఉపయోగపడే విధంగా చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

حکومت کا یہی کام ہے کہ شادی خانے بنائے، وہ چاہے کسی بھی حکومت نے بنایا ہو۔ ان شادی خانوں کو کام میں لانے کے لئے حکومت
اس پر دوبارہ سوچے غور کرے۔ ایسے کتنے شادی خانے ہیں جو بند پڑے ہوئے ہیں ان کی list منگوائے ان کو دوبارہ کیسے شروع کر
سکتے ہیں ان سے کیسے community کو benefit کر سکتے ہیں چاہے وہ خواتین community کی ہو یا کسی اور کی ہو
انکی تفصیلات کو کیسے فائدہ پہنچایا جا سکتا ہے اس کے بارے میں سوچنا چاہئے۔

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ కర్నె ప్రభాకర్ మాట్లాడుతూ, ఒక్కొక్క మండల కేంద్రానికి ఒక్కొక్క కళ్యాణ మండపాన్ని నిర్మించాలని అడుగుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు మన రాష్ట్రంలో మొత్తం 459 మండలాలు ఉండేవి, కానీ అదనంగా జిల్లాలు ఏర్పాటులో భాగంగా 125 మండలాలు కొత్తవి ఏర్పాటు చేయడం జరిగింది. దానితో ప్రస్తుతం మొత్తం 584 మండలాలు అయ్యాయి.

ہمارے محمد علی شبیر صاحب نے جیسا کہا ہم ان کی طرح اگر پچاس سال rule کرتے تو ہر محلہ میں ایک شادی خانہ بنا دیں گے۔ ابھی ہمیں تین سال تین ہوئے ہیں۔ سی ایم صاحب نے کافی اچھے طریقے سے ہر constituency میں ایک یا دو شادی خانے sanction کیا۔ آگے ہمیں اور وقت لگے گا۔ چونکہ ابھی نئی حکومت ہے جیسا کہ ہمارے محمد علی شبیر صاحب نے کہا ضرور جو شادی خانے چل رہے ہیں ہم ان کا بہت اچھا maintenance کرنے کی کوشش کریں گے۔ ہم نے کلکٹرس کو اس کی ذمہ داری دی ہے۔ سی ایم صاحب پہلے بھی شادیاں کراتے تھے سال میں دو تین سو شادیاں ہوتی تھیں اب ایک لاکھ کے قریب SCs, STs, BCs and Minorities کی شادیاں ہو رہی ہیں۔ ہم شادی میں جتنے پیسے دے رہے ہیں شادی کرنے تو آدھے پیسے چلے جا رہے ہیں۔ محترم سی ایم صاحب نے 75,116 روپے sanction کیا یہ بہت بڑی بات ہے تو اس طرح سے حکومت کے لئے اسکیمس ہیں اور welfare schemes میں یہ ہندوستان میں پہلی حکومت ہے جو 30,000-35,000 کروڑ روپے welfare کے لئے خرچ کر رہی ہے تو ضرور آگے چل کر منڈلس میں بھی شادی خانے بنا دیں گے۔ اب اس سال میں نئے شادی خانے بنانے کا کوئی پراجیکٹ نہیں ہے مگر جو شادی خانے بن چکے ہیں جیسا کہ ہمارے ایل او پی لیڈر نے کہا ضرور ان کا اچھے سے اچھا maintenance کریں یہ حکومت کی ذمہ داری ہے۔ اچھا maintenance کریں گے۔ جیسا کہ آپ نے کہا کہ شادی خانوں میں fans لگے ہیں آج کا standard اور اچھا ہو سکتا ہے اور ہمیشہ ہمارے سی ایم صاحب چاہتے ہیں کہ غریب کی بچی کی بھی اچھے طریقے سے شادی ہو۔ آگے شادی خانوں میں ضرورت پڑنے پر ہم اے سی بھی لگا کر دے سکتے ہیں۔ اس حکومت کا اور ہمارے سی ایم صاحب کا دل بہت بڑا ہے۔ جتنے شادی خانے چل رہے ہیں ضرور ان کا اچھے سے اچھا maintenance کیا جائے گا۔

## స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో మల్కాపూర్ వద్ద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం

ప్రశ్న నెం.2089(54)

సర్వశ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు, డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, టి. భానుప్రసాద రావు, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) దేవాదుల ప్రాజెక్టు క్రింద నిర్మించిన రిజర్వాయర్ల మొత్తం సామర్థ్యం ఎంత;

ఆ) స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని మల్కాపూర్ సమీపంలో బ్యాలెన్సింగ్ రిజర్వాయరు నిర్మించాలని ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, ఆ వివరాలేమిటి ?

ఈ) ఎప్పటిలోగా పనులను ప్రారంభించి, పూర్తి చేయడమవుతుంది?

గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్ రావు):-అ) జె.చొక్కారావు దేవాదుల సాగునీటి ఎత్తిపోతల పథకం క్రింద రిజర్వాయర్ల మొత్తం సామర్థ్యం దాదాపు 8.00 టి.ఎం.సి.లు.

ఆ) స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గంలోని మల్కాపూర్ గ్రామం సమీపంలో ఒక రిజర్వాయరును ప్రతిపాదించడమయింది.

ఇ) అతి తక్కువ ముంపు, తరలింపుతో ఆర్.ఎస్. ఘన్‌పూర్ మండలం, మల్కాపూర్ గ్రామం వద్ద 13.00 టి.ఎం.సి.ల నిలువ సామర్థ్యంతో రిజర్వాయరును ఉద్దేశించడమవుతున్నది.

ఈ) డిపిఆర్ తయారీ కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన వ్యాప్కోస్‌కు అప్పగించడం అయినది. ఆ వ్యాప్కోస్ ఫైనల్ డిపిఆర్ సబ్‌మిట్ చేసిన తరువాత భూసేకరణ పని, ఇతర సంబంధిత కార్యకలాపాలను ప్రారంభించడమవుతుంది.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, మల్కాపూర్ రిజర్వాయర్ మంజూరు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు నీటిపారుదల శాఖ మాత్యులకు మీద్వారా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రిజర్వాయర్ జనగామా, ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గానికి వరప్రదాయిని. అదేవిధంగా అవిభక్త వరంగల్ జిల్లాకి కూడా ఈ రిజర్వాయర్ ఎంతో ఉపయోగపడుతుంది. దేవాదుల ప్రాజెక్టు నీటి కేటాయింపులను 38 టిఎంసిల నుండి 60టిఎంసిలకు పెంచినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా 60టిఎంసిల వినియోగానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటో తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 10టిఎంసిల జలాశయాన్ని నిర్మిస్తున్నందున దేవాదుల ప్రాజెక్టుకు ఏర్పడే అదనపు ప్రయోజనాలు ఏమున్నాయో తెలియజేయాలని కోరుతున్నాను. మల్కాపూర్ జలాశయాన్ని నిర్మిస్తున్నందున జనగామ జిల్లాకు గానీ, జనగామ నియోజకవర్గానికి గానీ ఎలాంటి ప్రయోజనం చేకూరుతుందో తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**10.40 ఉ.** డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం – వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ): అధ్యక్షా, గత ఆరు దశాబ్ధాలుగా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత స్టేషన్ ఘన్‌పూర్ ఎగువ ప్రాంతం ప్రస్తుతం ఉన్న పాలకుర్తిలో కొంత భాగం, అదే విధంగా వర్ధన్నపేట పాత ఘన్‌పూర్‌లో ఉన్న ఈ ప్రాంతాలన్నీ కూడా దేవాదుల ప్రాజెక్టు క్రిందకి వచ్చినట్లే ఉంటుంది. కానీ ఈ ప్రాంతాలకు నీరు అందడం లేదు. దరిదాపుగా 38 టి.ఎం.సీ.ల నీరు ఇంతకు ముందు ఇచ్చినా కూడా 7, 8 టీఎంసీల నీరు పట్టే విధంగా రిజర్వాయర్ నిర్మాణం జరగలేదు. ధర్మసాగర్ రిజర్వాయర్ కట్టకముందు ధర్మసాగర్ మొత్తం కూడా వరంగల్, హన్మకొండ పట్టణాలకు నీరు ఇచ్చేవారు. ధర్మసాగర్‌కి క్యాచ్‌మెంట్ ఏరియాలు మల్కాపూర్ క్రింద ఉన్న గ్రామాలన్నీ కూడా క్యాచ్‌మెంట్ ఏరియాలో ఉండి నీరు వచ్చేది. ధర్మసాగర్ నుండి మంచినీరు, సాగునీరు మొత్తం వచ్చేది. దేవాదుల

కట్టిన తరువాత ధర్మసాగర్ రిజర్వాయర్ నింపిన తరువాత ధర్మసాగర్ నుండి పైన గండిరామానికి పైపులైన్ వేయడం జరిగింది. గత ఆరు దశాబ్దాల నుండి గొలుసుకట్టు చెరువుల ద్వారా నీరు పై నుండి క్రిందికి వచ్చాయి. ఈరోజు చిన్న రిజర్వాయర్ గండిరామారం కట్టడం వలన పైపులైను ఈ గ్రామాల నుండి పైకి పోతున్నాయి. ఆ ప్రాంతంలో ఉన్న రైతులందరూ కూడా మా ప్రాంతం నుండి పైపులు పోతున్నాయి గానీ మాకు చుక్క నీరు రావడం లేదని అనేక సార్లు పైపులైన్లను పగలగొట్టడం, వారి మీద కేసులు పెట్టడం జరుగుతుంది. ఈ మధ్య కాలంలో ఇరిగేషన్ మినిస్టర్‌గారి దృష్టికి తీసుకువస్తే నాలుగు చోట్ల అవుట్‌లెట్లు ఇవ్వడం జరిగింది. ఈరోజు మల్కాపూర్ రిజర్వాయర్‌ను తీసుకోవడం చాలా సంతోషకరం. ఈ మూడు నియోజక వర్గాలకు సంబంధించి ఎన్ని ఎకరాలకు ఆయకట్టు రాబోతోంది? మల్కాపూర్‌కు ఆనుకొని లింగంపల్లి, మూడు హ్యామ్లెట్స్ ఉన్నాయి. మొత్తం నాలుగు గ్రామాలు ఉన్నాయి. ఈ నాలుగు గ్రామాలకు సంబంధించి 800 నుండి 850 గ్రావాలు ముంపుకు గురవుతున్నట్లుగా ప్రజలు తెలుపుతున్నారు. ఎందుకంటే ప్యాకేజ్ ఇచ్చారని మంత్రిగారు తెలియజేశారు. వారికి కూడా మంచి ప్యాకేజీ ఇవ్వాలని కోరుతున్నాను. ఒక్క లింగంపల్లి ప్రజలను మాత్రమే ఒప్పించినట్లైతే ప్రాజెక్టును తొందరగా ప్రారంభించవచ్చు. వారందరిని ఒప్పించినట్లైతే దాదాపు నాలుగు వేల ఎకరాలతో, 10.5 టిఎంసీలతో, ఈ నిర్మాణం జరిగితే లక్ష ఎకరాలకు పైగా నీరు వచ్చే విధంగా ఉన్నట్లు పేపర్‌లో చూడటం జరిగింది. అటువంటి ప్రాజెక్టును ఎప్పుడు మొదలుపెడతారు, తొందరగా పూర్తి అయ్యేటట్లుగా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. భానుప్రసాద రావు (స్థానిక సంస్థలు – కరీంనగర్) : అధ్యక్షా, దేవాదుల ఫేజ్—1, ఫేజ్—2, ఫేజ్—3 ఈ మూడింటికి సంబంధించిన వాటిలో పనులు ఎంత వరకు పూర్తి అయ్యాయి? వీటి ద్వారా ఇప్పటివరకు ఎన్ని టియంసీల నీటిని ఇవ్వడం జరిగింది? సంబంధిత వివరాలను తెలపవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, సభ్యులు శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు గారు మల్కాపూర్ రిజర్వాయర్ వల్ల జరిగేటటువంటి అదనపు ప్రయోజనం ఏమిటని, 60 టిఎంసీల నీటిని పెంచారు దానిని ఎలా తీసుకొస్తారు అనేటటువంటి వివరాలను అడిగారు. వాస్తవానికి దేవాదుల ప్రాజెక్టు కట్టినప్పుడు తుపాకుల గూడెం దగ్గర దాదాపు 180 రోజుల్లో నీరు తీసుకువస్తామని చెప్పడం జరిగింది. కానీ అక్కడ బ్యారేజీ లేకపోవడం వల్ల 90 నుండి 100 రోజుల్లో నీరు వచ్చే పరిస్థితి లేదు. అందువల్ల గౌరవ ముఖ్యమంత్రిగారు రీ-ఇంజనీరింగ్‌లో భాగంగా కాంతనపల్లి దగ్గర ప్రాజెక్టును నిర్మించడం వల్ల 18 గిరిజన గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి. గిరిజనులకు చెందిన దాదాపు 12,000 ఎకరాల భూమి ముంపునకు గురవుతున్నాయి. ఆ గిరిజన గ్రామాలను మరియు వారి భూములను ముంపు నుండి రక్షిస్తూ, కాంతనపల్లి దగ్గర కట్టే బ్యారేజ్‌ను తుపాకుల గూడెం దగ్గరకు తెచ్చుకోవడం జరిగింది. ఈ తుపాకుల గూడెం దగ్గర ఒక్క గ్రామం గానీ, ఒక్క ఇల్లు గానీ మునగడం లేదు. కేవలం 250 నుండి 300 ఎకరాల ముంపుతో మనం బ్యారేజీ నిర్మాణం చేసుకోవడం, అక్కడ నీళ్లు గోదావరి నదిలోనే ఎలాంటి భూమి మునగకుండా నీటిని నిలుపుకొనే సౌకర్యం, తద్వారా దేవాదుల ప్రాజెక్టు సంవత్సరంలో 300 రోజులు కూడా ప్రాజెక్టును నడుపుకునే అవకాశం మనకు కలుగుతుంది. అందువల్ల ఎక్కువ నీరు మనం తెచ్చుకునే అవకాశం ఉంటుంది. వారు దీని వల్ల ఏం ప్రయోజనం ఉందని అడిగారు. ఉదాహరణకు ఈ సంవత్సరం ఏం జరిగిందంటే మనకు బాగా వర్షాలు పడ్డాయి. ఖరీఫ్‌లో వర్షాలు పడలేదు గానీ, మిడిల్ ఆఫ్ ది ఖరీఫ్‌లో బాగా వర్షాలు పడ్డాయి. అప్పుడు మా పరిస్థితి ఏమిటంటే – దేవాదుల పంపులు, మోటర్లు ఆఫ్ చేసుకున్నాం. ఎందుకు ఆఫ్ చేసుకున్నామంటే నీళ్లు వస్తే స్టోర్ చేసుకోవడానికి రిజర్వాయర్ లేదు. దురదృష్టం ఏమిటంటే గత పాలకులు ఆనాలోచితంగా, తెలంగాణకు నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో కాకుండా కేవలం ఏదో చేస్తున్నట్లుగా గతంలో భ్రమింపచేశారు. అదే ఆంధ్రా, రాయలసీమ ప్రాంతాలలో ప్రాజెక్టులు మాత్రం అవసరానికి మించి రిజర్వాయర్లు కట్టారు. 6,21,000 ఎకరాలకు నీరిచ్చే దేవాదుల ప్రాజెక్టులో నీరు పెట్టిన రిజర్వాయర్ల సామర్థ్యం 8 టిఎంసీలు. వాటిల్లో ఒక్కటి కూడా 2 టిఎంసీ, 3 టిఎంసీలరిజర్వాయర్ లేదు. 0.2, 0.3, 0.4 టిఎంసీలు. ఇలా ఉన్న చెరువులకు లింక్ చేసుకుంటూ పోయారు. అందులో నీరు డెడ్ స్టోరేజీగా ఉంటాయి గానీ బయటికి వచ్చే పరిస్థితి లేదు. ఇదంతా గతంలో జరిగిన తప్పిదం. అందువల్ల ముఖ్యమంత్రిగారు బాగా ఆలోచించి 6,21,000 ఎకరాలకు నీరు రావాలంటే పెద్ద రిజర్వాయర్ కావలసిన అవసరం ఉంది. ఈ సంవత్సరం 15 రోజులు మోటర్లను ఆఫ్ చేయడం జరిగింది. ఎండలు ముదిరిన తరువాత నీళ్లు కావాలని రైతులు అడిగితే మోటర్లు ఆన్ చేద్దామంటే గోదావరిలో నీటి ప్రవాహం తగ్గి, ఫుట్‌బాల్‌కు నీరు అందక, పంపులకు నీరు అందక నీటిని ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. సిస్టమ్ ఉండి రిజర్వాయర్ లేక వర్షాలు పడ్డప్పుడు నింపుకునే సౌకర్యం లేదు, అవసరం ఉన్నప్పుడు నదిలో నీటి ప్రవాహం తగ్గి మోటర్లు నడిచే పరిస్థితి లేదు. అందువల్ల ఈ సమస్యను

పరిష్కరించాలి. దేవాదుల క్రింద పూర్తి స్థాయి ఆయకట్టును సాధించాలంటే ఒక మంచి రిజర్వాయర్ కావాలని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బాగా ఆలోచించిన మన గౌరవ ముఖ్యమంత్రిగారు రీ-ఇంజనీరింగ్‌లో భాగంగా ఈ రిజర్వాయర్‌ను ప్రతిపాదించడం జరిగింది. అయితే వ్యాప్కోస్ వారు డ్రాఫ్ట్ డిపిఆర్‌ను ఈ మధ్యనే అందించడం జరిగింది. దీని ప్రకారంగా 9.16 టీఎంసీలు, రూ.3,170 కోట్లు ఖర్చు అవుతాయని డ్రాఫ్ట్ డిపిఆర్ అందింది. మాకు ఫైనల్ డిపిఆర్ రావలసి ఉంది. ఇది వచ్చిన వెంటనే గౌరవ సభ్యులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు అడిగిన దానికి సమాధానంగా వెంటనే దానికి సంబంధించిన టెండర్ ప్రక్రియను పూర్తి చేసి ల్యాండ్ అక్విజిషన్ ప్రక్రియను కూడా ప్రారంభించి పనులు ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాం.

అదేవిధంగా డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు అన్నట్లు ముంపునకు గురయ్యే గ్రామస్తులను ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని తెలియజేస్తున్నాను. మంచి ప్యాకేజీని అందించి వారికి ఎలాంటి బాధ లేకుండా ముంపు గ్రామస్తులను ఆదుకుంటామని తెలియజేస్తున్నాను. ఇక్కడ ఇంకొక విషయం కూడా గమనించాలి. దాదాపు 10 టిఎంసీల రిజర్వాయర్ కేవలం ఒక గ్రామం, రెండు మూడు గ్రామాల క్రింద ఉండే హ్యామ్లెట్స్ అతి తక్కువ ముంపుతో, అతి పెద్ద సామర్థ్యం కలిగినటువంటి రిజర్వాయర్‌ను ప్రభుత్వం డిజైన్ చేసింది. మీరు గతంలో చూసినట్లైతే చిన్న చిన్నవి తోట పల్లి రిజర్వాయర్ అని కరీంనగర్ జిల్లాలో గత ప్రభుత్వం దానిని ప్రతిపాదిస్తే అది కేవలం 0.95 టిఎంసీ.ల సామర్థ్యం కలిగి ఉంది. అందులో 1.7లో మనం వినియోగించుకునేది 0.95 టిఎంసి. దానికిగాను మూడు గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి. మరో మూడు గ్రామాలు సీపేజ్ క్రింద పోతున్నాయి. అంటే ఒక టిఎంసీ సామర్థ్యానికి 6 గ్రామాలు ముంపునకు గురయ్యేట్లుగా గత ప్రభుత్వం డిజైన్ చేస్తే 10 టిఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్ కేవలం ఒక గ్రామం ముంపుతోనే ఈ ప్రభుత్వం డిజైన్ చేసిందంటే ముంపును తగ్గించడానికి, ముంపు యొక్క గ్రామస్థుల సమస్యలను అర్థం చేసుకున్న ప్రభుత్వంగా చాలా జాగ్రత్తగా దీనిని డిజైన్ చేయడం జరిగిందని వారికి తెలియజేస్తున్నాను. వారు అన్నట్లుగా 60 టిఎంసీలను ఎలా తెస్తారంటే గతంలోల కాకుండా దాదాపు 360 రోజులు పంపులు నడుస్తాయి గనుక మనం 60 టిఎంసీలను తెచ్చుకునే అవకాశం కలుగుతుంది. అదే విధంగా సభ్యులు శ్రీ టి. భానుప్రసాద రావు గారు అన్నట్లుగా ఫేజుల క్రింద ఎన్ని నీళ్లు తెచ్చారని అడిగారు దానికి సమాధానంగా ఫేజ్-1, 2 చాలా తక్కువ సామర్థ్యం గలవి. ఫేజ్-3 లోనే 25 టిఎంసీల నీరును తెచ్చుకునే సౌకర్యం ఉంది. అందుకే దానికి విలువ రాలేదు. అసలు ఫేజ్-3 లోనే గత ప్రభుత్వాల హయాంలో రామప్ప, పాకాల గుడి దగ్గర ప్రాచీన కట్టడాలకు నష్టం జరుగుతుందని స్టే ఆర్డర్ రావడం వలన పనులు ఆగిపోయిన పరిస్థితి ఏర్పడింది. తరువాత ఫేజ్ — 3లో కట్టిన టన్నెల్ కూడా మొత్తం అక్కడ సున్నపు రాయి, లూజ్ సాయిల్ వచ్చి టన్నెల్ అంతా కూలిపోయి అక్కడ ముగ్గురు చనిపోవడం, ఆ పని కూడా మధ్యలోనే ఆగిపోయింది. అంటే అక్కడ మూడు సంవత్సరాల పాటు standstill situation వచ్చింది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత సాంకేతిక నిపుణులను పిలిపించి, అనేక సంస్థలను కూడా సంప్రదించి మనం ఇప్పుడు దానిని ఫైనల్ ఫేజ్‌కు తీసుకురావడం జరిగింది. ఫేజ్ — 3 పూర్తి అవుతేనే దేవాదులలో మంచి ఆయకట్టు రావడానికి అవకాశం ఉంటుంది. ఫేజ్ — 3 లోనే 25 టిఎంసీలు ఉన్నాయి. ఫేజ్ 1 మరియు 2 కలిపితే కేవలం 12 టిఎంసీల సామర్థ్యం కలిగి ఉంటుంది. అతికష్టంగా 7, 8 టీఎంసీల కంటే ఎక్కువగా ఎప్పుడూ డ్రా చేయలేదు. కారణం ఏమిటంటే అక్కడ బ్యారేజీ లేకపోవడం, నదిలో అనుకున్న రోజులు మోటర్లు నడుపుకోలేకపోవడం వల్ల ఆ పరిస్థితి వచ్చింది.

అదే విధంగా సభ్యులు శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు గారు జనగాం జిల్లాకు కూడా ఎటువంటి ప్రయోజనం కలుగుతుందని అడిగారు. ముఖ్యంగా జనగాం జిల్లా, పాలకుర్తి ఇవన్నీ కూడా పైపులైను కంప్లీట్ చేసుకుంటే దాదాపు 2,60,000 ఎకరాల వరకు మనకు మంచినీరు వచ్చేటటువంటి అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు మనం దేవాదులలో చెరువులను నింపడం తప్ప ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేకపోయాము. మేజర్ రిజర్వాయర్స్ లేకపోవడం వల్ల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే 120 రోజులు నీళ్లు ఇవ్వాలి. ఇక్కడ 120 రోజులు మోటర్లు నడుస్తాయా, నడవవా అంటే గతంలో వారు చేసిన పనుల వల్ల మోటర్ నడుస్తేనే కాలువలో నీళ్లు, మోటర్లు బంద్ అయినా, గోదావరిలో నీళ్లు బంద్ అయినా, మోటర్లు కాలిపోయినా నీళ్లు బంద్ అవుతాయి. పంట మధ్యలో నిండిపోయే ప్రమాదం ఉంది. ఇలాంటివాటిన్నింటిని సమీక్షించి దానిని ఇబ్బంది లేకుండా చేయడం కోసం ఈ మల్కాపూర్ రిజర్వాయర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, వీటి మీద సిబిఐ విచారణ జరిపించాలని కోరుతున్నాను. ఇందిరా సాగర్, రాజీవ్ సాగర్ డిజైన్లను ఏ ఇంజనీర్లు ఇచ్చారు? వ్యాప్కోస్ సంస్థ అదే డిపిఆర్‌ను ఇచ్చింది, ఎందుకు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు? ప్రజలకు కూడా ఈ విషయాలన్నీ తెలియాలి. ఖమ్మం వచ్చినప్పుడు కూడా నేను

ముఖ్యమంత్రిగారిని కోరాను. సమగ్ర దర్యాప్తు గురించి ఏ ఏ ఏజన్సీలు పనిచేశాయి, జల యజ్ఞంలో అంచనాలు పెరిగి గుత్తేదారులు పెరిగారు, గౌరవెల్లి రిజర్వాయర్ రూ. 43 కోట్ల పనిని పెంచి రూ. 744 కోట్లకు పెంచి బిఎస్ఆర్ అనే పాత ఏజన్సీకే ఇచ్చారు. నేను కోరేదేమంటే సమగ్ర దర్యాప్తు జరిపి సిబిఐకి అప్పగించడానికి సిద్ధమా అని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు మాట్లాడింది కాంగ్రెస్ హయాంలో మేము ఏమి కట్టలేదు, మీరు కష్టపడి కడుతున్నారు అన్నట్లుగా ఉంది. మొన్న పాలమూరు జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు నీరిస్తే కరవు సీమగా ఉన్న పాలమూరు జిల్లా కోనసీమగా మారింది. మహబూబ్ నగర్ జిల్లా రైతులు ఆనందంగా ఉన్నారు. ప్రతిపక్షాల వారికి ఎలా ఉంది అంటే టిఆర్ఎస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తోంది, విచారణల పేరు మీద పనులను ఆపాలని, ఈ ప్రాజెక్టు పనులు ముందుకు పోవద్దు అనేది వారి ఉద్దేశం. పారదర్శకంగా ఉన్నది ఉన్నట్లుగా, ఎన్ని ప్రశ్నలు వేసినా ప్రతి ప్రశ్నకు విపులంగా, వివరంగా విడమరిచి సమాధానం చెబుతున్నాను. ఇప్పటికే చాలా కేసులు వేశారు. చాలా కంప్లెంట్లు ఇచ్చారు. ఎంక్వైరీలు జరుగుతున్నాయి, ఎన్ని ఎంక్వైరీలు వేసినా ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వెనుకకు పోయేది లేదు. గత ప్రభుత్వ కాలంలో ఇంజనీరింగ్‌లో జరిగిన పొరపాట్లు, మీరు చేయకపోవచ్చు ఆరోజు సీమాంధ్రకు చెందిన నాయకులు పరిపాలించారు, వారు ఏం చేశారో మీకు తెలియదా? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టును కట్టారు, అది మన రాష్ట్ర ప్రయోజనాలకు భంగం వాటిల్లేది కాదా! దుమ్ముగూడెం టేల్‌పాండ్ కట్టారు అది మన రాష్ట్ర ప్రయోజనాలకు భంగం వాటిల్లేది కాదా! పులిచింతల ప్రాజెక్టు కట్టారు. అది తెలంగాణలో పారడం, ఆంధ్రావారికి మూడవ పంటకు అది మన రాష్ట్రప్రయోజనాలకు భంగం వాటిల్లేది కాదా! ఇలాంటి వాటిని సరిచేసి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదే నీళ్లు, నిధులు, నియామకాల కోసం గనుక ఆ నీళ్లలో మన హక్కుల కోసం ప్రభుత్వం చిత్త శుద్ధితో ముందుకు వెళ్లి కృషి చేస్తున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, మంత్రిగారు వివరంగా జవాబు చెప్పారు. మా సభ్యులు ఏమన్నారంటే ప్రభుత్వాలు వస్తూ ఉంటాయి, సిస్టమ్ జరుగుతూ ఉంటుంది, కానీ గతంలో ఏం చేసినా దాని కన్నా మంచిగా చేస్తున్నారని మేము చెప్పాము. కానీ నాగార్జున సాగర్, శ్రీ రాం సాగర్, ఎల్ఎండి, కాళేశ్వరం ప్రాజెక్టు ఇవన్నీ కాంగ్రెస్ హయాంలోనే పూర్తి అయినాయి. నేను ఏమంటున్నానంటే వాటి జోలికి పోకుండా మీరు ప్రాణహిత - చేవెళ్ల పేరును తీసేసి కాళేశ్వరం ప్రాజెక్టు అనే పేరు పెట్టారు. పేరు మార్చినందుకు మీకు CWC నుండి అనుమతి తీసుకోవాలి. కేంద్రప్రభుత్వం ఏమంటున్నది అంటే ఇది కొత్త ప్రాజెక్టు అంటున్నది. మీరేమంటున్నారు, ఇది పాత ప్రాజెక్టు అంటున్నారు. మీరు పేరు మార్చకుండా దాని మీదనే అనుమతులు తీసుకుంటే బాగుండేది కదా! కేటాయింపులు నీటి విషయంలో, బ్రిడ్జి కొంచెం హైట్ లేపడం, ఇప్పుడు కొత్త అనుమతులు అంటే మీకు 3 సంవత్సరాలు పడుతుంది. గతంలో 70 శాతం అనుమతులను ప్రాణహిత - చేవెళ్ల మీద తీసుకోవడం జరిగింది. దానిని కొనసాగించి అనుమతులు వచ్చిన తరువాత పేర్లు మార్చుకుంటే బాగుండేది అని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావుః అధ్యక్షా, సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారితో నేను ఏమంటున్నానంటే, ఇది చాలా పెద్ద సబ్జెక్ట్. ఒకరోజు రెండు, మూడు గంటలు మాట్లాడుకుందాం. మీరు ఇంకొక ఫామ్‌లో రండి మేము సమాధానాలు చెబుతాము. మీరు ప్రాణహిత ప్రాజెక్టుకు 70 శాతం అనుమతులు వచ్చాయి అన్నారు, కానీ వాస్తవానికి అన్ని అనుమతులు రాలేదు. 18 అనుమతులు కేంద్ర ప్రభుత్వం నుండి రావలసి ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వచ్చినవి కేవలం నాలుగు అనుమతులు మాత్రమే. ఆ నాలుగు కూడా రెగ్యులర్‌గా వచ్చే సాయిల్ టెస్టింగ్, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్, తప్ప అసలైనటువంటి క్వాలిటీ కంట్రోల్ గానీ, నీటి కేటాయింపు వంటి ముఖ్యమైన అనుమతులు రాలేదు. 18 అనుమతులలో నాలుగు వచ్చాయి. అది 70 శాతం అవుతుందా? గౌరవ ఎల్ఓపిగారు ఆలోచించాలని కోరుతున్నాను. మా దగ్గర లిస్ట్ ఉన్నది. శాసన సభలో జీవన్ రెడ్డిగారికి అన్నీ తీసి చదివి వినిపించాను. మిమ్మల్ని ఎవరో మిస్‌గైడ్ చేశారు. సభ్యులు శ్రీ జీవన్ రెడ్డిగారు కూడా 70 శాతం అనుమతులు వచ్చాయి అంటే వాటి అన్నింటికి లిస్ట్ తీసి చదివి వినిపించాను. సభ్యులు శ్రీ జీవన్ రెడ్డిగారు దానిని వెనుకకు కూడా తీసుకున్నారు. మా అధికారులు ప్రజెంటేషన్ చేసినప్పుడు కూడా పేరు మార్చడం వలన కొత్తదా, పాతదా అనే తేడా ఏమీ లేదని తెలిపారు. తమ్మిడి హట్టి దగ్గర నీటి లభ్యత తక్కువగా ఉందని సిడబ్ల్యుసి చెప్పింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు గనుక నీరు ఎక్కువ ఉన్న చోటికి వెళ్లడం జరిగింది. ప్రాజెక్టు కట్టింది నీరు పారడం కోసం తప్ప ఏదో చూసుకొని మురవడం కాదని తెలియజేస్తున్నాను. నీరు పారాలంటే బ్యారేజ్ కట్టుకోవాలి. అటువంటి మార్పు తీసుకొచ్చాం. మీరు వేరొక ఫామ్‌లో రండి, ప్రభుత్వం సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉంటుందని తెలియజేస్తున్నాను.

## నీలోఫర్ ఆసుపత్రిలో మరణాలు

ప్రశ్న నెం. 2011(55)

శ్రీ ఎన్. రామచంద్రరావు, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) నీలోఫర్ ఆసుపత్రిలోని సి — విభాగం సర్జరీలలో ఒక వారం వ్యవధిలో 5 గురు మహిళలు ప్రాణాలు కోల్పోయిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, దానిపై ఏదైనా దర్యాప్తు లేదా విచారణ జరపడానికి ఆదేశించడమయిందా?

ఇ) అయితే, దాని వివరాలు తెలపండి, దానిపై తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా. సి. లక్ష్మారెడ్డి):- అ) అవునండీ

ఆ) అవునండీ

ఇ) నీలోఫర్ ఆసుపత్రిలో జరిగిన (5)మరణాలపై జిల్లా కలెక్టరు, మెజిస్ట్రేట్‌చే విచారణ జరపమని ప్రభుత్వం ఆదేశించింది. విచారణ నివేదిక అందిన తరువాత తక్షణమే చర్య తీసుకోవడమవుతుంది.

శ్రీ ఎన్. రామచంద్ర రావు (పట్టభద్రుల నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) : అధ్యక్షా, తెలంగాణలోని హైదరాబాదు నీలోఫర్ ఆసుపత్రి అంటే చాలా పేరు, ప్రతిష్టలు ఉన్న ఆసుపత్రని అందరూ భావిస్తారు. అక్కడ జనవరి 28 నుండి ఫిబ్రవరి 4వ తేదీ వరకు దాదాపు 5 గురు మహిళలు ప్రసవించి, సి-సెక్షన్ ఆపరేషన్ తరువాత మరణించడం జరిగింది. మరణాలకు కారణం ఎంక్వైరీ వేస్తామని చెప్పారు. గవర్నమెంటు ఆసుపత్రులలోని నిర్లక్ష్యం వలన ప్రయివేటు ఆసుపత్రులకు డిమాండ్ పెరుగుతుంది. సబ్సిడీలు ఇస్తున్నా కూడా ప్రభుత్వ ఉద్యోగులు కూడా ప్రయివేటు ఆసుపత్రులకే వెళుతున్నారు. పరిస్థితులు ఈ విధంగా ఉంటే ప్రభుత్వం ఏవిధమైన చర్యల ద్వారా వీటిని ఆపుతుంది, 500 పడకల సామర్థ్యం గల ఈ ఆసుపత్రికి 1500 in patients, 1000 out patientsల సంఖ్య పెరిగింది. ఈ ఆసుపత్రిలోనే కాకుండా గాంధీ ఆసుపత్రి మొదలగు ఆసుపత్రులలో కూడా ఇటువంటి నిర్లక్ష్యం, సంఘటనలు జరిగాయి. ఈ ఆసుపత్రులు చాలా విమర్శలకు గురవుతున్నాయి. ఎంఎల్‌సీల ద్వారా ఒక కమిటీ వేసి, ఆసుపత్రులను పర్యవేక్షించి, దానిలో ఉన్న లోపాలను పరిశీలించి ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వ ఆసుపత్రుల మీద ప్రజలకు నమ్మకం పోతే చాలా ప్రమాదమని భావిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు (స్థానిక సంస్థలు – హైదరాబాద్) : అధ్యక్షా, 2017వ సంవత్సరం ఆరోగ్య శాఖ చాలా వివాదాలతో మొదలైనది. నీలోఫర్ ఆసుపత్రిలో జనవరి 28 నుండి ఫిబ్రవరి 4 వరకు 5 నిండు ప్రాణాలు పోయాయి. దానికి మంత్రిగారు వెంటనే స్పందించి DME రమణిగారిని వెంటనే ఆసుపత్రికి పంపించడం జరిగింది. DME గారు ముగ్గురు సభ్యులతో కూడిన ఒక కమిటీని వేశారు. వారు డా. దీప్‌రాజ్ సింగ్, డా. రాణి, డా. ప్రతిభ. వారు ఎంక్వైరీ చేసి ఒక రిపోర్టును కూడా ఇవ్వడం జరిగింది. ఆపరేషన్ థియేటర్‌ను సస్పెండ్ చేయడం జరిగింది. ఆపరేషన్ థియేటర్‌ను సస్పెండ్ చేయడం అంటే ఎక్కడ ఆపరేషన్ జరిగిందో ఆ ఆపరేషన్ థియేటర్‌లో ఒక అపరిశుభ్ర వాతావరణం, వైరస్, ఫంగస్ అంతా ఉందని ఆపరేషన్ థియేటర్‌ను సస్పెండ్ / క్లోజ్ చేయడం జరిగిందని అర్థం.

**11.00 ఉ.** మంత్రిగారు కలెక్టర్‌గారి నేతృత్వంలో కమిటీ వేశామని చెబుతున్నారు. కాని ముగ్గురు డాక్టర్ల కమిటీ ఇచ్చిన నివేదిక ఏమైంది? వారు చేసిన సిఫార్సులు ఏమిటి? ముఖ్యంగా నుస్రత్ బేగం అనే ఒక ఇరవై సంవత్సరాల మహిళకు సి-సెక్షన్ అయిన తరువాత రెండుసార్లు ఆమెకు ఆపరేషన్ చేసినారు. అసలు అలా ఎందుకు చేయవలసి వచ్చింది? అలా చేయడం వల్లనే చనిపోయినట్లు ఆమె తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఒక్క నీలోఫరే కాకుండా, గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులలో కూడా ఈ విధమైన నెగ్లిజెన్స్ చాలా జరుగుతున్నది. ఈ విషయమై కఠినమైన చర్యలు తీసుకోవలసిందిగా నేను తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, ఈ హెల్త్ చాలా ముఖ్యమైన సబ్జెక్టు. గత సమావేశాల సమయంలో తమరు ఆదేశాలు ఇచ్చినారు. ఆ పార్టీ, ఈ పార్టీ అని కాకుండా, ఎక్కువ మంది సభ్యులు ఈ హెల్త్ గురించి అడగడం జరిగింది. అప్పుడే మేము తమరి ద్వారా మంత్రిగారికి చెప్పాము. హెల్త్ ఎమర్జెన్సీ డిక్లేర్ చేసే పరిస్థితి వస్తుందని చెప్పాము. కాబట్టి గౌరవ సభ్యులు చెప్పినట్లు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఒక హౌస్ కమిటీని ఏర్పాటు చేయండి. ఆసుపత్రులలో జరుగుతున్న అవకతవకల వల్ల ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులంటే నమ్మకం పోతున్నది. World Health Organisation ఏమి చెబుతున్నదంటే మహిళలకు నార్మల్ డెలివరీస్ చేయకుండా, ఎక్కువ మటుకు సిజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయి. ఈ విషయంలో నెంబర్ 1 బ్రెజిల్, నెంబర్ 2 తెలంగాణ. 74 శాతం డెలివరీలు సిజేరి

యన్ వల్లనే జరుగుతున్నాయని, ఇది మంచిది కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలు చెబుతున్నాయి. భారతదేశంలో సగటున 54 శాతం ఉంటే, మన రాష్ట్రంలో 75 శాతం వరకు ఆపరేషన్లు జరుగుతున్నాయని పేర్కొన్నది. అందులో కూడా కేవలం 60 శాతం ప్రైవేటు ఆసుపత్రులలో జరుగుతున్నాయి.

డా. సి. లక్ష్మారెడ్డి: అధ్యక్షా, నీలోఫర్ ఆసుపత్రిలో ఈ మధ్య జరిగిన సంఘటన చాలా బాధాకరం. ఈ విషయం గురించి పూర్తి స్థాయిలో విచారణ జరుగుతున్నది. కేవలం డాక్టర్ల స్థాయిలోనే కాకుండా, జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఈ ఎంక్వైరీ కమిటీ వేయడం జరిగింది. ఈ విషయంలో గౌరవ సభ్యులందరికి తెలియవలసిన అంశాలు కొన్ని ఉన్నాయి. మెటర్నల్ మోర్టాలిటీ రేట్ అనేది నేషనల్ ఏవరేజ్ 167. అంటే లక్ష డెలివరీలలో, దేశవ్యాప్తంగా 167 మంది చనిపోతుంటారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు మన దగ్గర ఆ రేటు 92. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత చేపట్టిన వివిధ చర్యలు మరియు ఆరోగ్య కార్యక్రమాల వలన, ఆసుపత్రులను బలోపేతం చేయడం ద్వారా, గర్భిణీ స్త్రీలకు వసతులు కల్పించడం ద్వారా ఆ రేటు 70కి రావడం జరిగింది. నేషనల్ ఏవరేజ్ 167. తెలంగాణలో 70. దీనిని సమర్థించుకోవడానికి చెప్పడం లేదు. వాస్తవాలు ప్రజలకు, సభ్యులకు తెలియవలసిన అవసరం ఉంది. నీలోఫర్‌లో జరిగిన సంఘటనల గురించి పూర్తి స్థాయిలో విచారణ జరుగుతున్నది. ఆ తరువాత తీసుకోవలసిన అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అయితే మనం తీసుకున్న చర్యల వలన మరణాల రేటు తగ్గిందని సభ్యులు గ్రహించవలసి ఉంది. దురదృష్టం ఏమిటంటే ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కడా కూడా Intensive Care Units లేవు. జనరల్ ఆసుపత్రులలోగాని, మెటర్నిటీ ఆసుపత్రులలోగాని ఈ ఐసియులు లేవు. వీటిని ఏర్పాటు చేయడానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా అన్ని జిల్లా మరియు ఏరియా ఆసుపత్రులలో ఈ ఐసియులు ఏర్పాటు చేయబోతున్నాము. ఇప్పటికే నాలుగు చోట్ల వీటిని పెట్టాము. మొత్తం 20 చోట్ల వీటిని ఏర్పాటు చేయాలని ప్లాన్ చేయడం జరిగింది. మరొక 16 త్వరలో ఏర్పాటు చేస్తాము. నీలోఫర్‌లో ఈ సంఘటన జరిగిన తరువాత, అసలు వాస్తవ పరిస్థితి ఏమిటి, తీసుకోవలసిన చర్యలు ఏమిటి అని స్టడీ చేసిన తరువాత, నీలోఫర్‌లో కూడా ఐసియు లేదని తెలిసింది. అప్పుడు వెంటనే అక్కడ ఒక ఐసియు ఏర్పాటు చేయడం జరిగింది. కొన్ని వందల, వేల డెలివరీలు జరుగుతున్న పేట్లబురుజు లేదా సుల్తాన్ బజార్ మెటర్నిటీ ఆసుపత్రులలో కూడా ఈ సదుపాయం లేనందువల్ల అతి త్వరలోనే ఈ రెండు చోట్ల కూడా ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు ఏర్పాటు చేయబోతున్నామని తెలియజేస్తున్నాను.

గౌరవ ఎల్ఓపిగారు హెల్త్ ఎమర్జెన్సీ గురించి ప్రస్తావించారు. నేను విమర్శించడానికి మాట్లాడ్డం లేదుగాని, ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ, కొన్ని దురదృష్టకర సంఘటనలు జరుగుతున్నాయి. Times of India వారి కథనం ప్రకారం 2012లో నీలోఫర్ ఆసుపత్రిలో ఒకటే రోజు 21మంది శిశువులు మరణించడం జరిగింది. మరి అప్పుడు వారు హెల్త్ ఎమర్జెన్సీ పెట్టలేదు. గతంలో చాలా రోజులుగా ఆరోగ్య శాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేయబట్టే ఈ పరిస్థితులు ఉన్నాయి. అయితే గత రెండున్నర సంవత్సరాలుగా చాలా మార్పులు తీసుకువచ్చాము. జాతీయ స్థాయిలో మన తెలంగాణకు అవార్డు కూడా వచ్చింది. ప్రభుత్వ ఆసుపత్రులలో పేషెంట్ల సంఖ్య కూడా పెరిగింది.

అలాగే ఎల్ఓపిగారు సిజేరియన్స్ గురించి కూడా ప్రస్తావించారు. ఆసుపత్రులలో unwanted surgeries జరుగుతున్న మాట వాస్తవమే. ఈ విషయం గురించి మన ప్రభుత్వం వచ్చిన తరువాత కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. అన్ని నర్సింగ్ హోంలు, ప్రైవేటు ఆసుపత్రులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ప్రతి నెల వారు ప్రభుత్వానికి తాము చేసిన సర్జరీల వివరాలు సమర్పించవలసి ఉంటుంది. ఎన్ని సర్జరీలు చేసారు, చేయవలసిన అవసరం నిజంగా ఉందా, పద్ధతి ప్రకారం ఆ సర్జరీలు చేస్తున్నారా అనే వివరాలు వారు ప్రభుత్వానికి నెలనెలా పంపవలసి ఉంటుంది. అనవసరమైన సర్జరీలు జరగకుండా చూడవలసిందిగా DM&HOలకు ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. ఇదే కాకుండా ఇంకా చాలా స్టెప్స్ తీసుకున్నాము. మెటర్నల్ డెత్ జరగకుండా, అలాగే ఇన్‌ఫాంట్ డెత్ జరగకుండా చర్యలు తీసుకున్నాము. వీటివలన ఐఎంఆర్ (infant mortality rate) కూడా తగ్గింది. ఒక రాష్ట్రంలో హెల్త్ కండిషన్ ఎలా ఉందని చెప్పడానికి ఇవి సూచికలుగా ఉపయోగపడతాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఐఎంఆర్ 32 నుండి 28కి వచ్చింది. శాఖాపరంగా అనేక చర్యలు తీసుకోవడం, ముఖ్యమంత్రిగారు రెగ్యులర్‌గా పర్యవేక్షణ చేయడం, ఇంకా ఆరోగ్య రంగాన్ని మెరుగుపరచడం కొరకు అనేక చర్యలు ప్రతిపాదించడం జరిగింది. అందులో భాగంగా గర్భిణీ స్త్రీలకు రూ.12,000 ఇవ్వడం, బేబీ కిట్‌ను ఏర్పాటు చేయడం, రాష్ట్రంలో ఉన్న డెలివరీ సెంటర్స్‌ను ఇంప్రూవ్ చేయడం జరిగింది. ఇప్పటికి ఈ సంస్థాగత డెలివరీస్ ఏవైతే ఉన్నాయో, వాటిని institutional deliveries అంటారు, వాటిని పెంచడం జరిగింది. అవి 30 శాతం ఉండేవి. నేడు వాటిని 40 శాతానికి తీసుకురాగలిగాము. ఆ సంఖ్యను

త్వరలోనే 50 శాతం దాటించడానికి ప్రయత్నాలు చేస్తాము. సిజేరియన్ ఆపరేషన్లు ప్రైవేట్ ఆసుపత్రులలో చాలా ఎక్కువగా జరుగుతున్నాయి. వాటిని కూడా కంట్రోల్ చేస్తాము. అందుకు సంబంధించి కేంద్రం 2010లో తీసుకువచ్చిన Clinical Establishment Actను మనం అడాప్ట్ చేసుకోబోతున్నాము. దానిని శాసనసభలో పెట్టడం జరుగుతుంది. దాని ద్వారా మన రాష్ట్రానికి ప్రైవేటు ఆసుపత్రుల మీద కొన్ని మానిటరింగ్ అధికారాలు లభిస్తాయి. రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులను నియంత్రణ చేయడానికి అవకాశం ఏర్పడుతుందని తెలియజేసుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం సిజేరియన్ ఆపరేషన్ల విషయంలో 74 శాతం తెలంగాణలో జరుగుతున్నట్లు ఉంది. నేను ఒక ఉదాహరణ చెబుతాను. కామారెడ్డి పరిధిలో ఎల్లారెడ్డి, బాన్సువాడ వంటి ఆసుపత్రులకు వెళ్లి, చూడండి. అక్కడ డెలివరీలు చేయడానికి సిబ్బంది లేదు. ప్యారా మెడికల్ స్టాఫ్ లేరు. డాక్టర్లు, నర్సులు లేరు. మరి మంత్రిగారు అన్నీ చేస్తున్నామని చెబుతున్నారు. గ్రామాల నుండి మహిళలు సిటీలకు ఎలా వస్తారు? గ్రామాలలో ఉండే మహిళలు మండలం లేదా తాలుకా హెడ్ క్వార్టరుకి రాగలరు.అందరూ సిటీకి రాలేరు. కాబట్టి మేము సిటీ ఆసుపత్రులను ఇంప్రూవ్ చేసాము. నాలుగు ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు పెట్టాము అంటే సరిపోదు. ఇప్పటికి మూడు సంవత్సరాలు గడిచాయి.

(అంతరాయం)

డా. సి. లక్ష్మారెడ్డి: అధ్యక్షా, అది వాస్తవమే. స్టాఫ్ కొరత ఉంది. కాకపోతే వాళ్లు రిక్రూట్ చేస్తే, మేము వచ్చి, తీసివేసినట్లు మాట్లాడుతున్నారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రులను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది. వాళ్లు ప్రైవేట్ ఆసుపత్రులను బాగా సపోర్ట్ చేసారు. అసలు ప్రైమరీ హెల్త్ సెంటర్లనుగాని, ఏరియా ఆసుపత్రులను గాని పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పుడు ప్రైమరీ హెల్త్ సెంటర్లలో డెలివరీలు స్టార్ట్ అయినాయి. అన్ని ఆసుపత్రులను ఇంప్రూవ్ చేస్తున్నాము. గవర్నమెంట్ సెక్టార్‌లో ఆల్‌రెడీ డెలివరీస్ పెరిగినాయి.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: ఎల్‌ఓపిగారూ, మీరు మామూలు సభ్యుల్లాగా రన్నింగ్ కామెంటరీ చేస్తారేమిటి?

డా. సి. లక్ష్మారెడ్డి: అధ్యక్షా, సిజేరియన్ ఆపరేషన్లు తెలంగాణలో ఎక్కువగా జరుగుతున్నాయని ఎల్‌ఓపిగారు చెప్పారు. అది వాస్తవమే. నేను ఒప్పుకుంటున్నాను. అయితే అది తగ్గించడానికి తీసుకున్న చర్యల గురించి కూడా చెప్పాను. గౌరవ ఎల్‌ఓపిగారు అది విననట్లు ఉన్నారు. ఈ ప్రభుత్వం ఆసుపత్రుల నిర్వహణ మరియు ప్రజల ఆరోగ్యం పట్ల అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

## హైదరాబాదులో హుక్కా కేంద్రాలు

ప్రశ్న నెం 1878 (56)

డా. పల్లా రాజేశ్వర రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) హైదరాబాదు, పరిసర ప్రాంతాలలో అధిక సంఖ్యలో హుక్కా సెంటర్లు నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా?

(ఆ) ఈ హుక్కా సెంటర్ల పట్ల విద్యార్థులు, ఇతరులు ఆకర్షితులు అవుతున్న విషయం కూడా వాస్తవమేనా?

(ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి (శ్రీ నాయిని నర్సింహా రెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) అవునండీ.

(ఇ) i) హుక్కా సెంటర్లలో అక్రమ కార్యకలాపాలకు సంబంధించి, హైదరాబాదులో **521** కేసులు, సైబరాబాదులో 07 కేసులు, రాచకొండలో 20 కేసులు నమోదయ్యాయి.

ii) దుష్ప్రభావాలు, న్యాయ నిబంధనల గురించి యువతకు అవగాహన కల్పించడానికి కళాశాలలు మొదలైన వాటిలో సమావేశాలు / సభలను నిర్వహించడమవుతున్నది.

iii)హుక్కా కేంద్రాల వద్ద అక్రమ కార్యకలాపాలను తనిఖీ చేయడానికి ప్రత్యేక డ్రైవ్‌లను నిర్వహించడమవుతున్నది.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు వాస్తవ పరిస్థితులను కొంత వరకు చెప్పడం జరిగింది. కాని ఇది చాలా తీవ్రమైన సమస్య. ఈ మధ్య కాలంలో అనేక సర్వేలు లేదా రిపోర్టులుగాని చూసినట్లయితే అర్బనైజేషన్‌లో భాగంగా వస్తున్న దుష్ఫలితాలలో ఈ హుక్కా సెంటర్లనేవి ఒక భాగమైనాయి. అలాగే డ్రగ్స్ కూడా ఇందులో ఒక భాగమే. ఈ మధ్య కాలంలోనే పంజాబ్ ఎన్నికలు జరిగాయి. అక్కడి యువత ఈ దురలవాట్లకు బానిసలుగా మారారు. అక్కడ ఈ హుక్కా సెంటర్లు ఎక్కువగా ఉన్నాయి. ఢిల్లీలో ఒక సర్వే చేస్తే, 70 వేల మంది యువతీయువకులు ఈ డ్రగ్స్‌కి

అలవాటు పడినట్లు తెలిసింది. వారి వయసు 11 నుండి 17 సంవత్సరాల లోపే. ఆ చిన్న వయసుకే హుక్కా మొదలుపెట్టడం, బిస్కట్లు మరియు చాక్లెట్ల రూపంలో మత్తు పదార్థాలు తీసుకోవడం అలవాటయినట్లు తెలిసింది. ఒక స్కూల్ ఉన్నట్లయితే, అక్కడి అటెండర్ లేదా డ్రైవర్ల ద్వారా, ఒక ముఠా వచ్చి, పిల్లలకు ఈ అలవాట్లు నేర్పుతున్నది. మన హైదరాబాద్ మీద కూడా ఈ రకమైన ప్రభావం పడుతున్నట్లు తెలిసింది. మన దగ్గర కూడా హుక్కా సెంటర్లు చాలా ఎక్కువగా వచ్చాయి. జూబ్లీహిల్స్, బంజారా హిల్స్, మాదాపూర్ వంటి ఏరియాల్లో వచ్చాయి. కాలేజ్ విద్యార్థులు ఎక్కువగా ఉండే వరంగల్ హైవే, విజయవాడ హైవే, మేడ్చల్ మరియు చేవెళ్ల హైవేలలో కాఫీ సెంటర్లు లేదా బిలియర్డ్స్, స్నూకర్స్ బార్లు ఏర్పడినాయి. ఇటువంటి వాటిని కంట్రోల్ చేయడానికి మన దగ్గర చట్టం లేదు. హుక్కా సెంటర్ పెట్టకూడదు అని నిషేధించడానికి ఎటువంటి చట్టం లేదు. మిగతా చట్టాలను ఉపయోగించి, ఇటువంటి వాటిని కంట్రోల్ చేయవలసి ఉంటుంది. ఒక సిగరెట్టు కంటే ఈ మాదక ద్రవ్యాలు 125 రెట్లు ఎక్కువ హాని కలిగిస్తాయి. నికోటిన్ తరువాత పిల్లలు ఎక్కువగా ఈ డ్రగ్స్‌కి అలవాటు పడుతున్నారు. మన సిటీ పోలీసులు చాలా బాగా పనిచేస్తున్నారు. అనేక హుక్కా సెంటర్లను క్లోజ్ చేసారు. అయినా ఇంకా అవి కొనసాగుతున్నాయి. లీగల్‌గా వాటిని మనం మూసివేయడానికి ఆస్కారం లేదు. ఇప్పుడు కొత్తగా వస్తున్న కేంద్ర, రాష్ట్ర చట్టాలలో మనం అవసరమైన మార్పులు చేసుకోవాలి. రాష్ట్రంలో కూడా పార్టీలకు అతీతంగా ఒక చట్టం చేయవలసి ఉంది. ఈ సెంటర్లు ఎక్కడైతే ఉన్నాయో వాటిని తరచు తనిఖీ చేయాలి. స్కూల్స్, కాలేజీలు ఉన్న చోట్ల చిన్నచిన్న షాపులను కూడా తనిఖీ చేసి, గట్టి చర్యలు తీసుకోవాలి. పిల్లలకు కౌన్సిలింగ్ చేసి, వారిలో మార్పుకి ప్రయత్నించాలి. ముఖ్యంగా 11 నుండి 15 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలు ఈ సెంటర్లలో గంటల తరబడి కూర్చుంటున్నారు. బావితరం యువకులు ఈ దురలవాటుకి గురికాకుండా చూడాలి. హైదరాబాద్ నగరానికి చెడ్డపేరు రాకుండా, మంచి వాతావరణం ఏర్పాటు చేయాలి. ఇది శాంతి,భద్రతలతో ముడిపడి ఉన్న అంశం కాబట్టి, ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవలసి ఉంది. హుక్కా సెంటర్ల మీద ఉక్కుపాదం మోపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు: అధ్యక్షా, హుక్కా సెంటర్ ఏర్పాటు చేయాలంటే దానికి లైసెన్సు కావాలి. ఆ లైసెన్సు ప్రభుత్వమే ఇస్తుంది. ఒక వైపు నష్టం కలుగుతుంది, చట్ట విరుద్ధం అని చెబుతున్నారు. కాని ఈ హుక్కా సెంటర్లు మాత్రం లోకల్ పోలీస్ వారి పర్మిషన్‌తోనే నడుస్తున్నాయి. Harmful అంటూనే ఈ సెంటర్లు నడుస్తున్నాయంటే, పోలీసుల సహకారం లేనిదే ఈ సెంటర్లు నడువు కదా? ఇనీషియల్ లెవెల్లోనే ఈ హుక్కా సెంటర్లను ఉక్కుపాదంతో అణచి వేయాలని కోరుతున్నాను.

**11.20 ఉ.** శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, రాజేశ్వరరెడ్డి గారు ... ప్రశ్న వారే వేశారు, సమాధానం కూడా వారే చెప్పారు. ఇక మేము చెప్పే అవసరమేమీ లేదు. వాస్తవానికి ఈ హుక్కా సెంటర్లు నిర్వహించడానికి పోలీసులు లైసెన్సులు ఇవ్వరు, వీటిని నడపడానికి లైసెన్సులు అవసరం లేదు. పోలీసులు పర్మిషన్స్ ఇస్తున్నారు, పోలీసులే వీటిని బంద్ చేయాలని గౌరవ సభ్యులు అంటున్నారు. వీటికి లైసెన్సులు ఇవ్వవలసిన అవసరం లేదు. ట్రేడ్ లైసెన్స్, వ్యాట్ లైసెన్సులను పోలీసులు ఇవ్వడం లేదు. ఇది వాస్తవమైన విషయం.

హుక్కా అన్నది ధూమపానం యొక్క ప్రాచీన పద్ధతుల్లో ఒకటి. వెనుకటికి ప్రాచీన పద్ధతుల్లో హుక్కా బాగా తాగేవారు. ఇప్పుడు సిగరెట్ పోయి హుక్కాకు మారడం జరిగింది. సిగరెట్ మరియు ఇతర ఆధునిక ధూమపానానికి ప్రత్యామ్నాయంగా హుక్కాను వాడుతున్నారు. పొగాకు ఉత్పత్తుల నియంత్రణ చట్టం ప్రకారం హుక్కా సెంటర్లు నడపడానికి లైసెన్స్‌కి అనుమతులు ఇచ్చే విధానం లేదు. ఈ చట్టం ప్రకారం కాఫీ షాపుల్లో, రెస్టారెంట్లలో వీటికి ప్రత్యేకంగా చిన్న స్థలాన్ని స్మోకింగ్ జోన్‌గా కేటాయించాలి. ఆటోమేటిక్‌గా క్లోజ్ అయ్యే డోర్లు అమర్చాలి. ఇది మొత్తం రెస్టారెంటు ఏరియాలో 30శాతం మించరాదు. ఇట్లు కేటాయించకుండా కాఫీ షాపుల్లో బహిరంగంగా వీటిని నిర్వహిస్తున్నందు వల్ల ఇతరులు కూడా వీటికి బానిసలు అవుతున్నారు. అంతేగాకుండా – ఇది హానికరం, వీటి వల్ల కలిగే దుష్ఫలితాలను పేర్కొంటూ నోటీసు బోర్డులో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో విధిగా తెలియజేయవలసిన అవసరం ఉంది.

18 సంవత్సరాలు నిండిన వాళ్లను మాత్రమే వీటి వినియోగానికి అనుమతించాలి. వయసు నిర్ధారణ కోసం ప్రూఫ్ కూడా అడగవలసిన అవసరం ఉంది. కొన్ని చోట్ల స్కూల్‌కి వెళ్లకుండా స్కూల్ యూనిఫార్మ్‌లో వచ్చిన పిల్లలను కూడా అనుమతించడంవల్ల వాళ్లు వీటికి అలవాటు పడి చివరికి మాదక ద్రవ్యాలకు బానిసలు అవుతున్నారు. హుక్కా సెంటర్లను రెసిడెన్షియల్ ఏరియాలో పెట్టరాదు. విద్యా సంస్థలకు కనీసం వంద మీటర్ల దూరంలో ఉండాలి. హుక్కాలో సాధారణంగా పొగాకు వాడుతారు. కానీ కొన్ని హుక్కా సెంటర్లలో రుచికరమైన వివిధ పదార్థాలను వినియోగిస్తున్నారు. కొన్ని హుక్కా సెంటర్లలో గంజాయి, మత్తు పదార్థాలను వినియోగించి యువతను, విద్యార్థులను మత్తుకి బానిసలు చేస్తున్నాయనే

అభియోగం కూడా ఉంది. ఇట్టి అక్రమ పద్ధతులను అరికట్టడానికి ఈ సెంటర్లపై నిఘా పెట్టడం, సమాచారంపై దాడులు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటున్నాం. మామూలు పొగాకు వాడే హుక్కా కూడా ఆరోగ్యానికి హాని చేస్తుంది. క్యాన్సర్లు, గుండె, ఊపిరితిత్తుల వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అలవాటు పడితే మానడం సులభం కాదు. ఇది మాదకద్రవ్యాల అలవాటుకి దారి తీసే అవకాశం ఎక్కువగా ఉంది. ఉన్నత వర్గాలకు చెందిన పిల్లలు, యువత ఇట్టి వాటికి ఎక్కువగా అలవాటు పడి బానిసలు అవుతున్నారు. కాబట్టి పోలీసు శాఖ సెమినార్లు, మీటింగులు పెట్టి, వీటి వల్ల కలిగే హాని గురించి, హుక్కా సెంటర్లలో మత్తు మందులు ఉపయోగించే అవకాశం గురించి తెలియజేసి, వీటిపై అవగాహన కలిగించేలా చేస్తున్నాం.

గౌరవ హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి రెస్టారెంట్లపై చర్యలు తీసుకోవడంలో అలక్ష్యం చేసిన వారిపై, నియమాల ప్రకారం నడిపే వారిపై దౌర్జన్యంగా ప్రవర్తించే అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈ మధ్య హైకోర్టు జడ్జిమెంటు ఇవ్వడం జరిగింది, డిజిపి గారిని ఆదేశించడం జరిగింది. కాబట్టి ఇట్టి వాటిని నిర్ధ్వందంగా వ్యతిరేకించాలని, అక్రమాలు చేసే కేంద్రాలను నియంత్రించడానికి తమ వంతు సహకారం అందించేలా పార్టీలకు అతీతంగా అందరికీ మేము విజ్ఞప్తి చేస్తున్నాం. ఎక్కడైనా ఇలా జరుగుతున్నాయనే సమాచారం ఉంటే దయచేసి ఇవ్వమని ప్రజాప్రతినిధులను కోరుతున్నాం. అటువంటి వాటి మీద కఠిన చర్యలు తీసుకుంటాం. వీళ్లందరినీ వదలిపెట్టే సమస్యే లేదు. హైదరాబాదు సిటీ పోలీసు కమిషనర్ మహేందర్ రెడ్డి గారు ఈ మధ్యన ఈ హుక్కా సెంటర్ల మీద ఉక్కుపాదం మోపి, బంద్ చేయడానికి పూర్తిగా పోలీసు శాఖను సమాయత్తం చేశారు. అయితే ఈ హుక్కా సెంటర్లను కంటిన్యూ చేయాలని చాలా మంది రెప్రజెంట్ చేశారు, మంత్రి వర్గం మీద ఒత్తిడి తీసుకొచ్చారు. ముఖ్యమంత్రి గారు ఒప్పుకోలేదు, మేము ఎవ్వరమూ ఒప్పుకోలేదు. పోలీసు శాఖ కూడా దీని మీద కఠినంగా వ్యవహరిస్తోంది. దయచేసి సమాచారం ఉంటే తెలియజేయమని శాసనసభ్యులను కోరుతున్నాను. పిల్లలు పక్కదారి పట్టకుండా, స్కూలు విద్యార్థులకు నష్టం జరగకుండా ఈ కార్యక్రమాలు చేపడతామని తెలియజేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

డా. పల్లా రాజేశ్వరరెడ్డి: హైదరాబాదులో చర్యలు తీసుకుంటున్నారు కానీ సైబరాబాదు ఏరియాలో తీసుకోవడం లేదు, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: సైబరాబాదు ఏరియాలో కూడా ఈ అపవాదు ఉంది. హైదరాబాదులో బంద్ అయ్యాయి, సైబరాబాదులో నడుస్తున్నాయని చాలా మంది నాకు ఫిర్యాదులు చేశారు. నేను సైబరాబాదు కమిషనర్‌తో మాట్లాడాను, రాచకొండ కమిషనర్‌తో మాట్లాడాను, వారికి కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎట్టి పరిస్థితుల్లో వీటికి అవకాశం ఇవ్వకుండా కఠిన చర్యలు తీసుకొని నియంత్రించాలని చెప్పడం జరిగింది. తప్పకుండా మీరందరూ సహకరిస్తే, విద్యార్థులు వక్రమార్గం పట్టకుండా ఇంకా ప్రభుత్వం తరపున మేము మంచిగా ప్రయత్నం చేస్తాం.

## సంస్థాగత ప్రసవాలు

ప్రశ్న నెం.1844(57)

సర్వశ్రీ బలసాని లక్ష్మీనారాయణ, పాతూరి సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు:- గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు సమకూరుస్తున్న సేవల వివరాలేమిటి?

ఆ) గ్రామీణ ప్రాంతాలలో సంస్థాగత ప్రసవాల రేటు 40 శాతం కంటే తక్కువగా ఉన్న విషయం వాస్తవమేనా?

ఈ) అయితే, రాష్ట్రంలో సంస్థాగత ప్రసవాలను పెంపొందించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా. సి. లక్ష్మారెడ్డి):- అ) వివరాలు అనుబంధం-1లో ఇవ్వడమైంది.

ఆ) లేదండీ. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్-4, 2015-16) ప్రకారం రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో సంస్థాగత ప్రసవాల శాతం 87.3శాతంగా ఉంది.

ఇ) వివరాలను అనుబంధం-1లో ఇవ్వడమయింది.

**అనుబంధం-I (ప్రశ్న నెం. 1844)**

తెలంగాణ ప్రభుత్వం సంస్థాగత ప్రసవాలను పెంపొందించడానికి తీసుకున్న అనేక సదుపాయాలు, అనేక చర్యల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. నాణ్యత ప్రమాణాలపై దృష్టిని సారిస్తూ ప్రభుత్వ ఆరోగ్య సంస్థలలో సంస్థాగత ప్రసవాలను పెంపొందించడానికి 'అమ్మఒడి' కార్యక్రమం క్రింద అనేక వరుస చర్యలను చేపట్టింది.
2. మార్గదర్శకాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా వున్న లేబర్ రూమ్‌లను ప్రమాణీకరించడమయింది.
3. తిరిగి ఇంటి వద్ద దింపే సర్వీసును ప్రారంభించడమయింది. ఇందులో ప్రసవం తరువాత తల్లులను వారి ఇంటి వద్ద దింపడమవుతుంది.

4. స్టాఫ్ నర్సులందరికీ స్కిల్డ్ బర్త్ అటెండెన్సు శిక్షణను ఇవ్వడమయింది.

5. జనన యూనిట్‌లోని ప్రొవైడర్లకు సామర్థ్యాన్ని పెంపొందించడం నిమిత్తం "దక్షత" కార్యక్రమాన్ని అమలు చేయడమయింది.

6. ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ (పిఎంఎస్ఎంఎ) క్రింద ప్రతినెల 9వ తేదీన గర్భాధార సమయపు 2వ, 3వ త్రైమాసికంలో డాక్టరు/గైనకాలజిస్ట్ ద్వారా కనీసం ఒక ప్రసవపూర్వ చెక్-అప్‌ను సమకూర్చడమయింది.

7. రాష్ట్రంలో 93 పూర్తి నిర్వహణ మొదటి రిఫరల్ యూనిట్లు (ఎఫ్ఆర్‌యులు) వున్నాయి. మరిన్ని ఎఫ్ఆర్‌యులను నిర్వహణలోకి తీసుకురావడానికి చర్యలను చేపట్టడమవుతున్నది.

8. రాష్ట్రంలో జననీ సురక్ష యోజన (జెఎస్‌వై), జననీ శిశు సురక్ష కార్యక్రమాలను (జెఎస్ఎస్‌కె) సమర్థవంతంగా అమలు చేయడమవుతున్నది. జెఎస్ఎస్‌కె క్రింద ప్రసవం కోసం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే గర్భిణీ స్త్రీలకు ఉచిత మందులు, ఆరోగ్య పరీక్షలు, ఉచిత పౌష్టికాహారాన్ని, ఉచిత రిఫరల్ రవాణాను సమకూర్చడమయింది. ప్రభుత్వ కేంద్రాలలో ప్రసవించే మహిళలకు చెల్లించే ప్రోత్సాహకాన్ని పెంచాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

9. అర్హులైన దంపతులను, గర్భిణీ స్త్రీలను, పిల్లలను కనుగొనడానికి రాష్ట్రంలో అన్‌మోల్ (ఎఎన్ఎమ్ ఆన్‌లైన్) కార్యక్రమాన్ని అమలు చేయడమవుతున్నది. ఈ కార్యక్రమం క్రింద, ఎఎన్ఎంలకు టాబ్లెట్ పిసిలను సమకూర్చడమయింది. (సబ్ సెంటర్‌కు ఒకటి చొప్పున 4900 టాబ్లెట్ పిసిలను పంపిణీ చేయడమవుతున్నది). సమయానికి గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు తప్పనిసరి సేవలన్నింటిని సమకూర్చడంలో ఆరోగ్య కార్య నిర్వాహకులకు ఈ ట్రాకింగ్ సహాయపడుతుంది.

10. అవసరత ఉన్నవారికి నిరంతర నాణ్యమైన ఆరోగ్య సేవలను కల్పించి, అందించడానికి ఔషధాలు, మందులు, వస్తువులు, సరఫరాలు మున్నగువాటిని సరిపడిన పరిమాణంలో సమకూర్చడమవుతున్నది. అన్ని ఆరోగ్య కేంద్రాలలో ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు, కాల్షియం మాత్రలు సరిపడిన పరిమాణాలలో లభ్యంగా ఉంచడమవుతున్నది.

11. ప్రభుత్వ కేంద్రాలలో జన్మించిన శిశువులందరికి "న్యూ బార్న్ బేబి కిట్స్"ని పంపిణీ చేయడమవుతుంది. వీటి వల్ల హైపోథర్మియా, ఇతర వ్యాధుల వల్ల నవజాత మరణాలను తగ్గించడంలో సహాయపడుతున్నది.

ప్రభుత్వపరంగా ఈ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో గర్భిణీస్త్రీలకు సేవలు అందించడానికి ఈ మధ్య చాలా రకాలుగా చర్యలు చేపట్టడం జరిగింది. ఈ మూడు నెలల కాలంలో ఒక టార్గెట్ పెట్టి, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్లు చూడడానికి బాగా ఉండాలని, అక్కడ వాతావరణ బాగా ఉండాలనే దిశగా కలరింగ్ చేయడం, కొత్త ఫర్నీచర్ ఇవ్వడం, అవసరమైన ఎక్విప్‌మెంటు కూడా సమకూర్చడం, గ్రామీణ ప్రాంతాలలో వైద్యం అందించడానికి మౌలికంగా అన్ని వసతులు కల్పించడం జరిగింది. డాక్టర్లు, సిబ్బంది రెగ్యులర్‌గా విధులకు హాజరయ్యేలా చర్యలు చేపట్టాం.

అందరూ గమనించే ఉంటారు. కెసిఆర్ అమ్మ ఒడి కార్యక్రమం ద్వారా గర్భిణీస్త్రీలకు రూ.12వేలు ఇవ్వాలని బడ్జెటులో నిర్ణయించడం జరిగింది. గర్భిణీ స్త్రీలు ante-natal check up కోసం హాస్పిటల్‌కి వచ్చినపుడు రూ.4వేలు, డెలివరీ సందర్భంగా మరో రూ.4వేలు, పిల్లలకు వ్యాక్సినేషన్ ఇచ్చే సందర్భంలో మరొక రూ.4వేలు ఇవ్వడానికి నిర్ణయించడం జరిగింది. ఆడపిల్ల పుడితే అదనంగా మరో రూ.1000లు .... మొత్తం రూ.13వేలు ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని 16 వస్తువులతో కూడిన ఒక కిట్‌ని ఇస్తున్నాం. బిడ్డ తల్లికి అవసరమైన వస్తువులను అందులో పెట్టి ఇస్తున్నాం.

102 సర్వీసు కార్యక్రమాన్ని ఒక మూడు నెలల క్రితం ప్రారంభించాం. ప్రస్తుతం ఈ కార్యక్రమాన్ని ఏజన్సీ ఏరియాలో చేపట్టాం. అక్కడ 41 వాహనాలు చాలా విజయవంతంగా నడుస్తున్నాయి. గతంలో ఆ ప్రాంత ప్రజలు బయటకి వెళ్లేవారు కాదు. డాక్టర్లు, ఆసుపత్రులకు వెళ్లే వారు కాదు. వెళ్లాలంటే ట్రాన్స్‌పోర్ట్ ఫెసిలిటీస్ ఉండేవి కావు. దాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమం చేపట్టాం. దాని వల్ల ఏజన్సీ ప్రాంతంలో ఉన్న గర్భిణీ స్త్రీలకు హాస్పిటల్ వెళ్లడానికి రవాణా సదుపాయం కలిగింది. దీంతో వాళ్లు రెగ్యులర్‌గా ante-natal check up, deliveries కి హాస్పిటల్స్‌కి వెళుతున్నారు. డెలివరీ అయిన తర్వాత తల్లి బిడ్డను క్షేమంగా ఇంటి దగ్గర దింపి రావడానికి ఈ వాహనాలు చాలా చక్కగా ఉపయోగపడుతున్నాయి. ఏజన్సీ ప్రాంతాల నుంచే కాకుండా మిగతా ప్రాంతాల నుంచి వీటికి డిమాండు ఎక్కువగా ఉంది. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు వీటిని విస్తరించే ప్రయత్నం చేస్తున్నాం. గతంలో 70 శాతం వరకు ప్రైవేటు హాస్పిటల్స్‌లో డెలివరీస్ జరిగేవి, కేవలం 30 శాతం మాత్రమే గవర్నమెంటు హాస్పిటల్స్‌లో డెలివరీస్ జరిగేవి. యల్‌పి గారు చెప్పినట్లుగా, ఇంతకు ముందు ప్రైవేటు హాస్పిటల్స్‌లో సిజేరియన్ సెక్షన్స్ ప్రైవేటు హాస్పిటల్స్‌లో ఎక్కువగా జరిగేవి. దాన్ని దృష్టిలో పెట్టుకొని అన్ని రకాలుగా గవర్నమెంటు హాస్పిటల్స్‌ని ఇంప్రూవ్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాం. 30 శాతం మాత్రమే గవర్నమెంటు హాస్పిటల్స్‌లో డెలివరీస్ జరిగేవి గతంలో, ఇప్పుడు అవి 40 శాతానికి పెరిగాయి. వచ్చే మూడు నెలల్లో టార్గెట్ పెట్టుకొని, దాన్ని 50 శాతానికి పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాం.

నిజామాబాదు జిల్లా, ఆర్మూరులోని సిహెచ్‌సి లో సంవత్సరానికి పది నుంచి ఇరవై వరకు డెలివరీస్ జరిగేవి గతంలో. ఇప్పుడు ప్రతి నెలా 300 డెలివరీస్ అవుతున్నాయి అక్కడ. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. నిజామాబాదు జిల్లా కానీ, మెదక్ జిల్లా కానీ అక్కడ

ప్రభుత్వ హాస్పిటల్స్‌లో సంస్థాగత ప్రసవాలు 50శాతం దాటింది. మిగతా ప్రాంతాలలో కూడా అన్ని రకాల చర్యలు చేపడుతాం, మా శాఖ కల్పిస్తున్న సదుపాయాల వల్ల ఇవి పెరిగాయి.

సిజేరియన్ సెక్షన్స్ ప్రైవేట్ హాస్పిటల్స్‌లో 70శాతం, గవర్నమెంటు హాస్పిటల్స్‌లో 50శాతం జరిగేవి. మేము చేపట్టిన చర్యల వల్ల ప్రైవేటు హాస్పిటల్స్‌లో కూడా సిజేరియన్ సెక్షన్స్ తగ్గాయి. శాఖాపరంగా మేము తీసుకున్న చర్యల వల్ల అది తగ్గడం జరిగింది. ఇంకా ఈ unwanted surgeries మీద చర్చ జరగాల్సిన అవసరం ఉంది. చాలా ప్రైవేటు హాస్పిటల్స్ వాళ్లు స్వార్థంతో అదే విధంగా పని చేస్తున్నారు ఇది ఇప్పుడే కాదు, గతం నుంచి వస్తున్నది. నిన్న మొన్న జరిగింది కాదు. గతంలో వాళ్లను మానీటరింగు చేయలేదు కాబట్టి ఈరకంగా జరిగాయి. భవిష్యత్తులో ఈరకంగా జరగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం.

మిస్టర్ ఛైర్మన్: సమయాభావం వల్ల మిగతా ప్రశ్నలన్నింటికీ సమాధానం ఇచ్చినట్లుగానే భావించాలి.

## RECRUITMENTS IN POLICE DEPARTMENT

Q.No.2019 (58)

Sri Paturi Sudhakar Reddy, MLC:- Will the Minister for Home be pleased to state:

(a) Whether it is a fact that the number of Recruitments have taken place in Police Department after formation of Telangana State;

(b) If so, the Category-wise number of candidates appointed; and

(c) The time by which the remaining vacancies will be filled up?

SRI NAINI NARSIMHA REDDY, MINISTER FOR HOME:- (a) Yes, Sir.

(b) 10032 SCTPCs have been filled so far

| | | |
|---|---|---|
| Civil | - | 2102 |
| AR | - | 3346 |
| SARCPL | - | 56 |
| SPF | - | 170 |
| TSSP | - | 4029 |
| Communications | - | 329 |

(c) The recruitment of SCT Sis (Civil/etc.) and SCT SIs (Communications/ PTO) is in process.

## ESTABLISHMENT OF FISHERIES COLLEGE AT PEBBAIR, WANAPARTHY DISTRICT

Q.No.1917 (59)

Sri Mohammed Ali Shabbir, MLC, Sri Kuchukulla Damoder Reddy, MLC, Sri Ponguleti Sudhakar Reddy, MLC, Sri T.Santhosh Kumar, MLC:- Will the Minister for Animal Husbandry & Fisheries be pleased to state:

(a)Whether it is proposed to establish Fisheries College at Pebbair of Wanaparthy District;

(b) If so, the details thereof; and

(c) The time by which it will be established?

SRI TALASANI SRINIVAS YADAV, MINISTER FOR ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT, FISHERIES AND CINEMATOGRAPHY

(a) Yes, Sir.

(b) As per norms 60-Acres of land is required for establishment of Fisheries College, out of which 29 acre of land identified in Sy Nos. 43, 49, 502 and 58 for establishment of Fisheries College at Pebbair at Wanaparthy District. Remaining 31 acres of land is under process of identification.

(c)It is proposed to start the College from the academic year 2017-18.

## CONSTRUCTION OF MID MANAIR RESERVOIR

Q.No.2088 (60)

Sri Naradasu Laxman Rao, MLC Sri T. Bhanu Prasad Rao, MLC:- Will the Minister for Irrigation be pleased to state:

(a) The number of villages and families affected by the construction of Mid Manair Reservoir;

(b) The details of compensation paid and Relief and Rehabilitation provided to them;

(c) The amount spent after formation of Telangana State on the said Project;

(d) The time by which the works will be completed; and

(e) The total ayacut to be created under this Project?

HON'BLE MINISTER FOR IRRIGATION (SRI T. HARISH RAO):- (a) Due to construction of Mid Manair Reservoir, 12 Villages fully and 7 villages would be partially submerged. The Total number of families affected are 10934.

(b) The details of compensation paid and Relief and Rehabilitation provided:

(i)

| | | |
|---|---|---|
| 1 | Payment towards LA for R&R Centres | Rs.29.87 Crores |
| 2 | Payment towards Structures including Land Acquisition | Rs.29.87 Crores |
| 3 | Payment towards Individual benefits | Rs.29.87 Crores |
| 4 | Payment towards R&R facilities and Centres | Rs.29.87 Crores |

(ii) Rehabilitating 12 affected villages, 10 Nos. of R & R Centers have been taken up. In all the R & R centres common facilities such as Roads, drains, School Building, G.P. Building & Anganwadi Buildings and Community Hall etc., are near completion.

(c) The amount spent after formation of Telangana State on MMR is Rs.940.596 Crores.

(d) The works are programmed to be completed by December 2017.

(e) The ayacut of 2,30,000 Acres will be created under MMR.

## III. లఘు చర్చ

## 1. బలహీన వర్గాల సంక్షేమం గురించి (కొనసాగింపు)

మిస్టర్ ఛైర్మన్ : బలహీన వర్గాల సంక్షేమంపై చర్చను కొనసాగించవలసిందిగా శ్రీ యన్. రామచంద్రరావు గారిని కోరుతున్నాను.

శ్రీ యన్. రామచంద్రరావు: అధ్యక్షా, ఈరోజు లఘు చర్చలో పాల్గొనడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ముందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం ఒక నోట్‌ను సర్క్యులేట్ చేయడం జరిగింది. బలహీన వర్గాల కోసం, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, మహిళా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం చేసినటువంటి అనేక నిర్ణయాలను ఈ నోట్ ద్వారా చెప్పడం జరిగింది. ఇందులో బడ్జెటులో కేటాయించిన మొత్తాలను కూడా ఇవ్వడం జరిగింది. అయితే ఈరోజు ఒక ఇంగ్లీష్ పేపర్లో షాదీ ముబారక్ పథకానికి సంబంధించిన వార్తను చదవడం జరిగింది. ఈ పథకాన్ని ఉపయోగించుకోవడానికి ఎక్కువ మంది ముందుకు రావడం లేదు, బడ్జెటులో చేసిన కేటాయింపులు మిగిలిపోతున్నాయని అందులో చెప్పడం జరిగింది. గతంలో కూడా ఈ సభలో నేను చెప్పాను, ఈ స్కీము గురించి ఎక్కువగా పబ్లిసిటీ చేయాలని చెప్పడం జరిగింది. నా ఉద్దేశ్యం ఏమంటే – ఏ సంక్షేమ కార్యక్రమాల కోసమైతే ప్రభుత్వం కోట్ల రూపాయలు బడ్జెటులో పెడుతోందో, అది టార్గెటెడ్ గ్రూపులకు చేరవలసిన అవసరం ఉంది. బడ్జెటులో కేటాయించిన నిధులు ఏవిధంగా వినియోగించుకోవాలో సంబంధిత వర్గాలకు అవగాహన కల్పించాలి. ఆ పథకాలను అమలు చేసే ప్రభుత్వ యంత్రాంగం కూడా ఈవిషయంలో సహకరించవలసిన అవసరం ఉంది.

బిసి, ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్‌లో సన్న బియ్యం ఇస్తున్నారు. వాళ్ల చదువు పూర్తయిన తర్వాత ఐఏయస్, ఐపియస్ ట్రెయినింగ్ కోసం స్టడీ సర్కిల్స్‌ని ఏర్పాటు చేయడాన్ని మనమంతా స్వాగతించవలసిన అవసరం ఉంది. జిల్లాల్లో ఈ స్టడీ సర్కిల్స్‌ని పెట్టారు. నేను గతంలో కూడా ఈవిషయం గురించి చెప్పాను, ఈరోజు కూడా మళ్లీ దాన్ని ప్రస్తావిస్తున్నాను. ఈ స్టడీ సర్కిల్స్ పెట్టినంత మాత్రాన సరిపోదు, అందులో శిక్షణ పొందుతున్న వారిలో ఎంతమంది యుపియస్సీ పరీక్షల్లో ఉత్తీర్ణులవుతున్నారు, ఎంత మందికి ఉద్యోగాలు వస్తున్నాయి, ఎంత మంది ఐఏయస్‌లు, ఐపియస్‌లు అవుతున్నారో గమనించవలసిన అవసరం ఉంది. కేవలం స్టడీ సర్కిల్స్ పెట్టగానే లక్ష్యం పూర్తి కాదు. కాబట్టి ఆ వర్గాల వారికి ఉద్యోగాలు వచ్చేలా, ఐఏయస్, ఐపియస్‌లుగా మంచి యంత్రాంగంలో పని చేసే విధంగా వాటిని తీర్చిదిద్ద వలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను.

ఈరోజు హాస్టల్స్ నిర్మాణం మరియు వాటి నిర్వహణకి కొన్ని వందల కోట్లు మీరు కేటాయించడం జరిగింది. నేడు బిసి, ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్ కొంత వరకు మెరుగైన విషయాన్ని మనమందరమూ కూడా ఒప్పుకుంటున్నాం. కొంత మార్పు జరిగింది, వాస్తవమే. కానీ వీటిలో ఇంకా సదుపాయాలు పెరగవలసిన అవసరం ఉంది. ఇవి నీట్‌గా ఉండవలసిన అవసరం ఉంది. ఉస్మానియా యూనివర్శిటీ హాస్టల్స్‌లో బాత్రూములు సరిగా లేనటువంటి పరిస్థితి ఉంది. యూనివర్శిటీలోనే అటువంటి పరిస్థితి ఉంటే ఇక బిసి, ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్‌లో ఎలా ఉంటుందో మనం ఊహించుకోవచ్చు. ఈ హాస్టల్స్‌లో టాయిలెట్స్, బాత్రూములు సరిగా లేవని చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. కేటాయించిన నిధులను కనీస మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేయకపోతే అనుకున్న లక్ష్యాలను సాధించలేము. ఎందుకంటే ఒక్క ఎడ్యుకేషనే గాకుండా వాళ్లు ఉంటున్న హాస్టల్స్‌కి

మంచి భవనాలు నిర్మాణం చేయాలి. రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి చెప్పారు, మేము దాన్ని స్వాగతించాం.

ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు మాత్రమే గాకుండా బిసి లకు కూడా ప్రత్యేకంగా గురుకుల పాఠశాలలను ప్రారంభించారు. ఈ గురుకుల పాఠశాలల్లో చదువు చెప్పే వ్యక్తులు ఎవరైతే ఉంటారో వాళ్లు పర్మనెంటు టీచర్సా, లేక కాంట్రాక్ట్ టీచర్సా అనే విషయాన్ని చూడవలసిన అవసరం ఉంది. ఈ విద్యా సంస్థలను ఏర్పాటు చేసి, మంచి ప్రమాణాలు గల విద్యను ఆ వర్గాలకు ఇవ్వాలనుకున్నపుడు, అక్కడ నియమించబడే టీచర్స్, సిబ్బంది ... వాళ్లందరూ శాశ్వత ప్రాతిపదికన నియమించబడితేనే ఆ విద్యార్థులకు న్యాయం జరుగుతుంది. ఎందుకంటే మనం చూస్తున్నాం, చాలా తక్కువ శాలరీస్‌తో కాంట్రాక్ట్ లెక్చరర్స్‌గా చాలా మంది పని చేస్తున్నారు. అటువంటి పరిస్థితి ఉంటే విద్యా వ్యవస్థ దెబ్బతింటుంది. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఈ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నపుడు, మంచి బోధన అందించడానికి పర్మనెంటు టీచర్స్ లేకపోతే, క్వాలిఫైడ్ టీచర్స్ లేకపోతే ఆ విద్యార్థులు నష్టపోతే అవకాశాలున్నాయనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం ఉంది.

వీకర్ సెక్షన్స్ అన్నపుడు అందులో మహిళలు కూడా వస్తారు. ఇంతకు ముందు క్వశ్చన్ అవర్లో కూడా మనం మాట్లాడడం జరిగింది. డెలివరీ తర్వాత తల్లీ పిల్లలు హాస్పిటల్ నుంచి ఇంటికి వెళ్లేటపుడు, పిల్లలకు సంబంధించి ఒక కిట్ ఇస్తున్నామన్నారు. మహిళా, శిశు సంక్షేమం గురించి మాట్లాడడం జరిగింది. శిశు సంక్షేమ విషయానికి వస్తే – నల్గొండ జిల్లా, దేవరకొండ ప్రాంతంలో కానీ ఇతర ప్రాంతాలలో కానీ గిరిజనులు పుట్టిన పిల్లలను అమ్ముకుంటున్న పరిస్థితిని మనం చూస్తున్నాం. ఈ శిశు విక్రయాలలో ముఖ్యంగా ఆడపిల్లల విషయం చాలా ప్రమాదకరంగా ఉంది. గతంలో దీని మీద చర్చ జరిగింది, కేసులు పెట్టడం జరిగింది. పిల్లల దత్తతకి సంబంధించి క్యారా అనే సంస్థ ఉంది. దాని ద్వారా పిల్లలను అడాప్షన్ తీసుకోవలసిన అవసరం ఉంది. పిల్లలను అడాప్షన్ తీసుకునే ప్రక్రియలో చాలా పెద్ద స్కాములు, కుంభకోణాలు జరిగాయి. దాన్ని అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఆడపిల్లలు పుడితే భారమని గిరిజనులు భావిస్తున్నారు. రాములు నాయక్ గారు ఆవిషయం గురించి చాలాసార్లు మాట్లాడుతూ చెప్పారు. ఆడపిల్లలను అమ్ముకునే అవసరం, పరిస్థితి వచ్చిందంటే, అటువంటి పరిస్థితిని నివారించవలసిన బాధ్యత మనకుంది. వీకర్ సెక్షన్స్ సంక్షేమం గురించి మాట్లాడినపుడు, ఆ సమాజంలో ఉండే మంచి చెడులు తెలుసుకొని, ఏవిధంగా ప్రభుత్వం వాళ్లను ఆదుకుంటుందో చూడవలసిన అవసరం ఉంది.

మైనారిటీ వెల్ఫేర్ విషయానికి వస్తే – మైనారిటీ వెల్ఫేర్ కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి నేను ఇంతకు ముందు చెప్పాను. మౌలానా ఆజాద్ నయీ ఉడాన్ స్కీము గురించి నేను ఇంతకు ముందు చెప్పాను. ఉన్నత విద్య కోసం మైనారిటీ విద్యార్థులను విదేశాలకు పంపించే స్కీము ఇది. కేంద్ర ప్రభుత్వం ఈ స్కీమును అమలు చేస్తోంది. అదే విధంగా ఇక్కడ కూడా రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తోంది. అయితే ఎంత మందికి ఈ స్కీము గురించి అవగాహన ఉంది, ఎంత మంది లబ్ధి పొందుతున్నారన్నది ప్రతి సంవత్సరమూ మానీటర్ చేయవలసిన అవసరం ఉంది. ఆవిధంగా మానీటరింగు చేసి సమాజంలో అర్హులైన వారికి ఈ స్కీములున్నాయని చెప్పాలి. చాలా మందికి వెల్ఫేర్ స్కీముల గురించి తెలియదు. ఆ స్కీములను ఎలా వాడుకోవాలో వాళ్లకి అవగాహన లేదు. అందుకోసం ప్రభుత్వం వెబ్‌సైట్ల ద్వారా, న్యూస్ పేపర్స్, టివి ఛానల్స్ ద్వారా తెలియజేయవలసిన అవసరం ఉంది.

**11.40 ఉ.** అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన నోట్స్‌లో చూస్తే గంగపుత్రులకి, యాదవులకు కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నారు. వాస్తవమే, కానీ ఈ నిధులతో ఎంతమంది లబ్ధి పొందారనే ప్రోగ్రెస్ రిపోర్టు కూడా పీరియాడికల్‌గా ఇవ్వవలసిన అవసరం ఉంది. అదే విధంగా Most Backward Community(MBC)గా కొత్త సెక్షన్‌ని క్రియేట్ చేసి, దానికి వెయ్యి కోట్ల రూపాయలు కూడా కేటాయించడం జరిగింది. ఈ కమ్యూనిటీలోని కులాలను ఏ, ఏ ఆధారాలతో తీసుకున్నారు, ఇంకా ఏవైనా కులాలు అందులోకి వచ్చే అవకాశం ఉందో తెలియజేయాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే బి.సి. కమీషన్ ముందు కూడా అనేక కులాలు బి.సి. కులంలో చేర్చాలనే విజ్ఞాపనలు చేశాయి. వాటి విషయం కూడా ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

అగ్ర కులాల్లో ఉన్నటువంటి బ్రాహ్మణ కమ్యూనిటీలో కొంతమందిని వీకర్ సెక్షన్స్‌గా ప్రకటించి వారికి రూ.100కోట్లు కేటాయించడం జరిగింది. కానీ, అదే బ్రాహ్మణ కమ్యూనిటీ మీద, వారియొక్క కల్చర్ మీద భూపాలపల్లి కలెక్టర్ అన్ని జంతువులను చంపి తినేయమనే రక, రకాలైనటువంటి మాటలు మాట్లాడి Wild Life Act ని violate చేసిన సందర్భం చూస్తున్నాము. బ్రాహ్మణుల్లో ఉన్నటువంటి వీకర్ సెక్షన్స్‌ని గ్రహించి వారిని పైకి తీసుకురావాలని ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తే, ఆ కలెక్టర్ మాట్లాడిన మాట

సమాజాన్ని అగౌరవ పరిచినట్లుగా పరిగణించి ప్రభుత్వం కూడా ఆ కలెక్టర్‌పై చర్య తీసుకోవాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ కలెక్టర్ బ్రాహ్మణ సమాజానికి క్షమాపణలు చెప్పాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, సమాజంలో నివసిస్తున్నటువంటి అన్ని కులాలకు, అన్ని మతాలకు ఆయన కలెక్టర్. ఒక మతం గు రించి గానీ, ఒక కులం గురించి గానీ ఆవిధంగా కించపరిచే విధంగా మాట్లాడే వ్యక్తిని ప్రభుత్వ అధికారిగా కొనసాగించకూడదని కోరుతున్నాను. ప్రభుత్వం సంక్షేమ పథకాలు తీసుకున్నదానికి తప్పకుండా మద్దతు తెలియజేస్తాం. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్: అధ్యక్షా, ఈ సంవత్సరం బడ్జెట్‌లో ప్రభుత్వం బలహీన వర్గాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరిగింది. గతంలో అనేకమంది వారి కుల వృత్తులను కోల్పోవడం జరిగింది. కానీ, ఇప్పుడు వారందరికీ పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది. వారికి పెద్ద ఎత్తున బడ్జెట్‌లో నిధులు కేటాయించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గతంలో గరిష్టంగా రూ.30వేలు లేదంటే 30శాతం సబ్సిడీ రూపంలో రుణాలు ఇచ్చేవారు. కానీ, వాటిని ఈరోజు రూ.1లక్షకు 80శాతం, రూ.2లక్షలకు 60శాతం (రూ.1.20లక్షలు), రూ.5లక్షలకు 50శాతం (రూ.2.5లక్షలు) ప్రభుత్వం కల్పిస్తోంది.

ఏప్రిల్ మాసం నుండి బి.సి.లకు కూడా కళ్యాణ లక్ష్మీ అమలు చేయబోతోంది ప్రభుత్వం. ప్రభుత్వం కళ్యాణ లక్ష్మీ ద్వారా అందజేస్తున్నటువంటి రూ.51వేలు సరిపోవడం లేదని దానిని ఇప్పుడు రూ.75,116/- చేయడం జరిగింది.

అదేవిధంగా ఎస్సీ/ఎస్టీలు విదేశాల్లో చదవడానికి రూ.10లక్షలు ఇస్తుంది ప్రభుత్వం. దానిని ఇప్పుడు రూ.20 లక్షలు చేయడం జరిగింది. అదేవిధంగా ఈబిసిలకు రూ.20 లక్షలు ఇవ్వడం జరుగుతోంది. అదేవిధంగా నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు శాసనసభలో మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో విదేశీ విద్య కొరకు ఎంతమంది దరఖాస్తు చేసుకుంటే అర్హులైన అందరికీ overseas education scholarships అందజేస్తామని చెప్పడం జరిగింది. నేను వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గతంలో బిసిలకు గురుకుల పాఠశాలలు కేవలం 23 మాత్రమే ఉండేవి. కానీ, ఈ వచ్చే అకాడమిక్ ఇయర్‌కి ప్రభుత్వం 119 గురుకుల పాఠశాలలు ప్రారంభించబోతోంది. అందులో 76,160మంది విద్యార్థులు చదువుకునే అవకాశం కలుగుతోంది. 5వ తరగతి నుండి ఇంటర్ వరకు ఒక్కొక్క విద్యార్థి పేరు మీద దాదాపు రూ.1.25లక్షలు ఖర్చు పెట్టే దిశలో ఈ ప్రభుత్వం పని చేస్తుంది.

గతంలో రాష్ట్రవ్యాప్తంగా కేవలం నాలుగు స్టడీ సర్కిల్స్ మాత్రమే ఉండేవి. అవి కూడా పక్కా భవనాలు లేక కిరాయి భవనాల్లో మాత్రమే ఉండేవి. కానీ, ఈరోజు 10 స్టడీ సర్కిల్స్‌ని మంజూరు చేస్తూ, అందులో నాలుగు పక్కా భవనాల్లో ఏర్పాటు చేయబోతోంది ప్రభుత్వం. రాబోయే రోజుల్లో ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వబోతున్న లక్ష ఉద్యోగాలకు ఈ స్టడీ సర్కిళ్లు చాలా ఉపయోగకరంగా ఉంటాయని తెలియజేస్తున్నాను.

2016-17 బడ్జెట్‌లో ఉపకార వేతనాలకి, ఫీజ్ రీయింబర్స్‌మెంట్స్‌కి సుమారు రూ.1250కోట్లు కేటాయించగా, అందులో ఇప్పటికే రూ.624కోట్లు విడుదల చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో, గురుకుల పాఠశాలల్లో హాస్టళ్లలో విద్యార్థులందరికీ కూడా సన్న బియ్యంతో భోజనం పెట్టడం జరుగుతోంది.

అత్యంత వెనుకబడిన వర్గాల్లో నివసిస్తున్న సంచార జాతులకు, ఇతర పేద వర్గాలకు ప్రత్యేకంగా Most Backward Classes(MBC) పేరుతో ఒక కార్పొరేషన్‌ని ఏర్పాటు చేసి వారికి రూ.1000కోట్లు కేటాయించడం జరిగింది. సంచార జాతులను, అత్యంత పేద వర్గాలని గతంలో ఏమాత్రం కూడా పట్టించుకోనటువంటి పరిస్థితి ఉండింది.

కుల వృత్తుల మీద ఆధారపడి దుబాయ్, మస్కట్ లాంటి దేశాల్లో పని చేస్తున్న వారు ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో మా కొరకు మంచి బడ్జెట్ కేటాయించారని తిరిగి మన రాష్ట్రానికి వచ్చేటటువంటి పరిస్థితి కనిపిస్తోంది.

కుర్మ యాదవులు కేవలం ఒక్క హైదరాబాద్‌లోనే హోటళ్ళకు 25లక్షల గొర్రెలను సప్లై చేస్తున్నారనే ఆలోచనతో , వచ్చే రెండు సంవత్సరాల్లో కుర్మ యాదవులకు 75శాతం సబ్సిడీ, 25శాతం లోన్ రూపంలో ప్రభుత్వం 84లక్షల గొర్రెలను ఇవ్వాలని ఆలోచించడం చాలా సంతోషించదగిన విషయం.

గతంలో ఎంతోమంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భం మనం గమనించడం జరిగింది. కానీ, ఈ బడ్జెట్‌లో వారికి రూ.1200కోట్లు కేటాయించి వారిలో కూడా ఆత్మ విశ్వాసం పెంచేవిధంగా చేసింది ఈ ప్రభుత్వం.

ہو رہا ہے ، میں سمجھتا ہوں کہ اگر آپ اس میں direct loaning کریں تو بہتر ہوگا ،اور دوسری چیز ، یہ جو subsidy component ہے، آپ direct دے دیجئے bank linkage کو ختم کرتے ہوئے ۔ڈپٹی سی ایم صاحب ! Daily finance کے لئے ہم نے پہلے بھی ایک proposal دیا تھا، جو بنڈی، ٹھیلوں پر کاروبار کرتے ہیں، financers سے بڑے بڑے interest rates پر پیسے لیتے ہیں اور پریشان رہتے ہیں، ان کے لئے اگر آپ شروع کریں گے تو یہ غریبوں کو راست فائدہ ہوگا۔ آپ نے Minorities Finance Corporation کی کافی responsibilities کو کم کیا ہے، تو فینانس کارپوریشن کا کام ہے کہ لوگوں کو loans دیں، غریبوں کو اچھے سے اچھا فائدہ ملے ۔ یہ بہت ضروری ہے ۔ اس سے ہٹ کر جہاں تک وقف بورڈ کا سوال ہے، آج وقف بورڈ کے اندر آپ دیکھیں گے کہ اس کے revenues کافی گر چکے ہیں ۔ آندھرا الگ ہونے کے بعد کئی ایسے بڑے بڑے institutions ہیں جن کی revenue سے وہاں پر کافی فائدہ ہوتا تھا، لیکن آج وقف بورڈ میں تنخواہیں دینے کے لئے بھی کافی پریشانی ہو رہی ہے ،تو میں آپ کے ذریعہ ہمارے ڈپٹی سی ایم صاحب سے کہوں گا کہ وقف بورڈ میں grant in aid کا جو amount دیا گیا تھا ، آپ نے بجٹ میں 65 کروڑ کا allocation دیا تھا، لیکن اس میں صرف 16 کروڑ روپے ہی release ہوئے ۔ ایک کوارٹر بھی پورا release نہیں ہوا ہے ۔ بقایا جو 65 کروڑ ہیں، اگر آپ release کرتے ہیں، تو کئی ایسے proposals ہیں کہ کئی جگہوں پر مساجد کو، عاشور خانوں کو اور درگاہوں کو repairs کی ضرورت ہے ۔ تو آپ اس کو مکمل کر سکتے ہیں، قریب 70 crores کے proposals pending ہیں حکومت کے سامنے ۔ اس سے ہٹ کر رمضان میں ہر سال آپ جو پانچ کروڑ دے رہے ہیں مساجد کی whitewashing کے لئے ، صاف صفائی کے لئے اور چھوٹے موٹے maintenance کے لئے ، وہ بھی کلکٹرس استعمال نہیں کر رہے ہیں، آپ اپنے Minorities Welfare Department سے معلوم کیجئے کہ کتنے کلکٹرس نے اس amount کو utilize کیا ہے اور Utilization Certificate بھیجا ہے۔ کہیں پر بھی کسی کلکٹریٹ کے ذریعہ یہ کام نہیں ہو رہا ہے، اس کے لئے اگر آپ پیسے sanction کریں گے اور کام نہیں ہوگا تو پھر یہ حکومت کے لئے ایک بہت بڑا remark ہے، میں سمجھتا ہوں کہ اس کو بھی جلد سے جلد کرنا چاہئے ۔ اور اس سے ہٹ کر جہاں تک appointments کی بات ہے، میں پھر سے اس پر آپ کی توجہ دلاؤں گا کہ آپ جب تک appointments نہیں کریں گے تو کئی جگہوں پر کام متاثر ہو رہا ہے ، کئی جگہوں پر additional posts پر لوگ بیٹھے ہیں، لیکن کام نہیں ہو رہا ہے ۔ تو میں اس چیز کے لئے آپ کو خاص طور پر توجہ دلانا چاہتا ہوں، اور جہاں تک وقف بورڈ کی بات ہے ، آج urban areas میں بالخصوص حیدرآباد کے اندر قبرستانو ں پر بہت encroachments ہو رہے ہیں ۔ چیرمین صاحب! میں آپ کو اپنی طرف سے ایک suggestion دینا چاہوں گا through you to the Government that at least آپ صرف اور صرف قبرستانوں کے تعلق سے ایک special drive کیجئے، find out what are the encroachments, ان قبضوں پر کچھ action لیجئے کیونکہ شہر کے اندر قبرستان آج shrink ہو رہے ہیں جس کی وجہ سے لوگوں کو مرنے کے بعد بھی ایک ایک لاکھ، دو دو لاکھ روپے خرچ کرنا پڑ رہا ہے اپنے میت کی تدفین کے لئے ، تو یہ بہت شرمناک بات ہے ۔ اس میں آپ کوشش کیجئے ۔ اور اس سے پہلے پچھلی حکومت راج شیکھر ریڈی صاحب کے دور میں یہاں قبرستانوں کے لئے ، شمشانوں کے لئے ، Christian graveyards کے لئے ، ہمارے ڈپٹی سی ایم صاحب چونکہ Revenue portfolio بھی hold کرتے ہیں، میں ان سے کہنا چاہوں گا کہ اس وقت سرکاری زمینات الاٹ کی گئی تھیں ۔ میں سمجھتا ہوں کہ آپ اس کو continue کیجئے ۔ اگر آپ قبرستانوں کے لئے کچھ سرکاری اراضیات الاٹ کریں گے in and around the city تو میں سمجھتا ہوں کہ ایک بہت بڑا problem solve ہوگا، خاص طور پر ہماری شیعہ community کے لئے صرف ایک ہی قبرستان ہے، جو غار میر مومن، سلطان شاہی میں ۔ آج ہم کو بہت problem ہو رہا ہے ۔ تو میں آپ سے خاص گزارش کرتا ہوں کہ آپ ہماری شیعہ community کو کہیں ایک جگہ الاٹ کیجئے تاکہ پر ایک اچھا proper plan کر کے وہاں پر ایک قبرستان بنایا جائے ۔ اس سے ہٹ کر کافی وقت سے ہم بار بار کہہ رہے ہیں، یہ بھی راج شیکھر ریڈی صاحب کے دور سے مطالبہ کر رہے ہیں کہ جس طریقہ سے جیروسلم جانے کے لئے ہمارے کرسچن بھائیوں کو اسکیم دئے ہیں، آپ کو محرم میں بھی جب آپ اسپیشل میٹنگ لیتے ہیں، ہم نے اس بات پر توجہ دلائی تھی کہ آپ اس میں سبسڈی دیجئے ۔ ہمارے پاس جو غریب لوگ afford نہیں کر سکتے، زندگی میں صرف ایک بار ان کو عراق اور کربلا جانے کے لئے اگر آپ کچھ سبسڈی دیں گے، تو حکومت کی طرف سے ہماری community کے لئے ایک بہت بڑا gesture ہوگا۔ اور ان تمام چیزوں سے ہٹ کر آج ٹی ایس پرائم جو خاص طور پر ایک بالکل نئی اسکیم ہے، میرے خیال میں ابھی اس کے guidelines بھی frame ہوتا ہے، اس میں آپ نے پچیس کروڑ روپے دئے ہیں، اس کو بڑھا کر کم سے کم آپ پچاس کروڑ کیجئے ۔ یہ اسکیم پہلی بار شروع ہو رہی ہے۔ میں سمجھتا ہوں کہ یہ اسکیم آگے جا کر ایک بہت کامیاب اسکیم بنے گی۔ ہمارے پاس پڑھے لکھے نوجوان بہت سارے بے روزگار ہیں، آپ ان کو encourage کر سکتے ہیں، آپ business میں ان لوگوں کو آگے بڑھا سکتے ہیں ، کاروبار میں آگے بڑھا سکتے ہیں ۔ تو آپ نے اتنی اچھی اسکیم نکالی ہے ، میں سی ایم صاحب کو اس کام کے لئے بہت زیادہ appreciate کروں گا ۔ اور پھر اس سے ہٹ کر women welfare کے لئے ، child welfare کے لئے ، SC, ST and BC welfare, اگر ان تمام چیزوں کو آپ ملائیں تو پورا in total تلنگانہ آج پورے ہندوستان کے اندر ایک welfare State کے طور پر ابھر رہا ہے۔ میں سی ایم صاحب کو اس کے لئے بھی مبارکباد دیتا ہوں، اور ان تمام اسکیمس کے اندر میری پارٹی کی طرف سے پورا support کرتا ہوں ۔ We welcome all these schemes, and I thank you Hon'ble Chairman saheb جو آپ نے مجھے Welfare پر بات کرنا کا موقع دیا ۔ Thank you so much Sir.

**12.00 మ.** శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు : అధ్యక్షా, నిన్న శాసనసభలో ఎస్సీ డెవలప్‌మెంట్ ప్లాన్ బిల్లును ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రిగారికి, తెలంగాణలో ఉన్న దళిత కుటుంబాల అందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని నేను చూడలేదు. బహుశా ఇక్కడ ఉన్న చాలా మంది సభ్యులు కూడా చూసి ఉండకపోవచ్చు. కానీ ఆయన చేసిన పనులు, పడ్డ కష్టాల గురించి మనం చదవడం జరిగింది. ఆయన ఆలోచనా విధానం గురించి కూడా మనం వినడం జరిగింది. ఈనాడు అదే ఆలోచనా విధానంతో మరియు వారు కన్న కలలను

నిజం చేసే దిశలో ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారు ముందుకు వెళుతున్నారు. తెలంగాణలో ఉన్న అన్ని కులాలవారికి బడ్జెట్‌లో నిధులను పెద్ద ఎత్తున కేటాయించడం జరిగింది. ముఖ్యంగా ఎస్సీ కులాల అభివృద్ధి గురించి సుమారు రూ.14,375 కోట్లు, ఎస్టీలకు రూ.7,165 కోట్లు, బీసీలకు 5,070 కోట్లను బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. అదే విధంగా బీసీలలో కూడా ఎంబీసీ వర్గాలు ఉంటాయని ఇప్పటి వరకు తెలియదు. కానీ వారి సంక్షేమం కోసం సుమారు రూ.1,000కోట్లతోపాటు, ఒక కార్పోరేషన్‌ను కూడా ఏర్పాటు చేశారని తెలియజేస్తున్నాను. చరిత్రలో ఎక్కడా లేని విధంగా యాదవుల వర్గాల వారికి రూ.2,500 కోట్లు, బ్రాహ్మణులకు రూ.100 కోట్లను కేటాయించడం జరిగింది. మొత్తం బడ్జెట్‌ను పరిశీలిస్తే 50 శాతం నిధులను సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించడం జరిగిందని తెలియజేస్తున్నాను.

Education Development, Economic Development, Social Development, Institutional Development వంటి సంక్షేమ కార్యక్రమాల మీద దృష్టిపెట్టడం జరుగుతోంది. ప్రతి వ్యక్తి చదువుకోవాలని అప్పుడే భవిష్యత్‌లో అత్యున్నత దశని చేరుకుంటారని డా. బాబా సాహెబ్ అంబేద్కర్‌గారు ఆనాడు చెప్పడం జరిగింది. దానిని ఈనాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్, బాలికల కోసం ప్రత్యేకంగా పాఠశాలలను కొన్ని కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి, పిల్లలకు బంగారు భవిష్యత్ ఉండాలని అనేక సంక్షేమ కార్యక్రమాలను రూపొందించడం జరుగుతోంది. ఎస్సీ వర్గాలకు ముఖ్యంగా ల్యాండ్ పర్చేజ్ స్కీమ్, దళిత యువకులకు స్కిల్ డెవలప్‌మెంట్, కళ్యాణ లక్ష్మీ, విదేశాలకు వెళ్లి చదువుకోవడం కోసం ఆర్థిక సాయం, ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తోంది. గతంలో ఎస్సీ వర్గాల వారు ఎక్కువగా పెద్ద భూస్వాముల దగ్గర తరతరాలుగా పని చేస్తూ ఉండేవారు. ఈనాడు ల్యాండ్‌పర్చేజ్‌స్కీమ్ క్రింద దళితులకు 3 ఎకరాల భూమిని తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. అంతేకాకుండా ఆ భూమిలో బోరు బావులు, ఎరువులు, విత్తనాలు ఉచితంగా అందిస్తూ ఒక సంవత్సరం వరకు వ్యవసాయం చేయించే బాధ్యతను కూడా ప్రభుత్వం తీసుకోవడం జరుగుతోంది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన రెండు, మూడు సంవత్సరాలలోనే దాదాపు 9,664 ఎకరాల భూమిని రూ. 406 కోట్లతో కొనుగోలు చేసి, 3,671 దళిత కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది. దళితుల పట్ల కమిట్‌మెంట్, ఆలోచన విధానం, ఎటువంటి పథకాలను రూపొందిస్తే వారు ఉన్నత స్థితికి వస్తారనే దాని గురించి శాసనసభలో నిన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతుంటే నాకు కళ్లవెంట నీళ్లు వచ్చాయి. ఆయన ఎస్సీ ప్లాన్‌తో సంతృప్తిగా లేనని, అవసరమైతే ఇంకా రూ.2000 కోట్లు ఖర్చు అయినా పర్వాలేదు, దళితులకు భూమిని కొనుగోలు చేసి ఇవ్వాలని తెలియజేసారు. అన్ని పార్టీల సభ్యులను పిలిచి ఒక్క సంవత్సరం రాజకీయాలన్నీ ప్రక్కనబెట్టి దళితులకోసం కష్టపడాలని, రేపు తను ఉన్నా లేకున్నా, తమ పార్టీ ఉన్నా లేకున్నా దళితులకు అన్యాయం జరగవద్దని, అందరూ కష్టపడాలని చెప్పిన వ్యక్తి మన ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్‌రావుగారని తెలియజేస్తున్నాను. గతంలో ఎంతమంది ముఖ్యమంత్రులు ఈ కమిట్‌మెంట్‌తో పనిచేశారో ఒక్కసారి గుర్తుచేసుకోవలసిన అవసరం ఉంది. ఈనాడు దళితుల గురించి చట్టాన్ని తీసుకొస్తున్నారంటే ఆయన ప్రతి para చదివి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. గతంలో కూడా చట్టాలను తీసుకొచ్చారు కానీ, ఆ బాధ్యతలను అధికారులకు అప్పగించేవారు.

అదేవిధంగా 130 గురుకుల పాఠశాలలను ప్రారంభించి వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు చదువుకునే అవకాశాన్ని కల్పించారు. దళిత, పేద వర్గాలకు చెందిన పిల్లలు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుకొని పదవ తరగతి మరియు ఇతర తరగతులలో 93 శాతం ఫలితాలను సాధిస్తున్నారు. గత ప్రభుత్వాల కాలంలో కొన్ని పొరపాట్లు జరిగాయి కాబట్టి, అటువంటి పొరపాట్లను మన ప్రభుత్వం చేయకుండా, ప్రజలకు ప్రత్యక్షంగా ఆ ఫలాలు అందే విధంగా కొన్ని ఆలోచనలు చేయాలని కోరుతున్నాను. ఈ సబ్‌ప్లాన్‌లో 45 శాఖలకు కేటాయింపులు చేయడం జరుగుతోంది. కొన్ని శాఖల వారు డైరెక్టుగా లాభం పొందుతున్నారు, మరి కొన్ని శాఖలు ఇన్‌డైరెక్ట్‌గా లాభం పొందుతున్నారు. కాబట్టి ఆర్థికశాఖ మంత్రిగారు ఒక ఆలోచన చేసి ఎక్కడైతే ప్రజలు డైరెక్ట్‌గా బెనిఫిట్ పొందుతారో అక్కడ పెద్ద ఎత్తున కేటాయింపు చేస్తే బాగుంటుందని కోరుకుంటున్నాను. అదేవిధంగా రాబోవు రోజుల్లో కూడా ముఖ్యమంత్రిగారు ఈ విధంగానే అన్ని జాతులకు, కులాలకు అండగా ఉంటారని తెలియజేస్తూ లఘు చర్చలో మాట్లాడడానికి ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ సభావత్ రాములు నాయక్ (నామినేటెడ్) : అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల గురించి చర్చలో మాట్లాడానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి 2013వ సంవత్సరం వరకు బడ్జెట్ ప్రసంగం చదవాలంటే కేవలం అగ్రవర్ణాల వారే చదివేవారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత శాసనసభలో బీసీ వర్గానికి చెందిన ఆర్థిక

శాఖ మంత్రిగారు, అదే విధంగా శాసన పరిషత్తులో ఒక దళిత మంత్రి మూడు సార్లు బడ్జెట్‌పై ప్రసంగిస్తూ ఉంటే ఆనాడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ కన్న కలలు ఈనాడు ఈ ప్రభుత్వంలో నిజమయినాయి. ఆనాడు అంబేద్కర్ గారు బడుగు, బలహీన వర్గాల వారికి రాజ్యాధికారం రావాలని మరియు సామాన్య పౌరుడు ఆర్థికంగా పైకి ఎదిగిన నాడు మాత్రమే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వారి ఓట్లను ఉపయోగించుకున్నారు కానీ వారి అభివృద్ధి గురించి ఆలోచించలేదు. గత మూడు సంవత్సరాల బడ్జెట్‌లాగా, గత కాల బడ్జెట్లు కూడా ఉంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వర్గాలకు చెందిన వారు కూడా టాటా, బిర్లాల ఎత్తుకు ఎదిగే అవకాశం ఉండేది. గత ప్రభుత్వాలు మా ఓట్లు వేయించుకొని మమ్మల్ని మాత్రం బికారీ బిర్లాలుగా మార్చారు. 2019వ సంవత్సరం కల్లా మేము కూడా సూటు, బూటు వేసుకుంటామనే ఆశ ఈనాటి బడ్జెట్‌ను చూస్తే కలిగింది. ఈనాడు ఈ బడ్జెట్ చూసి మాకు ఎంతో ధైర్యం వచ్చింది. రూ.8,165 కోట్లను ఎస్టీలకు కేటాయించడం ఈ దేశ చరిత్రలో, 29 రాష్ట్రాలలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన ముఖ్యమంత్రిగారు వెల్ఫేర్ కార్యక్రమాలకు కేటాయించారని తెలియజేస్తున్నాను.

నిన్న శాసన సభలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ గురించి ముఖ్యమంత్రిగారు మాట్లాడుతుంటే చూశాను. ఆయనకి ఉన్న కమిట్‌మెంట్ గతంలో ఉన్న ముఖ్యమంత్రులకు ఉంటే ఒక దళిత వాడల్లో, మైనార్టీ వాడలల్లో ఉన్న వారు దారిద్ర్యరేఖ నుండి ఎప్పుడో బయటపడేవారు. 1956వ సంవత్సరం నుండి ఆంధ్ర, రాయలసీమలో ఎస్టీలు ఉన్నారు. 1976లో బంజారా, లంబాడీలు బీసీ(డీ)లో ఉన్నారు. ఆ రోజు గనుక ఎస్టీ రిజర్వేషన్ ఇచ్చి ఉంటే ఈనాడు IAS, IPS వంటి పెద్ద పెద్ద పదవులలో ఉండేవారం. ఆనాడు అధికారంలో ఉన్న పార్టీలు, ఈనాడు రిజర్వేషన్ల గురించి మాట్లాడుతున్నాయి. ప్రతి పది సంవత్సరాలకు ఒక్కసారి గనుక ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ పెరిగితే దాదాపు మూడు లక్షల ఉద్యోగాలు పోగొట్టుకునే పరిస్థితి ఉండేది కాదు.

12.20 మ. ఎస్టీలకు రిజర్వేషన్లు అమలుచేయవలసిన బాధ్యత ఆనాటి ప్రభుత్వాలపైన ఉంది. ముప్పై సంవత్సరాల నుండి ఎవరికీ రానటువంటి ఆలోచన ఈ రోజు మన ముఖ్యమంత్రిగారికి రావడం చాలా సంతోషకరం. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ కల్పించకపోతే వారి ఉసురు ముడుతుందని ఒక సభ్యుడు మాట్లాడడం చాలా విచారకరం. ఈ రోజు 12 శాతం రిజర్వేషన్ గురించి మన ముఖ్యమంత్రిగారు ఆలోచన చేయడం చాలా గొప్ప నిర్ణయం. గత ముప్పై ఏళ్ల నుండి రిజర్వేషన్ కనీసం ఒక్కొక్క శాతం పెరిగి ఉన్నట్లయితే, ఎస్సీలకు మూడు శాతం పెరిగి ఉన్నట్లయితే, ఎంతో అభివృద్ధి జరిగి ఉండేది. సమయాభావం వల్ల ఇంకా చాలా విషయాలు మాట్లాడలేకపోతున్నాను. నాకు ఈ అవకాశం కల్పించిన తమరికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి మరియు ఆర్థిక శాఖామాత్యులు శ్రీ ఈటల రాజేందర్‌గారికి మరియు నా సహచర సభ్యులందరికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: బలహీన వర్గాల సంక్షేమం పై జరిగిన లఘు చర్చకు సమాధానం ఇవ్వవలసిందిగా వెనుకబడిన తరగతుల శాఖా మాత్యులు శ్రీ జోగు రామన్నగారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పడానికి ముందు నేను ఒకటి, రెండు విషయాలు వారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ప్రభుత్వం కొత్త పథకాలను ప్రవేశపెడుతూ, అందుకు బడ్జెటును కూడా కేటాయించడం జరిగింది. బిసిలకు ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేసారు, చాలా సంతోషం. కాని ఆ పథకాల అమలు ఏప్రిల్ నుండి జరుగుతుంది. 2016-17 బడ్జెట్‌లో ఎంత ఖర్చు పెట్టారు, ఎంత డబ్బు మిగిలిపోయింది? సెకండ్ అండ్ థర్డ్ ఇన్‌స్టాల్‌మెంటు ఎప్పటివరకు వస్తుంది? ఏ,ఏ స్కీమ్‌కి ఎంత పెట్టారు?

اس کے اوپر روشنی ڈالے تو وہ اچھا رہے گا۔ مگر جو اسکیم شروع نہیں ہوئی، اس کے بارے میں بول رہے ہیں۔ Next Session میں اس کے اوپر بولو، روشنی ڈالنے دیجئے۔ ابھی تو میں اس کے اوپر بولنے کے لئے direction چاہ رہا ہوں۔

శ్రీ జోగు రామన్న : అధ్యక్షా, నిన్న మరియు ఈ రోజు జరిగిన లఘు చర్చలో పాల్గొన్న గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు, డి. రాజేశ్వర్ రావుగారు, ఎన్. రామచంద్రరావుగారు, ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్‌గారు, రాములు నాయక్‌గారు, ఎం.ఎస్. ప్రభాకర్‌రావు గారు, రిజ్వీ గారు, మరియు మిగతా సభ్యులు అనేకమంది మాట్లాడటం జరిగింది. గౌరవ ఎల్‌ఓపిగారు చెప్పినట్లు కేటాయించిన బడ్జెట్‌ని ఏ రకంగా ఖర్చు చేస్తున్నారనే విషయంలో, ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తూ, కేటాయించిన మొత్తాన్ని ఖర్చు చేయడం జరుగుతుందని తెలియజేసుకుంటున్నాను. గతంలో ఎన్నడూ లేని విధంగా మన ముఖ్యమంత్రిగారు బడుగు, బలహీన వర్గాల వారి కొరకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నది. రూ.1954 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలు ఉండగా, ఇప్పటివరకు రూ. 1579 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగింది. మిగిలిన మొత్తాన్ని ఈ బడ్జెట్‌లోనే విడుదల చేస్తామని తెలియజేస్తున్నాను.

లబ్ధిదారుల విషయానికి వస్తే, finacial and economic support క్రింద మొత్తం రూ.150 కోట్లకు గాను, ఇప్పటివరకు రూ.70 కోట్లను విడుదల చేయడం జరిగింది. ఈ రోజు ముఖ్య మంత్రి కెసిఆర్‌గారు అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నది. బి.సి.ల పిల్లల కొరకు పాఠ శాలలు మొత్తం 23 ఉండగా, అందులో 13 బాలురు, 10 బాలి కలకు ఉద్దేశింపబడి ఉన్నాయి. 16 రెసిడెన్షియల్ పాఠశాలలను జూని యర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. ఇప్పుడు కొత్తగా ప్రారంభించబోతున్న 119 గురుకుల పాఠశాలలకు గాను 56 బాలుర కొరకు, మరియు 63 బాలికల కొరకు ప్రారంభించబోతున్నాము. మొత్తం 28,560 విద్యార్థులకు దీని వలన ప్రయోజనం కలుగు తుందని అంచనా వేయడమైనది.

బిసిలకు గత ప్రభుత్వాలు ఏమి చేసాయనేది కాదు. ప్రజల్లో 90 శాతం ఎస్సీ, ఎస్టీ, బిసి,మైనారిటీలు ఉన్నారు కాబట్టి, వీరంద రినీ ఆర్థికంగా ముందుకు తీసుకుపోవాలనేదే ప్రభుత్వ లక్ష్యం. విద్య, వైద్య రంగాలలో వీరు అభివృద్ధి చెందాలని ప్రభుత్వం కోరుతున్నది. అలాగే కళ్యాణ లక్ష్మీకి ఇప్పటివరకు 58, 828 దరఖాస్తులు వస్తే, 25,689 మందికి రూ. 110 కోట్లు విడుదల చేయడం జరిగింది. బిసి స్టడీ సర్కిల్స్ కొరకు రూ.25 కోట్లను కేటాయించడం జరిగింది. ఇప్పటివరకు ఉన్న స్టడీ సర్కిల్స్ అద్దె భవనాల్లో నడుస్తుంటే, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిజామాబాద్, ఆదిలాబాద్, ఖమ్మం మరియు సంగారెడ్డి ఈ నాలుగు చోట్ల బిసి స్టడీ సర్కిల్స్ కొరకు కొత్త భవనాల నిర్మాణం చేపట్టడం జరిగిందని మనవి చేసు కుంటున్నాను. ఇప్పటివరకు 2,160 మందికి కోచింగ్ ఇవ్వడం జరి గింది. విద్యార్థులలో స్కిల్ డెవలప్‌మెంట్ కొరకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నదని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను. గతంలో స్టడీ సర్కిళ్లు నామమాత్రంగా ఉండేవి. ఉద్యో గాల నోటిఫికేషన్ పడినప్పుడే అవి పని చేసేవి. కాని ఈ ప్రభుత్వం విద్యార్థులకు పోలీస్ కానిస్టేబుల్, గ్రూప్-1,2 పోస్టులకు, బ్యాంకు పరీక్షలకు వారిని తయారు చేస్తున్నది. Unskilled వారికి కూడా అవసరమైన ట్రైనింగ్‌ను ఈ స్టడీ సర్కిల్స్‌లో ఏర్పాటు చేయడం జరు గుతున్నది. అదనంగా మరొక 500 మంది విద్యార్థులను ఎంపిక చేసి, వారిని ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు పంపడానికి కూడా నిర్ణయం తీసు కున్నామని తెలియజేస్తున్నాను. సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు మాట్లాడుతూ హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్యకు, ఇస్తున్న బియ్యా నికి పొంతన లేదని చెప్పారు. ఈ విషయంలో విచారణ జరిపి, రూల్స్‌ని అతిక్రమించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసు కుంటామని మనవి చేసుకుంటున్నాను.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్‌గారు మాట్లాడుతూ బ్యాంకు గ్యారంటీ లేకుండా లోన్లు ఇస్తే బాగుంటుందని సూచించారు. అందుకే ఈ రోజు ముఖ్యమంత్రిగారు అత్యంత వెనుకబడిన వర్గాల వారికొరకు రూ.1,000 కోట్లతో బడ్జెట్ పెట్టి, బ్యాంకులతో పని లేకుండా, వారికి లోన్లు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది. అదే విధంగా చేనేత రంగాన్ని ఆదుకోవాలని, చేనేత కార్మికుల ఆత్మహత్యలను నివారించా లని ఈ బడ్జెట్‌లో రూ.1,200 కోట్లు కేటాయించడం జరిగింది. అలాగే నాయి బ్రాహ్మణులు, రజకులకు రూ.500 కోట్లు కేటా యించడం జరిగింది. గత ప్రభుత్వాలు రూ.20,000, 30,000 సబ్సిడీ ఇవ్వడం వలన వారి జీవితాలలో ఎటువంటి మార్పు రాలేదని ముఖ్యమంత్రిగారు గుర్తించి, లక్షరూపాయల రుణానికి ఎనభై శాతం సబ్సిడీ, రెండు లక్షల రూపాయలకు డెబ్బై శాతం సబ్సిడీ, ఐదు లక్షల రుణానికి అరవై శాతం సబ్సిడీ అందజేస్తూ చర్యలు తీసుకో వడం జరిగింది.

అలాగే సుధాకర్ రెడ్డిగారు బిసి కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులకు అందుతున్న సహాయం గురించి కూడా అడిగారు. ఇప్పటివరకు 17,197 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుంటే, వారిలో నుండి 8,331 మందిని ఎంపిక చేసి, రూ.60.84 కోట్ల రుణం మంజూరు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. అలాగే బిసి ఫెడరేషన్లకు దరఖాస్తులు 3616 అందితే, వారికి మంజూరు చేసిన రుణాల విలు వ రూ.63 కోట్లు. దాని నుండి రూ. 17 కోట్లు ఇప్పటికి విడుదల చేయడం జరిగింది.

పరిశుభ్రత మరియు పిల్లల ఆరోగ్యం గురించి కూడా గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు హాస్టల్ భవనాల మైనర్ రిపేర్లకు గాను రూ.1.35 కోట్లను విడుదల చేయడం జరిగింది. తాగునీరు, టాయిలెట్స్, వైట్ వాషింగ్ వంటి పనులు చేపట్టడం జరుగుతున్నది. ఆరోగ్య విషయంలో కూడా ఈ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది. పిహెచ్‌సిలలో ప్రతి 15 రోజులకి ఒకసారి హెల్త్ చెకప్‌లు నిర్వహిస్తున్నాము. ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ గారు శెట్టి బలిజ కులాన్ని బిసిల జాబితానుండి తొలగించడం గురించి చెప్పారు. అది బిసి కమీషన్ పరిధిలోకి వచ్చే అంశం కాబట్టి, వారి దృష్టికి ఆ విషయాన్ని తీసుకువచ్చి, వారి రిపోర్టు ప్రకారంగా చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

ఈ రోజు ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలతో పాటు, బిసి విద్యార్థులు కూడా ఉన్నత విద్యను, విదేశీ విద్యను అభ్యసించడం కొరకు, దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణ ప్రభుత్వం వారికి అవకాశం కల్పించడం జరిగింది. మొత్తం 393 మంది

దరఖాస్తులు పెట్టుకొగా, ఇప్పటికి 136 మందిని ఎంపిక చేయడం జరిగింది. మొత్తం 200 మందికి ప్రభుత్వం విదేశీ విద్యకు అవకాశం కల్పించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని మనవి చేసుకుంటు న్నాను. విద్యగాని, వైద్యం గాని, బడ్జెట్‌తో పని లేకుండా, ఎంత ఖర్చయినా సరే, బిసిల సంక్షేమమే మనకు ప్రధానం, ఎన్ని డబ్బు లైనా ఖర్చుచేసి, వారిని ఆదుకోవాలని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది.

అలాగే కళ్యాణ లక్ష్మీ పథకం గురించి ఎవరూ రూ.51,000 ఇవ్వ మని కోరలేదు. అయినప్పటికీ అంత పెద్ద మొత్తాన్ని ఆడపిల్ల పెళ్లి ఖర్చులకు ఇవ్వడమే కాదు, ఈ ఆర్థిక సంవత్సరం నుండి ఆ మొత్తాన్ని రూ.75,116కి పెంచడం కూడా జరిగింది. ఆడపిల్ల పుడితే ఎవరూ భయపడనవసరం లేదని చెప్పి, ఆ కుటుంబాలకు ఒక పెద్దన్నగా, ఒక పెద్ద కొడుకుగా వారికి అండగా నిలబడ్డారు మన ముఖ్యమంత్రిగారు.

రెసిడెన్షియల్ పాఠశాలల విషయానికి వస్తే పదవ తరగతిలో గత సంవత్సరం 96 శాతం ఉత్తీర్ణతను సాధించాయి. డైట్ చార్జీల విష యంలో కూడా నిన్న ముఖ్యమంత్రిగారు సబ్-కమిటీ నివేదిక వచ్చిన తరువాత వాటిని పెంచడం జరుగుతుందని స్పష్టం చేయడం జరి గింది. బిసిల అభివృద్ధి కొరకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని మనవి చేసుకుంటున్నాను.

దేశంలో ఉన్నటువంటి బిసిల బడ్జెటు గత సంవత్సరం రూ.1237 కోట్లు కాగా, ఈ సంవత్సరం రూ.1,250 కోట్లు. కాని మన రాష్ట్రంలో రూ.5,070 కోట్లను బడ్జెటులో పెట్టిన ఘనత మనకే దక్కుతుందని మనవి చేసుకుంటున్నాను. నిన్న బిసి కమీషన్‌కి రాజ్యాంగబద్ధతను కల్పించే అంశాన్ని కూడా ముఖ్యమంత్రిగారు చర్చించడం జరిగింది. రాబోయే రోజుల్లో ఆ విషయం పైన కూడా తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మనవి చేసుకుంటున్నాను.

అధ్యక్షా, పెద్దలు రామచంద్రరావుగారు భూపాలపల్లి కలెక్టర్ విషయం గురించి మాట్లాడారు. అది అటవీ శాఖ అంశం కాబట్టి, వైల్డ్ లైఫ్ పరిధిలోకి వస్తుంది కాబట్టి ఆ నిబంధనల ప్రకారం కలెక్టర్‌పై చర్యలు తీసుకోవలసిందిగా నేను ఈ సభకు రాకముందే మా శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎందుకంటే వారు ఒక కలెక్టర్‌గా ఆ విధంగా మాట్లాడకూడదు. వన్య ప్రాణుల చట్టంలోని నిబంధనల ప్రకారంగా, విచారణ జరిపించి, తగు చర్యలు తీసుకుంటా మని గౌరవ సభ్యులకు మనవి చేసుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ఎస్టీ వెల్ఫేర్ గురించి సమాధానం ఇవ్వవలసిందిగా శ్రీ చందూలాల్‌గారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. చందూలాల్ : అధ్యక్షా, గిరిజన శాఖపై మాట్లాడే అవ కాశం కల్పించినందుకు మొదటగా మీకు నా ధన్యవాదాలు తెల్పు కుంటున్నాను. గిరిజన శాఖలో మొత్తం 170 ప్రి-మెట్రిక్ వసతి గృ హాలు ఉన్నాయి. 302 ఆశ్రమ పాఠశాలలు, 145 రెసిడెన్షియల్ పాఠ శాలలు, 112 పోస్ట్‌మెట్రిక్ వసతి గృహాలు ఉన్నాయి. 1406 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు కాకుండా, 64 బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో గిరిజన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. గిరిజన విద్యకొరకు ఎక్కువగా బడ్జెటును కేటాయించడం జరుగుతున్నది. నలభై శాతం బడ్జెటును విద్య కొరకు కేటాయించడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను. గత సంవత్సరం పదవ తరగతి ఉత్తీర్ణత 81.99 శాతం. వసతి గృహాల డైట్ చార్జీలు ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు నెలకు రూ.750. 8వ తరగతి నుండి పదవ తర గతికి నెలకురూ.850 ఇవ్వడం జరుగుతుంది. వసతి గృహాలలో సన్న బియ్యంతో అన్నం పెట్టడం జరుగుతున్నది. 2016-17 సంవత్స రంలో వసతి గృహాలకు బంకర్ బెడ్లు, అల్మైరాలు, రీడింగ్ లైట్లను సమ కూర్చడం జరిగింది. గిరిజన విద్యాసంస్థల కొరకు రూ.23 కోట్లు ఖర్చు చేసి, టివి పరికరాలు అందించబడినాయి. వసతి గృహాల రిపేర్లకు రూ.30.71 కోట్లను కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం ఫీజు రీయింబర్స్‌మెంటు కొరకు రూ. 180 కోట్లు ఖర్చు చేయడం జరి గింది. ఆర్‌టిఎఫ్ మరియు ఎంటిఎఫ్ క్రింద మొత్తం 1,44,754 మంది దరఖాస్తు చేయగా, అందులో నుండి 1,30,523 మందికి ఉపకార వేతనాలు మంజూరు చేయడం జరిగింది. ఇందుకు గాను ఖర్చు రూ.228 కోట్లు అయినది. మిగిలిన దరఖాస్తులు వివిధ స్థాయి లలో పెండింగ్‌లో ఉన్నాయి. వాటికి కూడా త్వరలోనే మంజూరు ఇవ్వడం జరుగుతుంది. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌నందు ఆరువేల మంది విద్యార్థులకు విద్యను నేర్చుకునే అవకాశం కల్పించాము. ఈ విద్యార్థులకు చెల్లించే ఉపకార వేతనాలను రూ.20,000 నుండి రూ.30,000కు పెంచడం జరిగింది. హైదరాబాద్ పబ్లిక్ పాఠశాలలో ప్రవేశం పొందిన విద్యార్థుల పైన ఒకటవ తరగతి నుండి పదవ తర గతి వరకు రూ.91,654 నుండి రూ.1,30,914 ఖర్చు చేయడం జరిగింది.

అంబేద్కర్ ఓవర్సీస్ పథకం క్రింద ఇప్పటివరకు 96 మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఇటీవల ఈ మొత్తాన్ని రూ.10 లక్షల నుండి రూ.20 లక్షలకు పెంచడం జరి గింది. ట్రైకార్ క్రింద ఆర్థిక సహాయం 2014-15 సంవత్సరంలో

3958 మంది లబ్ధిదారులకు రూ.22.10 కోట్ల సబ్సిడీని, 2015-16 సంవత్సరంలో 12,010 మంది లబ్ధిదారులకు రూ.71.00 కోట్లు మరియు 2016-17వ సంవత్సరంలో 6432 మంది లబ్ధిదారులకు రూ. 56.80 కోట్ల సబ్సిడీని ఇవ్వడం జరిగింది. ట్రైకార్‌కి సంబంధించి, కొంతమందిలో ఉన్న వెనుకబాటుతనాన్ని గుర్తించి, దీనికి కారణం లబ్ధిదారుల ఎంపికలో ఆలస్యం కావడమేనని గుర్తించడం జరిగింది.
12.40 మ. దీన్ని సరిదిద్దడానికి ప్రయత్నం చేస్తున్నాం. గౌరవ ముఖ్యమంత్రిగారు దయతో సబ్సిడీని బాగా పెంచారు. రూ.1లక్ష వరకు 80శాతం సబ్సిడీని, రూ.2లక్షల వరకు 70శాతం సబ్సిడీని, రూ.2లక్షల నుంచి రూ.10లక్షల వరకు 60శాతం సబ్సిడీని .. రూ.5లక్షలు మించకుండా చేయడం జరిగింది. గత సంవత్సరం 51 నూతన గురుకుల పాఠశాలలను స్థాపించాం. వాటికి ఈ సంవత్సరం రూ.245కోట్లు భవనాలు నిర్మించడానికి నిధులు కేటాయించాం. త్వరలోనే మంచి టీచర్స్‌ని నియామకం చేయడం జరుగుతుంది.

గౌరవ పెద్దలు పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు, రామచంద్రరావు గారు, రాజేశ్వరరావు గారు, రాములు నాయక్ గారు, ప్రభాకర్ రావు గారు, గంగాధర్ గౌడు గారు, ఇతర పెద్దలందరూ మాట్లాడడం జరిగింది. గిరిజన యువతీ యువకులకు స్వయం ఉపాధి, ప్రైవేటు సంస్థలలో ఉద్యోగాలు పొందడానికి దేశంలోనే మంచి శిక్షణా సంస్థలుగా 18 యువజన కేంద్రాలను తీర్చిదిద్దడం జరిగింది. తెలంగాణ వచ్చిన తర్వాత ఇప్పటి వరకు 12848 మందికి శిక్షణ ఇవ్వగా, 6706 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. ఇంత వరకు కళ్యాణ లక్ష్మి ద్వారా 14718 మందికి రూ.75కోట్లు ఖర్చు చేశాం. దీన్ని ఇటీవల గౌరవ ముఖ్యమంత్రిగారు రూ.51వేల నుంచి రూ.75116లకు పెంచారు. అందుకు వారికి అణగారిన వర్గాల వాళ్లం రుణపడి ఉంటాం. వర్కింగ్ ఉమెన్, మెన్ కొరకు రూ.27.50కోట్లతో పది వసతి గృహాలను నిర్మిస్తున్నాం. రూ.26.40కోట్లతో 24 గిరిజన భవనాలను నిర్మిస్తున్నాం. హైదరాబాదులో బంజారాభవన్, ఆదివాసీ భవన్ నిర్మాణం కోసం రూ.40కోట్లు కేటాయించాం. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి ఇప్పటి వరకున్న పెండింగ్ సబ్సిడీ క్రింద రూ.106.59కోట్లు బడ్జెట్‌లో కేటాయించాం. గౌరవ సియం గారి పేరిట రూ.50కోట్లతో ఎస్టీ యువతలో ఇన్నోవేషన్ పెంచడానికి కొత్త పథకాన్ని ప్రవేశపెట్టాం.

200 కన్నా ఎక్కువ జనాభా కలిగిన తండాలు, గూడేంలకు పక్కా రహదారుల నిర్మాణం చేయడానికి రూ.503.14కోట్లు 2017-18 బడ్జెటులోనే కేటాయించాం. అదే విధంగా 52 పోస్టు మెట్రిక్ వసతి గృహాలను నిర్మించడానికి రూ.92.95కోట్లు కేటాయించాం. గిరిజన స్టడీ సర్కిల్స్‌తోబాటు ప్రైవేటు స్టడీ సర్కిల్స్‌తో కూడా 100 మందికి శిక్షణ ఇవ్వడానికి రూ.1.0 కోటి కేటాయించాం. నిన్న చేసుకున్న ఎస్సీ, ఎస్టీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ చట్టం ద్వారా ఇంకా ఈ వర్గాలు అభివృద్ధి చెందే అవకాశం వస్తుందని తెలియజేస్తున్నాను. ఈ విషయాలన్నీ తెలియజేయడానికి నేను సంతోషిస్తున్నాను. జైహింద్, జై తెలంగాణ !

మిస్టర్ ఛైర్మన్: మైనారిటీ వెల్ఫేర్ అంశంపై రిప్లై ఇవ్వవలసిందిగా గౌరవ ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ గారిని కోరుతున్నాను.

جناب محمد محمود علی (Janab Md.Mahamood Ali): چیرمین صاحب! اقلیتی بہبود پر کئی ممبران نے بات کی، خاص طور سے پونگولیٹی سدھاکر ریڈی صاحب، ڈی راجیشور راؤ صاحب، رام چندر راؤ صاحب، گنگادھر گوڑ صاحب، الطاف حیدر رضوی صاحب، ایم ایس پربھاکر صاحب اور راملو نائک صاحب۔ چیرمین صاحب، سدھاکر صاحب نے loan scheme کے بارے میں بات کی۔ سی ایم صاحب نے پہلے جو 50% subsidy loan کا تھا، اسے بڑھا کر اقلیتوں کے لئے 80% کر دیا، کیونکہ اقلیتیں بہت پچھڑے ہوئے ہیں۔ آج تلنگانہ بننے کے بعد اگر سب سے زیادہ welfare schemes آ رہی ہیں تو ہماری ریاست میں ہیں۔ ساری ہندوستان کے جتنے بہار کے ہو، یوپی کے ہو، یہاں تک کہ کشمیر کے کونسل کے چیرمین نے بھی آ کر جب ہمارے welfare schemes کو دیکھا تو انہوں نے بہت تعریف کی کہ پورے ہندوستان میں ہمارے کئی اسکیمز اسکیمس مانگ رہے ہیں۔ loan subsidy scheme میں ہمارے سی ایم صاحب نے 150 کروڑ روپے منظور کئے تھے، لیکن اس میں 65 کروڑ 66 کروڑ روپے خرچ کئے گئے، اور اس سال بھی 150 کروڑ روپے رکھے گئے۔ ہمارے ایل او پی لیڈر صاحب نے کہا کہ آنے والا وقت بتائے گا، گزر رہا وقت بتائے ضرور، میں گزر رہا ہی بتا رہا ہوں۔ ہم نے اس سال 65 کروڑ روپے release کیا۔ اقلیتوں کو بینک سے لون نہیں مل رہا ہے۔ بینک والے 20% subsidy loan بھی نہیں دے رہے ہیں۔ تو اس لئے سی ایم صاحب اس میں 100% loan دینے کی بات کر رہے ہیں تاکہ غریب اقلیتیں بینک کے چکروں سے بچ جائیں۔ اسی طرح بہت سے اسکیمس لائے گئے۔ اور اوقافی جائیدادوں کے بارے میں بھی ایک سوال آیا ہے۔ اس سے پہلے وقف بورڈ نہیں تھا، اب بورڈ کی تشکیل دی جا چکی ہے۔ آئندہ بہت اچھے طریقے سے وقف بورڈ کے ذریعہ اوقافی جائیدادوں کو بچانے کیلئے سی ای او کو بھی اچھے اختیارات دئے جا رہے ہیں۔ اور ہم ہمیشہ اوقافی جائیدادوں کو بچانے کے لئے، ہمارے سی ایم صاحب Telangana movement کے زمانے میں بیگم پیٹ کی مسجد کے پاس جا کر خود ہمارے ساتھ دھرنا دیا تھا۔ چونکہ ہمارے بزرگوں نے یہ زمین وقف کی تھی، یہ اللہ کی امانت ہے، اس کو بچانے کے لئے پوری حکمت عملی سے کام کیا جائے گا۔ حکومت کی جانب سے جتنی بھی اسکیموں کا اعلان کیا گیا، خاص کر Pre Matric Scholarship, Post Matric Scholarship, اور جتنے minorities کے residential schools ہیں، کبھی بھی اقلیتیں residential schools میں تعلیم حاصل نہیں کئے۔ محترم سی ایم صاحب نے پچھلے سال 71 residential schools شروع کئے تھے، اور اس سال 130 schools شروع کر رہے ہیں۔ اس کے لئے پچھلے سال 175 کروڑ خرچ ہوا تھا، اور اس مرتبہ کے بجٹ میں 425 کروڑ روپے رکھے گئے ہیں تاکہ آئندہ بچوں کو اچھے اسکولس میں داخلہ دلوایا جائے اور اچھے سے اچھی تعلیم دی جائے۔ اسی طرح Post Matric Scholarship کے لئے 42 crore rupees خرچ کئے گئے تھے، اس سال اس میں 40 crore rupees sanction کئے گئے، اور fees reimbursement میں بھی tuition fees کے لئے 207 کروڑ روپے sanction کئے گئے تھے۔ Scholarship کے لئے 42 کروڑ روپے خرچ ہوا۔ دعوت افطار کے لئے 30 کروڑ۔ شادی مبارک یہ بھی ایک بہت ہی اہم اسکیم ہے، سی ایم صاحب نے 51,000 سے 75,116 روپے کئے ہیں۔ اس میں 118 کروڑ روپے

sanction کئے گئے تھوڑا سا balance ہے، وہ بھی پورا کیا جائے گا۔ Subsidy loan scheme کے لئے 69 کروڑ روپے۔ اس حکومت کی جانب سے اس وقت جتنا ہو سکے، اقلیتوں کی ترقی کے لئے خرچ کیا جا رہا ہے جو کہیں بھی نہیں کیا گیا۔ اس مرتبہ 630 کروڑ کا خرچ ہو چکا ہے۔ اور جو تھوڑا balance amount ہے، دو چار دن میں declare کرتے ہوئے جو balances ہیں، انہیں clear کیا جا رہا ہے۔ ہماری ریاست تلنگانہ بننے کے بعد، خاص طور سے ہمارے رام چندر صاحب نے IAS/IPS کی بات کی، ہمارے ریاست پہلی ریاست ہے جہاں اقلیتوں کو اس کی کوچنگ دی جا رہی ہے کیونکہ اقلیتیں بہت پچھڑے ہوئے ہیں۔ محترم سی ایم صاحب نے سو لڑکوں اور سو لڑکیوں کو select کیا۔ باضابطہ ان بچوں کا exam لے کر اچھے top class کے بچوں کو حکومت کی طرف سے مکمل فیس دی جا رہی ہے، اور اس کے علاوہ اضلاع سے جو بچے آتے ہیں، ان میں سے ہر بچہ کو ماہانہ پانچ ہزار دئے جا رہے ہیں۔ بہت سے اسکیمس جو ہماری ریاست تلنگانہ میں implement ہو رہی ہیں، اگر دیکھا جائے تو یہ جو اقلیتوں کا بجٹ ہے، چالیس سال کانگریس نے حکومت کی اور دس سال تک ٹی ڈی پی نے حکومت کی، 95-1994 میں صرف ایک کروڑ بیس لاکھ روپے پہلا بجٹ تھا۔ آج 1200% اضافہ ہوا۔ آج 1249 کروڑ کا بجٹ رکھا گیا، اور یہ بہت اچھا بجٹ ہے۔ اس میں برابر ہر سال سی ایم صاحب توجہ دیتے ہوئے اسکیمس کو implement کرنے کی پوری کوشش کر رہے ہیں، اور بہت سی اسکیمس implement ہوتے ہوئے اقلیتوں کے لئے کسی بھی حکومت نے کچھ نہیں کیا تھا، جتنا بھی کیا گیا تھا، سی ایم صاحب اس کو اور زیادہ develop کرنا چاہتے ہیں۔ آج ہر جگہ جہاں پر اقلیتیں رہتے ہیں، ان سے اگر بات کی جائے تو ہر اسکیم کے بارے میں کبھی بھی مسلمان یہی سوچتے تھے کہ ہمارے بچے پڑھیں گے۔ دیکھئے دو چیزوں سے ہر قوم پیچھے ہوتی ہے۔ آج minority community ایس سیز اور ایس ٹیز سے بھی زیادہ پچھڑی ہوئی ہے۔ سچر کمیٹی کی رپورٹ ہے۔ جس قوم سے تعلیم اور زبان کھینچ لی جاتی ہے، وہ قوم بہت پیچھے ہو جاتی ہے۔ ہمارے محترم سی ایم صاحب تلنگانہ بننے کے بعد خاص طور سے اقلیتوں کے لئے residential schools کھولتے ہوئے اقلیتوں کو اچھی سے اچھی تعلیم دینا چاہتے ہیں۔ پچھلے سال 14,000 سے زیادہ بچے داخلہ لے چکے ہیں، اور اس سال میں سمجھتا ہوں کہ 40,000 سے زیادہ بچوں کو داخلہ دیا جائے گا۔ اس طرح سی ایم صاحب کا target ہے کہ ایک لاکھ اقلیتی طلباء اسکولس میں اچھی تعلیم حاصل کریں۔ ابھی تو پانچویں جماعت میں داخلہ دیا گیا، وہ چھٹی جماعت میں جائیں، 7th-12th تک اچھی سے اچھی تعلیم حاصل کریں، سی ایم صاحب اقلیتوں کو اچھی طرح develop کرنا چاہتے ہیں۔ کئی اسکیمس ایسی ہیں جن سے اقلیتوں کو راست فائدہ ہو سکتا ہے۔ اس سے پہلے کبھی بھی ٹی ایس پرائم اسکیم نہیں لائی گئی تھی۔ اس سے چھوٹے لوگوں کو کام کرنے کا، کارخانے لگانے کا بڑا subsidy loan رکھا گیا ہے۔ اس کے لئے پہلی مرتبہ 25 کروڑ روپے sanction کئے گئے۔ اس سے پہلے کبھی بھی ایسا نہیں ہوا تھا، اور 16-2015 میں تقریباً 90,000 بچوں کو جیسا کہ ہمارے الطاف حیدر رضوی صاحب نے بھی ایک بات بتائی کہ Pre Matric Scholarship مرکزی حکومت سے آتی ہے۔ مگر پورے بچوں کو نہیں آتی۔ تلنگانہ بننے کے بعد میں خود بھی دو تین بار جا کر ہمارے اقلیتی بہبود منسٹر صاحب سے ملا کہ ہمارے جتنے بچے پڑھتے ہیں، اگر ان پورے بچوں کو نہیں دیں گے تو کچھ بچے محروم ہوں گے تو ان کے ماں باپ کو تکلیف ہوگی۔ اس لئے جب محترم سی ایم صاحب کو جب معلوم ہوا تو انہوں نے جو Pre Matric Scholarship مرکزی حکومت سے آتی، باقی بچوں کو محترم سی ایم صاحب نے اس سال بھی بجٹ میں 25 کروڑ sanction کئے، ان لوگوں کو پوری Pre Matric Scholarship دی جائے گی۔ اسی طرح Overseas scholarship، یہ اسکیم پورے ہندوستان میں کہیں بھی نہیں ہے۔ ہماری ریاست No.1 ریاست ہے۔ غریب لوگ اپنے talented بچوں کو تعلیم دلوانے کے لئے ان کے ماں باپ یہ چاہتے ہیں کہ ان کے بچے باہر جا کر امریکہ، آسٹریلیا اور لندن میں جا کر پڑھیں۔ اس سے پہلے ان لوگوں کو باہر بھیجنے میں بڑی تکلیف ہوتی تھی۔ سی ایم صاحب نے دیکھا کہ ہماری ریاست کے جو بچے talented ہیں، اگر وہ ایک بار اعلیٰ تعلیم حاصل کر لیں گے تو اپنے پورے خاندان کی کفالت کر سکتے ہیں۔ اس کے لئے سی ایم صاحب نے دو سال پہلے ہر بچہ کے لئے دس لاکھ روپے اور جانے کا ٹکٹ جاری کیا تھا۔ اس مرتبہ سی ایم صاحب نے ہر بچہ کو بیس لاکھ روپے دینے کے لئے بجٹ میں 40 کروڑ روپے sanction کئے۔ یہ اسکیم بھی ہماری ریاست میں پہلی مرتبہ رائج کی گئی۔ اس اسکیم کے تحت اب تک تین batches تیار ہوئے۔ ہمارے ایل او پی لیڈر صاحب نے بھی بتایا کہ instalment نہیں ملا۔ پہلے batch میں 236 بچے گئے تھے جن کو پورے دو instalments مل چکے۔ پھر 2016 میں 237 بچے گئے تھے، ان کو ایک instalment ملا اور دوسرا instalment اب مل جائے گا۔ تیسرے batch میں فبروری 2017 کے ان بچوں کو جو بیس لاکھ روپے مل رہے ہیں، اس میں 132 بچوں کا selection ہوا۔ اسی طرح رمضان میں دعوت افطار کا اہتمام کیا جا رہا ہے۔ ہم چاہتے ہیں کہ گنگا جمنی تہذیب جو سابقہ میں ہماری ریاست میں تھی، کچھ Andhra rulers آنے کی وجہ سے وہ گنگا جمنی تہذیب کچھ متاثر ہوئی کیونکہ وہ لوگ اردو زبان نہیں جانتے تھے، Muslim culture نہیں جانتے تھے۔ محترم سی ایم صاحب نے خاص طور سے چاہے رمضان کی دعوت ہو، یا کرسمس کی ہو، 200 مساجد میں دو لاکھ کپڑے تقسیم کروائے، اور کرسچن لوگوں کو بھی چرچوں کے تحت مدد کی جا رہی ہے، اور باضابطہ نظام کالج میں دعوت افطار بھی کی جاتی ہے اور کرسمس کا پروگرام بھی منایا جاتا ہے، کیونکہ ہماری ریاست میں اس گنگا جمنی تہذیب کو بڑھاوا دینا ہے۔ اس کے لئے سی ایم صاحب نے تیس کروڑ روپے sanction کیا، اور پچھلے سال بھی بہت اچھا کام ہوا تھا۔ Telangana Minorities Study Circle کے لئے سات کروڑ روپے sanction کئے۔ اور وقف بورڈ کے لئے 16 کروڑ روپے sanction ہوئے، مگر ہمارے پاس 600 کروڑ کے علاوہ 300-200 کروڑ کے بلس فینانس میں داخل کئے گئے ہیں، دو چار دن میں یہ release ہونے کے بعد وہ رقم برابر طریقہ سے استعمال کی جائے گی۔ مسجدوں کے لئے ہر رمضان میں پانچ کروڑ روپے دیتے تھے، وہ کلکٹرس کے ذریعہ مساجد کے repairs کے لئے پہنچتے تھے، اس سے پہلے کا بجٹ تقریباً 90% تک پہنچ چکا ہے۔ اگر اس میں کمی رہی تو ہم انکوائری کرتے ہوئے جہاں بھی مسجدوں کو نہیں پہنچا، وہاں ضرور پہنچایا جائے گا۔ Telangana Islamic Convention Center، یہ صرف دہلی میں ہے، ہندوستان میں کہیں اور نہیں ہے۔ ہمارے سی ایم صاحب کے سامنے جب بات آئی۔ اسلام کے بارے میں غلط غلط propaganda چلتا رہتا ہے۔ اس کے ذریعہ لوگوں کو بتایا جائے گا کہ مذہب اسلام کیا ہے،

Islamic culture کیا ہے، اس کے لئے سی ایم صاحب نے بجٹ میں اس سال چالیس کروڑ روپے sanction کئے اور اس کے لئے چھ ایکڑ زمین کی بھی منظوری دی۔ نامپلی، حیدرآباد میں انیس الغرباء نامی ایک یتیم خانہ ہے، وہاں یتیم و یسیر بچے جن کے ماں باپ نہیں ہیں، وہ وہاں پڑھتے ہیں۔ یہ تقریباً 90 سال پرانا ادارہ ہے۔ رمضان میں سی ایم صاحب خود وہاں جا کر بچوں کو کپڑے دئے تھے۔ اس کے لئے سی ایم صاحب نے بیس کروڑ روپے اور نامپلی میں چار ہزار گز زمین انیس الغرباء کے لئے دی ہے۔ انیس الغرباء میں پہلے جو بچے پڑھتے تھے، جس طرح پولٹری فارم میں مرغیاں رہتی ہیں، اسی طرح رہا کرتے تھے۔ Road widening میں اس ادارہ کی زمین چلے جانے کے باوجود سی ایم صاحب نے اس ادارہ کو دوسری جگہ منتقل نہیں کیا، اس کے بازو جہاں ایک لاکھ روپے گز کی زمین ہے، سی ایم صاحب نے چار ہزار گز زمین اس کے لئے sanction کیا۔ سی ایم صاحب یہی چاہتے ہیں کہ جہاں پر غریب بچے رہتے ہے، جہاں یتیم و یسیر بچے رہتے ہیں، ان کی بھی زندگی اچھی گزرے۔ اس ادارہ میں اس سے پہلے جب بچی جوان ہوتی تھی، اس کو اس ادارہ سے نکال دیا جاتا تھا۔ آپ بتائیے جس کے ماں باپ نہیں ہیں، جو یتیم بچی ہے، جسے وہاں شریک کروایا گیا، اس کا مقصد یہ ہوتا تھا کہ ہماری بچی وہاں پر پڑھ کر آگے بڑھ سکے۔ سی ایم صاحب نے اعلان کیا کہ ان بچوں کو اعلی سے اعلی تعلیم دیں گے اور ان کی شادی بھی تلنگانہ حکومت کرے گی، حکومت چونکہ شادی مبارک اسکیم کے تحت 75,116 روپے دے رہی ہے، ان یتیم بچیوں کی شادی بھی کروائیں گے اور انہیں اعلی سے اعلی تعلیم دے کر انہیں اپنے پاؤں پر کھڑا کرنے کی کوشش کر رہے ہیں۔ اسی طرح اردو زبان کی ترقی کے لئے 23 کروڑ روپے دئے گئے ہیں۔ سی ایم صاحب نے کچھ دن پہلے آرڈر نکالا کہ ہمارے سب 31 اضلاع میں اردو کو دوسری سرکاری زبان کے طور پر استعمال کیا جائے گا اور ان کی ترقی کی جائے گی۔ آج ہمارے کونسل میں چالیس ممبر ہیں، پورے کے پورے اردو جانتے ہیں۔ ہمارے اسمبلی میں پورے 119 ممبر اردو جانتے ہیں۔ ہمارے سی ایم صاحب خود اردو میں کئی بات address کرتے ہیں اور اردو کے اچھے اچھے اشعار کہتے ہیں۔ وہی ہمارے پڑوس میں آندھرا اسمبلی اور آندھرا کونسل ہے، وہاں ایک منٹ کے لئے بھی اردو میں بات نہیں ہوئی۔ اردو زبان کو کافی نقصان پہنچا، مگر آگے اردو زبان بہت ترقی کرے گی۔ یہ ہمارے وراثت کی زبان ہے، اسے ہم بچانے کی پوری کوشش کریں گے۔ مجھے جو وقت دیا گیا، اس کے لئے میں شکریہ ادا کرتا ہوں۔

మిస్టర్ ఛైర్మన్: ఎస్సీ వెల్ఫేర్ అంశంపై రిప్లై ఇవ్వవలసిందిగా గౌరవ మంత్రివర్యులు శ్రీ జగదీష్‌రెడ్డిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీష్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు సర్వశ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, రాజేశ్వరరావు, రామచంద్రరావు, ప్రభాకర్ రావు, రజ్వీ, గంగాధర్ గౌడ్, రాములు నాయక్ గార్లు చర్చలో పాల్గొని సూచనలు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఎస్సీ డెవలప్‌మెంటుకి సంబంధించి తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బ్రహ్మాండమైన పురోగతిని మనం చూస్తున్నాం. ఆ వర్గ ప్రజలు కూడా ఆ పథకాలను అనుభవిస్తున్నారు. గతంలో జరగలేదనడానికి వీలు లేదు, జరిగింది, స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఏవో కొన్ని కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయి. గౌరవ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగ స్ఫూర్తితో, ఏవైతే కొన్ని వర్గాలు ప్రత్యేకమైన ఇబ్బందుల్లో ఉన్నాయో, దురదృష్టవశాత్తు ఈ సామాజిక అంతరాలతో విడిపోయి నష్టం జరిగిందో, ఆ అంతరాలను పూడ్చడం కోసం జరుగుతున్న ప్రయత్నాలలో భాగంగా, వివిధ ప్రభుత్వాలు వివిధ కార్యక్రమాలు చేపట్టినప్పటికీ కూడా, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో వాటిని వేగవంతం చేస్తోంది. ఒక బ్రహ్మాండమైన మార్పు తీసుకురావాలని, వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని, ముఖ్యమంత్రిగారు ఒక ముందు చూపుతో, నిన్న సాయంత్రం మన శాసనసభలో, తెలంగాణ రాష్ట్రదళిత, గిరిజన సోదరులకే కాకుండా భారతదేశంలోని దళిత గిరిజన సోదరులందరికీ కూడా ఒక గొప్ప ముందడుగు పడే పద్ధతిలో నిన్న షెడ్యూల్డ్ క్యాస్ట్స్ అండ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ఈసందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

జరుగుతున్న కార్యక్రమాలను ఇంకా వేగవంతం చేయడం కోసం, పూర్తి స్థాయిలో చట్ట భద్రత కల్పిస్తూ, ఏవైతే ప్రత్యేక నిధులు ఆయా వర్గాలకు అందాలో, ఆ నిధులను అందించే విషయంలో ఏ ప్రభుత్వ శాఖ నిర్లక్ష్యం చేసినా, ఏ అధికారి వల్ల నిర్లక్ష్యం జరిగి నిధులు సక్రమంగా వినియోగం కాకపోయినా, ఆ సంబంధిత అధికారికి శిక్ష వేసే విధంగా ఉండేలా, ఎటువంటి కాలపరిమితి లేకుండా ఆ చట్టాన్ని అమలు చేయడానికి వివిధ స్థాయిలలో అంటే జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో అధికారులు, అనధికారులతో కూడిన కమిటీలను ఏర్పాటు చేస్తూ, ఆయా విభాగాలలో నిధులు ఖర్చు అయ్యేలా చూసేలా ఆర్థిక శాఖలో ఒక ప్రత్యేక సెల్‌ని ఏర్పాటు చేస్తూ, ఒక గొప్ప చట్టాన్ని ప్రభుత్వం నిన్న శాసనసభలో ఆమోదింప చేసుకున్న విషయాన్ని నేను ఈ సందర్భంగా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

మనం నిన్న చట్టం చేసుకున్నప్పటికీ, గతంలో ఉన్న చట్టాలను స్ఫూర్తిగా తీసుకొని, ఈ మూడు సంవత్సరాల కాలంలో ఎన్నో కొత్త పథకాలను ప్రవేశపెట్టాం. ఆ వర్గాల వారి కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి, సమాజానికి వారికి మధ్య ఏదైతే అంతరం ఉందో , మిగతా సమాజానికి, వేగానికి వారు దూరంగా ఉన్నారో దాన్ని పూర్తి చేయడానికి, కార్యక్రమాలు పూర్తి చేయాలనే స్ఫూర్తి ఏదైతే ఉందో దాన్ని ముఖ్యమంత్రిగారు ముందు తీసుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి గౌరవ ముఖ్యమంత్రిగారితో మాకు వ్యక్తిగతంగా పరిచయం ఉంది. 2001 నుంచి ఇప్పటి వరకు ఎన్నో

సందర్భాలలో ఈ దేశంలో ఉన్న దళితులు, మైనారిటీల పరిస్థితులపై ఆయన బాధ పడి, సహచరులకు ఎన్నో విషయాలు నేర్పిన సందర్భాలున్నాయి.

1.00 మ. 2001 నుండి ఇప్పటి వరకు ఎన్నో సందర్భాల్లో వారు ప్రత్యేకంగా దళితులు, మైనారిటీల గురించి బాధపడిన సందర్భాలు సహచరులందరూ కూడా చూడడం జరిగింది. 1985లోనే వారు సిద్ధిపేట నియోజకవర్గంలోని దళితుల పరిస్థితులను చూసి ఆనాడే దళితుల్లో ఒక విశ్వాసాన్ని పెంచాలి, ఈ ప్రభుత్వం మనది కాదు, మనకి ఏమి రాదు, ఈ సమాజం నుండి మనకు ఆదరణ లభించదు అనేటువంటి ఒక భావనను పోగొట్టాలనే ఆలోచనతో, అవును తప్పకుండా ఈ సమాజం హక్కుదారులం, ఈ ప్రభుత్వంలో మాకు భాగస్వామ్యం ఉందనే పద్ధతుల్లో దళితులు ఉండాలనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు ఆనాడే దళిత జ్యోతి కార్యక్రమాన్ని ఈ దేశంలో మొట్టమొదటిసారిగా ప్రారంభం చేయడం జరిగింది.

అప్పటినుండి ఇప్పటి వరకు గౌరవ ముఖ్యమంత్రి గారికి పూర్తి అవగాహన ఉంది. ఉద్యమ సందర్భాల్లోనే మనం ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం, ముఖ్యమంత్రి అవుతాననే భావన లేకుండానే తెలంగాణ ఉద్యమాన్ని నడిపినప్పుడే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఏ, ఏ వర్గాలకి ఎటువంటి ప్రయోజనాలు చేకూర్చాలో, ఎటువంటి కార్యక్రమాలు అందించాలో వాటన్నింటినీ ఒక మ్యానిఫెస్టో రూపంలో విడుదల చేసిన సంగతి మనందరికీ తెలుసు. టి.ఆర్.ఎస్. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో కేవలం 2014 ఎన్నికల సందర్భంలో రూపొందించింది కాదు. అంతకుముందు రెండు సంవత్సరాల ముందే ఉద్యమాన్ని నడుపుతున్న సందర్భంలోనే రూపొందించినటువంటిది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఇదిగో ఈ, ఈ పద్ధతుల్లో కార్యక్రమాలు అమలు జరగాల్సి ఉంటుందని చెప్పి గౌరవ ముఖ్యమంత్రి గారు ఆనాడే ఈ సమాజం పట్ల, తెలంగాణలో ఉన్న దళిత, గిరిజన, మైనారిటీల పట్ల వారికుండే ప్రేమను స్పష్టం చేయడం జరిగింది.

గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా మరియు 2013లో సబ్‌ప్లాన్ క్రింద కేటాయించిన నిధులు పూర్తి స్థాయిలో ఖర్చు చేయలేదని అన్నారు. కానీ, అది వాస్తవం కాదు. గత మూడు సంవత్సరాల్లో కూడా 2014-15లో 15.58శాతం, 2015-16లో 15.45శాతం, 2016-17లో 15.50శాతం నిధులు ఖర్చు చేయడం జరిగింది. వాస్తవానికి చట్టం ప్రకారం 15.45శాతం వరకే ఖర్చు చేయాల్సి ఉంది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో 16.33శాతంతో రూ.14,375.13కోట్లను కేటాయించడం జరిగింది. అంటే, చట్ట ప్రకారం రావాల్సిన శాతానికంటే దాదాపు రూ.773కోట్లు అధికంగా ఈ సంవత్సరానికి ఎస్సీ సబ్ ప్లాన్‌లో నిధులు కేటాయించడం జరిగిందని మీద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

అదేవిధంగా గతంలో ఉన్న కార్యక్రమాలన్నీ కూడా గొప్పగా పునరుద్ధరించి వాటిలో ఉన్న లోపాలను సరి చేశాం. ఉన్నవాటిని కూడా సంస్కరించి మంచి ఫలితాలను ఇచ్చే పద్ధతుల్లో ఈ మూడు సంవత్సరాల్లో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఎంతగానో ఉపయోగపడినావని తమరి ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

ప్రత్యేకించి ఆ బ్రిడ్జ్‌ని పూర్తి చేయాలనే ఆలోచనలో భాగంగా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని 2013లో ఏదైతే చెప్పిందో దానిని స్ఫూర్తిగా తీసుకొని మేము కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. కళ్యాణ లక్ష్మి పథకంలో ఇప్పటివరకు దాదాపు 57,700మంది ఎస్సీ కులాల సోదరీమణులు లబ్ధి పొందడం జరిగింది. అందుకు దాదాపు రూ.299కోట్లు గత సంవత్సరం ఆ పథకం మీద ఖర్చు చేయడం జరిగింది. దానిని ఈ సంవత్సరం రూ.75,116/-లుగా పెంచడం జరిగింది. అదేవిధంగా హాస్టళ్లలో సన్న బియ్యం ఇచ్చేటువంటి కార్యక్రమం కూడా కొత్తగా పెట్టినటువంటి కార్యక్రమంగా తెలియజేస్తున్నాను.

యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గతంలో ఒక్కొక్కరికి లక్ష రూపాయల వరకే ఇస్తూ అందులో యాభై శాతం వరకే సబ్సిడీ ఉండేది. కానీ, మా ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవ ఉప ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో, గౌరవ ఆర్థిక శాఖా మాత్యులు శ్రీ ఈటల రాజేందర్ గారు, బి.సి. శాఖ మంత్రివర్యులు శ్రీ జోగు రామన్న గారు అలాగే గౌరవ మంత్రివర్యులు శ్రీ ఎ.చందూలాల్‌గారు సభ్యులుగా ఏ, ఏ పథకాలు ప్రవేశపెట్టడం ద్వారా నిజంగా యువకులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి, ఏ, ఏ పథకాలు ప్రవేశపెడితే వారు దారిద్ర్య రేఖనుండి బయటపడే అవకాశం ఉంటుందని, ఏ పథకాలు ప్రవేశపెడితే వారి జీవితాల్లో వెలుగు వస్తుందో ఒకసారి ఆలోచన చేసి మంచి పథకాలు రూపొందించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ఆదేశాల మేరకు వారు అన్ని విషయాలను పరిశీలించి ఏ, ఏ ప్రాంతాల్లో ఏ పథకాలు ప్రవేశపెడితే అక్కడ ఉండే అవసరాలు, అక్కడ ఉండే డిమాండును బట్టి చేయవచ్చనే ఆలోచనతో వారు చేసిన సూచనల మేరకు యూనిట్ కాస్ట్‌ను రూ.10లక్షలకు పెంచుతూ, సబ్సిడీని కూడా 80శాతం వరకు పెంచి కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది.

ఇప్పుడు మేము ఇచ్చిన పథకాల్లో ఒక్కొక్క పథకంలో రూ.5లక్షల వరకు కూడా సబ్సిడీ ఇస్తూ యువకుల ఉపాధి అవకాశాల్ని పెంపొందించేందుకు ప్రయత్నం చేశాం. గత సంవత్సరం దాదాపు 40వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేసి దాదాపు రూ.400కోట్లు ఆ పథకంపైన ఖర్చు చేయడం జరిగింది.

అదేవిధంగా గతంలో విదేశీ విద్యకు సంబంధించి కూడా అంబేద్కర్ ఓవర్సీస్ నిధి పథకం ప్రారంభించబడింది. గతంలో రూ.10లక్షల వరకే అవకాశం ఉండేది, అలాగే విద్యార్థులు విదేశాలకు వెళ్లేందుకు ఒకే ఫ్లైట్ చార్జీ మాత్రమే ఇస్తుండేది. కానీ, ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత వెళ్లడానికి మాత్రమే టికెట్ ఫేర్ ఇస్తున్నారు, రావడానికి టికెట్ ఫేర్ ఇవ్వడం లేదని, రావడానికి కూడా టికెట్ ఫేర్ కల్పించాలని లేదంటే మేము పోలేని పరిస్థితి ఉందని చాలామంది తల్లిదండ్రుల ద్వారా విజ్ఞాపన పత్రాలు రావడం జరిగింది. ఇంకా ఇతర కొన్ని లోపాలను కూడా సరిచేస్తూ, రూ.10లక్షల నుండి రూ.20లక్షల వరకు గౌరవ ముఖ్యమంత్రి గారు పెంచడం జరిగింది. దాని తరువాత చాలామంది ముందుకు వచ్చి ఇప్పటివరకు దాదాపుగా 340 మందికి పైగా ఆ పథకాన్ని ఉపయోగించుకొని విదేశీ విద్యకు వెళ్లడం జరిగింది. అదేవిధంగా అందులోనే ఇంట్లో ఒకరు వెళితే, ఇంకొకరికి అవకాశం లేదనే నిబంధన ఉండేది. అది చాలా అన్యాయమని, ఇంట్లో అన్న చదువుకున్నాడు కాబట్టి, తమ్ముడుకి అవకాశం లేదనేది ఏదైతే ఉందో అది చాలా పొరపాటు అవగాహనతో పెట్టిన విషయం కాబట్టి, దానిని కూడా తీసివేసి కుటుంబంలో ఎంతమంది విదేశీ విద్య చదువుకుంటామంటే అంతమందికి అవకాశం కల్పిస్తూ ఆ నిబంధనను కూడా లిబరలైజ్ చేయడం జరిగిందని మీద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

మూడెకరాల భూమి పథకాన్ని కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు స్వయంగా ఆలోచన చేసి, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులుగా పని చేసే పేద దళితులు ఎవరైతే ఉన్నారో వారు ఎవరైతే ముందుకు వచ్చి మాకు మూడెకరాల భూమి కావాలని కోరుకుంటారో వారికి మూడెకరాల భూమిని అందించాలని తీసుకున్న పథకమని తెలియజేస్తున్నాను. ఇందులో భాగంగా గత సంవత్సరం దాదాపు 9వేల ఎకరాలు మూడు వేల కుటుంబాలకి ఇవ్వడం జరిగింది. అయితే ఈ సంవత్సరం ఒకేసారి పదివేల ఎకరాలను ఇవ్వాలని చెప్పి డా.అంబేద్కర్ గారి 125వ జయంతి సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు భూమినంతా కూడా పూల్ చేసి పెట్టి ఏప్రిల్ 14వ తేదీన 10వేల ఎకరాలు ఒకేరోజు అందించాలని ప్రభుత్వం కార్యక్రమం రూపొందించింది. ఆ కార్యక్రమాన్ని కూడా విజయవంతంగా అమలు చేస్తూ ముందుకు పోతున్నామని తెలియజేస్తున్నాను.

అన్నింటికి విద్యే మూలం అని భావించాము. భారతదేశంలో కొద్దిమందికే విద్యను అందుబాటులో పెట్టి, మిగతా వర్గాలని విద్యకు దూరం చేయడం ద్వారానే ప్రపంచంలో మిగతా దేశాలతో పోటీ పడే విషయంలో కొన్ని పరిస్థితుల్లో తల దించుకునే పరిస్థితులున్నాయని దానినుంచి బయట పడాలంటే, ఆ అంతరాలను పూడ్చాలంటే అందరినీ సమానంగా చూసేది విద్యనే కాబట్టి, విద్య అవకాశాలను పెంచాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచన చేసి పెద్ద ఎత్తున రెసిడెన్షియల్ పాఠశాలలని ఇవ్వాలని చెప్పి 103 రెసిడెన్షియల్ పాఠశాలలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఇప్పటివరకు దళిత మహిళలు డిగ్రీ చదువుకునే అవకాశాలు లేక ఇంటర్ మీడియట్ పూర్తి కాగానే పెళ్లిళ్లు చేసుకొని వెళ్లిపోతున్న సందర్భం చూసి, మాకు చదువు అందుబాటులో లేదనుకునే వారి బాధల్ని అర్థం చేసుకొని 30 మహిళా డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలను ఈ సంవత్సరం మంజూరు చేసి 23 కళాశాలలను ప్రారంభించడం జరిగిందని తెలియజేస్తున్నాను.

ఈ సంవత్సరమే ప్రారంభించినప్పటికీ, మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలు జరిగితే రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్సిటీ పరిధిలల్లో కూడా నూతనంగా ప్రారంభించబడిన ఎస్సీ రెసిడెన్షియల్ మహిళా కళాశాల విద్యార్థులే 1st, 2nd, 3rd ranks సాధించారనే విషయాన్ని ఈ సందర్భంగా నేను గౌరవ సభ్యులకి సగర్వంగా తెలియజేస్తున్నాను. అంటే మేము చేసే కార్యక్రమం ఎంత చిత్తశుద్ధితో చేస్తున్నామో అది ఎంత పకడ్బందీగా అమలు అవుతుందో పెట్టే ఖర్చులో ప్రతి రూపాయి కూడా ఏ రకంగా సద్వినియోగం అవుతుందో చెప్పడానికి ఇంతకుమించిన ఉదాహరణ అవసరం లేదని నేను భావిస్తున్నాను.

గతంలోనే ప్రారంభించబడిన సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లు, పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకి ఈ సంవత్సరం 95శాతం ఉత్తీర్ణత వచ్చిందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ఈ రకంగా తెలంగాణలో దళిత వర్గాల అభివృద్ధి కొరకు గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో పైనుండి క్రింది స్థాయి వరకు అధికారులందరూ కూడా పూర్తి స్థాయిలో చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని తెలియజేస్తున్నాను. ఖర్చు చేసే ప్రతి పైసా కూడా ఈ సమాజంలో ఉండే అంతరాల్ని తొలగించడానికి, జరుగుతున్న కృషిలో భాగస్వాములు అవుతూ ప్రభుత్వం చేస్తున్న ఈ కృషిని గౌరవ సభ్యులందరు కూడా అభినందిస్తారని ఆశిస్తూ, సెలవు.

మిస్టర్ ఛైర్మన్ః స్త్రీ, శిశు సంక్షేమంపై ఆర్థిక మంత్రివర్యులను సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ః అధ్యక్షా, సంక్షేమంపై పాల్గొన్న గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు, శ్రీ డి. రాజేశ్వర్ రావు గారు, శ్రీ ఎన్.రామచంద్ర రావు గారు, శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు గారు, శ్రీ సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ గారు, శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ గారు, శ్రీ సభావత్ రాములు నాయక్ గారు మాట్లాడారు. అలాగే గౌరవ ప్రధాన ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ తాను వచ్చే బడ్జెట్ గురించి గానీ, పథకాల గురించి గానీ మాట్లాడకుండా 2016-17 బడ్జెట్‌లో ఎన్ని నిధులు కేటాయించారు, అందులో ఎన్ని నిధులు ఖర్చు చేశారో చెప్పాలని కొన్ని సూచనలు చేయడం జరిగింది, అది మంచి సూచన కూడా.

సంక్షేమం క్రింద ముఖ్యంగా మూడు శాఖలున్నాయి. అందులో Woman and Child Welfare, Disabled Welfare, Juvenile Welfare ఉన్నాయి. దీనిమీద గౌరవ సభ్యులు శ్రీ ఎన్. రామచంద్ర రావు గారు మరియు మరొక సభ్యుడు కొన్ని అంశాలను ప్రస్తావించడం జరిగింది. వాస్తవంగా శాసనసభ్యులకి గానీ, శాసనపరిషత్తు సభ్యులకి గానీ అసలు ఈ డిపార్టుమెంట్‌ల మీద కొద్దిమందికి తప్ప, ఎక్కువమందికి పెద్ద అవగాహన ఉండేటువంటి ఆస్కారం లేదు. నేను కూడా పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా చేశాను. ఇప్పుడు మంత్రిగా కూడా చేస్తున్నాను. ఎన్ని రకాల పథకాలు ఈ శాఖలు అమలు చేస్తున్నాయో చాలా మందికి తెలియదు.

Woman and Child Welfare అనగానే కేవలం అంగన్ వాడి పిల్లలు ఉంటారనే భావన ఉంటుంది. Juvenile Welfare అనగానే కేవలం ఆ పిల్లలకి సంరక్షణ అనే బాధ్యత ఉంటుందనే భావన ఉంటుంది. Disabled Welfare అనగానే వారికేదో కొన్ని సెంటర్స్ ఉంటాయి. వారికి కొంత ఎక్విప్‌మెంట్ ఇస్తారనే భావన ఉందే తప్ప, అంతకన్న గొప్ప సమాచారం అందరి దగ్గర లేదు. కానీ, 30, 35 రకాల కార్యక్రమాలని వివిధ స్టేజీలల్లో, వివిధ పద్ధతులల్లో అమలు చేస్తున్న శాఖలు ఈ శాఖలని చెప్పి గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

(గౌరవ డిప్యూటీ ఛైర్మన్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

ఒక్క మాటలో చెప్పాలంటే అనాథలకి, అభాగ్యులకి, అంగవైకల్యంతో మగ్గుతున్న వారికి, కుటుంబాలకే భారమై బ్రతుకుతున్న జీవులకి ఆ అన్ని వర్గాలని ఆదుకొని, అక్కున చేర్చుకొని వారిని ప్రోత్సహించేటువంటి డిపార్టుమెంట్ అంటూ ఉంటే ఈ డిపార్టుమెంటులే. ఇన్ని సంవత్సరాల తరువాత కూడా ఇంకా భారతదేశంలో అనేక రకాలుగా, అనేక రంగాల్లో వెనుకబడి ఉన్నాము. గౌరవ సభ్యులు శ్రీ ఎన్. రామచంద్ర రావు గారు ఈరోజు కూడా ప్రస్తావిస్తూ, ఈనాటికి కూడా గిరిజన తండాల్లో ఆడ పిల్లలను అమ్ముకునే దుస్థితి ఉందని చెప్పడం జరిగింది. ఇంత ఎదిగిన సమాజంలో కూడా ఆడపిల్లలని చంపేటువంటి దౌర్భాగ్య పరిస్థితి ఉంది. జెండర్ రేషియోలో విపరీతమైన గ్యాప్ ఏర్పడుతోంది. మొగ పిల్లల సంఖ్య 1000 ఉంటే, ఆడపిల్లల సంఖ్య 914 ఉంది.

అలాంటి సందర్భంలో ఇన్ని రకాల కార్యక్రమాలు అమలు జరుగుతున్నప్పటికీ కూడా ఇంకా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదనేది సత్యం. తప్పకుండా వీటిని రీడిజైన్ చేసుకోవాల్సిన అవసరం ఉంది, రీఓరియెంటేషన్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. వాటిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కేవలం నిధుల కేటాయింపు, డిపార్టుమెంట్ ప్రోగ్రాములే కాకుండా effectiveగా అమలు చేసుకొని result orientedగా చేసుకోవాల్సిన అవసరముందని మా ప్రభుత్వం భావిస్తోంది.

ఇందులో కొన్ని కార్యక్రమాలు విపత్కర పరిస్థితుల్లో ఉన్న మహిళల కోసం 13 సంస్థలు నిర్వహించబడుతున్నాయి. 13లో ఎ, బి, సి లాంటి వర్గీకరణలు కూడా ఉన్నాయి. Service homes, State homes, Risk homes, Working Women Hostels, వయోవృద్ధుల సదనాలు, కళాశాల బాలికల సదనాలు వీటికి అదనంగా విపత్కర పరిస్థితుల్లో ఉన్న అక్రమ రవాణా బాధితులు, వ్యాపారపరమైన లైంగిక దోపిడికి గురైన మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం నిధులతో రాష్ట్రప్రభుత్వం అనేక రకాలైన కార్యక్రమాలు నడుపుతోంది.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కొన్నింటిలో కొద్దిగా మార్పులు చేయడం జరిగింది. అందులో ఏడు నెలల నుండి మూడు సంవత్సరాలు ఉన్నటువంటి పిల్లల కోసం గతంలో 8 గ్రుడ్లు ఇస్తే, అది ఇప్పుడు 16 గ్రుడ్లకు పెంచడం జరిగింది. మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాలు ఉన్నటువంటి పిల్లలకి ప్రతి నిత్యం గ్రుడ్లు ఇవ్వాలని అంతకుముందు 16 గ్రుడ్లు ఉంటే, ఇప్పుడది 30 గ్రుడ్లకి పెంచడం జరిగింది.

సంక్షేమం మీద ఖర్చు పెట్టడమంటే, చాలామందికి ఇది dead investment అనే భావన ఉంది. కానీ, ఆరోగ్యవంతమైన రాష్ట్రం, ఆరోగ్యవంతమైన దేశం లేకుండా మనం ముందుకు పోలేము. గర్భిణీ స్త్రీల కొరకు, పాలిచ్చే స్త్రీల కొరకు గతంలో 16 గ్రుడ్లు ఇచ్చేవారు, కానీ ఇప్పుడు 30 గ్రుడ్లు ఇస్తున్నాము. 2017వ ఆర్థిక సంవత్సరం నుండి అంగన్‌వాడి సెంటర్లకి, ఇతర హోంలు ఏవైతే నడుస్తున్నాయో జువైనల్

హాస్టల్‌లకి గానీ, ఇతరత్రా హాస్టల్‌లకి అన్నింటికీ అన్ని కేంద్రాలలో సన్న బియ్యాన్ని సరఫరా చేయబోతున్నామని ఈ సందర్భంగా ప్రకటిస్తున్నాము. దత్తతకు సంబంధించి కొంత కాంప్లికేట్ ఉంటే, కొంత సులభతరం చేయడం జరిగింది. దీనిని ఆన్‌లైన్ ద్వారానే నిర్వహించడం జరుగుతోంది. దీనిని ఆగస్టు 1, 2015 నుండి ప్రవేశపెట్టడం జరిగింది. ఈ adoptionలో ఏవైతే సమస్యలున్నాయో, వాటన్నింటినీ కూడా స్టడీ చేసుకొని ఆ సమస్యలని తీసివేసే కొత్త adoption guidelinesని 16-01-2015 నుండి అమలు చేస్తున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, S.C. Welfareలో గానీ, BC Welfareలో గానీ, ST Welfareలో గానీ, Minority Welfareలో గానీ, లేదా Women and Child Welfareలో ఖర్చు చేస్తున్న నిధుల గురించి గౌరవనీయులు ఎల్.ఓ.పి. గారు మాట్లాడడం జరిగింది. ఈ సంక్షేమ పథకాల్లో 80 నుండి 90శాతం నిధులు తప్పకుండా ఖర్చు చేయాల్సిన అవసరం ఉంటుంది. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులుంటారు వారికి అన్నీ ఇవ్వాల్సిందే, రెసిడెన్షియల్ పాఠశాలలు ఉంటాయి, వాటికి నిధులు కేటాయించవలసిందే ఖర్చు జరగాల్సిందే. కేవలం economical support పథకాల్లో తప్ప, మిగతా అన్నింటిలో కూడా ఎక్కడా కూడ ఖర్చు అయ్యేటటువంటి పరిస్థితి లేదని చెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

Women and Child Welfareలో కూడా కేటాయించిన నిధుల కంటే ఎక్కువ ఖర్చు పెట్టుకునేటువంటి ఆస్కారం ఉంటుంది. అందులో గ్రుడ్లు ఇచ్చేది ఆగదు, అన్నం పెట్టేది ఆగదు, ఇతరత్రా కాస్మోటిక్ ఛార్జీలు ఆగవు. కాబట్టి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలియజేస్తున్నాను. రోజు, రోజుకి ఆ institutions యొక్క సంఖ్యను కూడా పెంచుతోంది కాబట్టి రోజు, రోజుకి క్వాంటిటీని కూడా పెంచే ప్రయత్నం చేస్తోంది కాబట్టి, ఎక్కడ కూడా ఈ నిధులు ఖర్చు కావనే భావన ఉండదు.

1.20 మ. అధ్యక్షా, దేశంలోనే సంక్షేమ రాష్ట్రం ఏది అంటే అది తెలంగాణ రాష్ట్రమని తెలియజేస్తున్నాను. అనేక రాష్ట్రాల వారు కూడా తెలంగాణ ప్రభుత్వం గొప్ప పథకాలను ప్రారంభించి, వెనుకబడిన వర్గాల వారు వారి కాళ్ల మీద వారు నిలబడే విధంగా పునాదులు వేస్తున్నదని ప్రశంసిస్తున్నారు. పేదవారిని ఆదుకోవడం, వారికి అన్నం పెట్టడం, వారిని ప్రమోట్ చేసుకోవడం, తదుపరి వారి కాళ్ల మీద వారు నిలబడాలంటే విద్యను అందించడం ద్వారానే సాధ్యమైతుందని విద్యను రెండవ మార్గంగా ఎంచుకున్నాము. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుపడకుండా తెలంగాణ రాష్ట్రం బాగుపడదు కాబట్టి, కులవృత్తులతోపాటు వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యాన్ని ఇస్తున్నాము. ఈ మూడంచెల విధానం ద్వారా తెలంగాణ ప్రభుత్వం ఈ దేశంలోనే గొప్ప రాష్ట్రంగా మారబోతుందనే విశ్వాసాన్ని కలిగి ఉన్నాం. దానికోసం ప్రతిపక్షం, పాలకపక్షం అని కాకుండా మనందరం కలిసి బంగారు తెలంగాణకు బాటలు వేయాలని, ఆ దిశగా కృషి చేయాలని కోరుతున్నాను. ఈ చర్చలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): شکریہ صاحب!

جناب بی۔ وینکٹیشورلو (Janab B.Venkateshwarlu): چیئرمین صاحب! بجٹ الگ دی ہے۔

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): ٹھیک ہے۔ میں کہہ رہے ہوتے ہی بجٹ کی شروعات کی ہوں آپ۔

ఎప్పుడు కూడా ఇలాంటి లఘు చర్చలు జరిగినప్పుడు winding up అపోజిషన్ పార్టీ లీడర్ చేస్తూ క్లారిఫికేషన్స్ అడుగుతారు. వెల్ఫేర్ మినిస్టర్‌గారు మాట్లాడుతూ, శాసనసభలో డిమాండ్స్ మీద డిస్కషన్ ఉంది, నేను అక్కడికి వెళ్లాల్సి ఉంది కాబట్టి దయచేసి క్లారిఫికేషన్స్ మాత్రమే అడగండని అన్నారు. మినిస్టర్ గారి కోరిక మేరకు వారికి మేము సహకరిస్తూ క్లారిఫికేషన్స్ వరకే అడగదలచుకున్నాం. మేము ఇప్పటి వరకు ఏమనుకున్నామంటే, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల జనాభా 85 శాతం ఉందని, మిగిలిన 15 శాతం ఓసిలు ఉన్నారని అనుకున్నాము. కానీ మొన్న గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ముఖ్యమంత్రిగారు సభలో మాట్లాడుతూ, 85 శాతం కాదు 91 శాతం ఉన్నారని తెలిపారు.

శ్రీ జి. జగదీష్‌రెడ్డి: అధ్యక్షా, మొదట దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల వారు 85 శాతం పైగా ఉండటం వాస్తవం. SKS మరియు ఇతర సర్వేల ప్రకారం దాదాపు 90 శాతం దాటుతున్నట్లుగా ఉందని చెప్పారు. 91 శాతం ఉన్నదని స్పష్టంగా చెప్పలేదు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, సరే నేను డైరెక్ట్‌గా చెప్తాను. తమరు తిప్పి చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారు అన్నారు కావాలంటే రికార్డ్‌లను కూడా తెప్పించుకొని వినండి. మూడు బడ్జెట్‌లలో కూడా ఈ వర్గాల వారికి ఎంత కేటాయించారో అంత ఖర్చు పెట్టినట్లుగా లేదు. 2016-17వ సంవత్సర బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, మరియు బలహీన

వర్గాల వారికి కేటాయించినది రూ. 3,117 కోట్లు, ఖర్చు చేసినది రూ.2,113 కోట్లు ఖర్చు పెట్టినట్లుగా శ్రీ జోగు రామన్న గారు తెలిపారు. మీరు చెప్పిన లెక్కల ప్రకారం మిగిలిన 30 శాతానికి ఆర్థిక శాఖ మంత్రిగారు assurance ఇవ్వాలని కోరుతున్నాను. వారికి కేటాయించిన నిధులలో మిగిలిన నిధులను విడుదల చేయాలని కోరుతున్నాను. వారికి కేటాయించిన నిధులను క్యారీఫార్వర్డ్ కాకుండా, వారిని మోసం చేయకుండా మిగిలిన నిధులను విడుదల చేయాలని కోరుతున్నాను. అదే విధంగా మిగిలిన పథకాలను కూడా పూర్తి చేయాలని ఆశిస్తున్నాను.

2016 — 17 సంవత్సర బడ్జెట్‌లో ఎస్టీలకు రూ.2,273 కోట్లను కేటాయించగా, రూ.931 కోట్లను మాత్రమే అంటే 41 శాతం మాత్రమే ఖర్చు పెట్టినట్లుగా ఎస్టీ వెల్ఫేర్ మినిస్టర్ గారు తెలియజేసారు. ఫైనాన్స్ మినిస్టర్‌గారు, మంత్రిగారు ఇక్కడే ఉన్నారు. ఎస్టీలకు కేటాయించిన నిధులలో ఖర్చు మాత్రం చాలా ఉంది. ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను మార్చి డెవలప్‌మెంట్ ఫండ్స్‌గా తీసుకొచ్చి పెడుతున్నారని, దానిలో క్యారీఫార్వర్డ్‌గా ఉందని, ఆ నిధులను వేరే పథకాలకు మళ్లిస్తే వారి మీద తగుచర్యలు తీసుకుంటారని వివరించారు. దానికి నేను చాలా సంతోషిస్తున్నాను. ఈ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చాలా కష్టపడి తయారుచేశాము. దానికంటే మంచిగా తగు మార్పులు చేసి కొత్త బిల్లును తీసుకొస్తున్నారు. దానికి చాలా సంతోషపడుతున్నాము. కానీ అపెక్స్ బాడీ ఛైర్మన్‌గా అప్పుడు సిఎమ్‌గారే ఉన్నారు, ఇప్పుడూ సిఎమ్‌గారే ఉన్నారు. ముఖ్యమంత్రిగారు ఈ మూడు సంవత్సరాలలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ మీద ఒక్కసారి కూడా మీటింగ్ పెట్టలేదు. కానీ ఇప్పుడు చట్టం చేశాము అంటున్నారు. నాలుగు నెలలకు ఒకసారి కమిటీ మీటింగ్స్ పెడతామంటున్నారు పెట్టండి. మీరు ఒకసారి బడ్జెట్‌లో వారికి నిధులను కేటాయించిన తరువాత వారికి హక్కు వస్తోంది. తెలంగాణ రాష్ట్ర జనాభాలో వారి శాతం ఎక్కువగా ఉంది కాబట్టి వారి హక్కు వారికి ఇవ్వాలని కోరుతున్నాను. ఇతర శాఖలకు కొంత నిధులు తగ్గించి అయినా సరే, సంక్షేమ శాఖకు మాత్రం 100 శాతం నిధులను కేటాయించాలని కోరుతున్నాను.

అదే విధంగా జనాభా ప్రాతిపదిక ప్రకారం తండాలను పంచాయితీలుగా చేసి సర్పంచులను నియమిస్తామన్నారు. ఇప్పుడు ఎటువంటి ఇబ్బందులు లేవు.

نہیں بھائی، ایک پر ہی بولا میں۔ پانچ پر بات کرنا ہے مجھے۔

ہوم منسٹر صاحب کرتے۔ آپ بڑے بزرگ آدمی ہیں، ہم آپ کے بارے میں کچھ نہیں بول سکتے۔

ఇప్పుడు కొత్త జిల్లాలు, మండలాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఉదాహరణకు నిజామాబాద్ జిల్లా పరిషత్తు ఛైర్మన్ ఉంటే జిల్లాలు మూడు అయినా, నాలుగు అయినా కూడా జిల్లా పరిషత్తు ఛైర్మన్ మాత్రం ఆయన పీరియడ్ పూర్తి అయ్యేవరకు ఆయనే కొనసాగుతారని చెబుతున్నారు. అలాగే ఎస్సీ తండాలను జనాభాను ప్రాతిపదికగా తీసుకొని పంచాయితీలుగా డిక్లేర్ చేయండి. సమయం పూర్తి కాగానే వారు సర్పంచ్‌లుగా ఎన్నికవుతారు. గ్రామ పంచాయితీ సెపరేట్ అవుతుంది. వారికి ఎలక్షన్స్ పెట్టడం జరుగుతుంది. కొత్తగా జిల్లాలు ఏర్పడిన తరువాత కూడా పాత పద్ధతిలో జిల్లా పరిషత్తు ఏ విధంగా అయితే కొనసాగుతుందో, అలాగే పంచాయితీలు డిక్లేర్ చేసిన తరువాత కూడా తండా పంచాయితీలకు ఎలక్షన్స్ వచ్చినప్పుడు వారు కూడా ఛైర్మన్‌గా ఎన్నిక అవుతారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ట్రైబల్ జనాభా 9.5 శాతం వరకు పెరిగారు. గతంలో వీరు 6శాతం మాత్రమే ఉండేవారు. కేంద్ర ప్రభుత్వంలో కూడా వీరి జనాభాను ప్రతిపదికను రిజర్వేషన్ పెంచాలని, అదే విధంగా రాష్ట్రంలోని ఉద్యోగ, రాజకీయ, విద్యారంగాలలో మరియు ఇతర రంగాలలో వారి సీట్ల సంఖ్యను పెంచాలని కోరుతున్నాను.

پورا نہیں تھا ہم ایسا کر رہے ہیں۔ کیا کر رہے ہیں؟ آپ نے اماموں کو ایک ہزار روپے دیا، وہاں پانچ ہزار روپے ہے۔ آپ سال کو بارہ ہزار دے رہے ہیں، وہاں ساٹھ ہزار روپے اماموں اور موذنوں کی تنخواہ ہے۔ آپ نہیں بول رہے ہیں، لیکن آپ بھی بولے بول کر میں بول رہا ہوں ورنہ میں بولنے والا نہ تھا۔ اسی طریقے سے اردو کے بارے میں آپ نے کہا کہ ایک ضلع تھم بنا گیا۔ آج تک تین سال میں اس تھم کو اردو نہیں کر پا رہے ہیں آپ۔ کب کریں گے specific date کے دن میں ہم اردو کو یہاں دوسری سرکاری زبان بنا رہے ہیں گے۔ اس وقت 10 اضلاع تھے، اب 10 یا 31 اضلاع ہو گئے۔ ان 31 اضلاع کا تلنگانہ گزٹ میں notification بتائیے اس میں دوسری سرکاری زبان اردو کو declare کرنے کا آپ assurance دیجئے کہ کتنے دنوں میں کب، کیسے کریں گے۔ اس کا road map بتائیے۔ اس کے بعد اقلیتوں کے Urdu Computer Centers ہیں، پورے کے پورے 43 سنٹرس بند ہیں۔ آپ ان کو کب کھولیں گے؟ ان کا کرایہ نہ دینے کی وجہ سے بند ہو گیا، Computer Center بند ہو گیا، outdated computers ہو گئے۔ وہاں کام کرنے والوں کو تنخواہ نہیں ہے۔ اس طریقے سے ناانصافی ہو رہی ہے۔ محکمہ اقلیتی بہبود بالکل ناکارہ ہو گیا ہے۔ اسی طریقے سے پورے 33 Urdu Libraries بند پڑے ہوئے ہیں۔ ان کی تنخواہ نہیں ہے۔ کرنٹ کا بل نہیں ہے۔

محکمہ اقلیتی بہبود کی جانب سے ہمارے ڈپٹی سی ایم صاحب نے جواب دیا کہ پچھلے سال کا اقلیتوں کا بجٹ جو 1204 کروڑ تھا اس میں سے صرف 603 کروڑ، نہیں صرف 800 کروڑ خرچ ہونے بول کر بتا رہے ہیں۔ بہر حال جتنا بھی ہوا 63% خرچ ہوا۔ چیف منسٹر صاحب! میں آپ کے ذریعہ ڈپٹی سی ایم صاحب سے گزارش کر رہا ہوں کہ یہ جو تین سال گزر گئے ہیں، تین سال سے مسلسل یہی ہو رہا ہے۔ ایک سال 40% ہوا، دوسرے سال کی حکومت ہے 10 مہینے کا بجٹ ہے ٹھیک ہے۔ پھر ہوا تو 52% ہوا، اب آ کر 63% پر رک گیا۔ تلنگانہ بننے کے پہلے متحدہ آندھرا پردیش میں Muslim population 9.2% تھا۔ لیکن آج تلنگانہ کا Muslim and Christian population بارہ فیصد ہے۔ میں نئے بجٹ کے بارے میں بات نہیں کر رہا ہوں۔ پرانے بجٹ میں جو 1204 کروڑ ہے اس میں آپ نے additional 80 crores دینے کا وعدہ کیا تھا۔ وعدے کے تو اب نئے بجٹ میں کم ہو جاتا۔ اگر ہم 2017-18 کا بجٹ دیکھیں تو اور کم ہو جاتا۔ مگر میری آپ سے گزارش ہے کہ ان اسکیموں کو آپ لوگوں نے دینے کا وعدہ کیا ہے ان کو دیجئے۔ ہمارے سدھا کر ریڈی صاحب بولتے ہیں کہ بار بار آندھرا پردیش کا نام لیا جا رہا ہے، میں نے تو نہیں لیا۔۔۔

درگاہ حسین شاہ ولی 1622 ایکڑ کی جو زمین ہے، جس کا کورٹ میں کیس ہے، کچھ allotments ہو گئے، جیسا کہ اس میں لینکو ہے، اور کئی کمپنیوں کو الاٹ کیا گیا، لیکن جو باقی 800 ایکڑ ہے، میں اسی سیشن میں دوں گا بول کر سی ایم صاحب نے اعلان کیا۔ میں آپ کو وہ اعلان یاد دلا رہا ہوں۔ As a Deputy Chief Minister and Minister for Revenue, اوقاف بھی آپ ہی دیکھ رہے ہیں۔ 800 ایکڑ زمین کی خوشخبری آپ کب دیں گے، میں کب آپ کو مٹھائی کھلاؤں اور آپ کب ہم لوگوں کو یہ خوشخبری دیتے؟ اس کے بارے میں مجھے بتائیے۔ پھر اسی طریقہ سے اسلامک سنٹر کے بارے میں سی ایم صاحب نے ہاؤز میں اعلان کیا۔ آپ نے کہا کہ چھ ایکڑ زمین پر وہ بنایا جائے گا۔ وہ چھ ایکڑ کہاں ہے؟ پہلے جو دے، اس کا کورٹ سے stay آگیا۔ اب کون سی جگہ پر دینے والے ہیں، یہ بلڈنگ کب ہونے والی ہے، اس کا فنڈ already release کر کے نیا Head بنا کر اس میں ٹرانسفر کئے کیا؟ اس کے بارے میں بتائیے۔ اور قبرستانوں کے بارے میں زمینوں کے لئے جہاں بھی زمینیں ہیں، بتائیے۔ ورنہ جس طریقہ سے زیگا پروگرام کے لئے ہم لوگ کر رہے ہیں، 20%:80% کے حساب سے کیجئے۔ اب اس کے بعد S.C. welfare۔۔۔

గృహనిర్మాణ రంగంలో ఎస్సీల కోటా ఎక్కువగా ఉంటుంది. ఇండ్లు లేనివారు, గుడిసెలలో ఉండేవారు ఎక్కువ శాతం మా దళిత సోదరులే ఉంటారు కాబట్టి, గృహనిర్మాణాలు వేగంగా జరిపించి వారికి ఇండ్లను కేటాయించాలని కోరుతున్నాను. అలాగే ఎస్సీలకు మూడు ఎకరాల భూమి పంపిణీ కార్యక్రమం కూడా చాలా నెమ్మదిగా జరుగుతోంది. దానిని కూడా వేగవంతం చేయాలని కోరుతున్నాను.

రూ. 50,000 కోట్లను ఐదు సంవత్సరాలలో దళితుల సంక్షేమానికి ఖర్చు పెడతామని గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. కానీ ఇప్పటి వరకు రూ. 10,000 కోట్లను కూడా ఖర్చు పెట్టడం జరగలేదు. ఎస్సీ వెల్ఫేర్‌కు ఎంత కేటాయించారో ఆ నిధులను విడుదల చేసి ఖర్చు పెట్టాలని నేను డిమాండ్ చేస్తున్నాను. women and child welfareలో అంగనికలాంగులకి సంబంధించి గత సంవత్సరం రూ.42కోట్లను కేటాయిస్తే ఈ సంవత్సరం రూ.37కోట్లను మాత్రమే కేటాయించారు. రాష్ట్ర జనాభాలో 51 శాతం స్త్రీలు ఉన్నారు. వారికి కూడా క్యాబినెట్‌లో కనీసం మూడు సీట్లన్నా కేటాయించాలని కోరుతున్నాను. స్త్రీలకు క్యాబినెట్‌లో, కార్పొరేషన్లలలో సీట్లను కేటాయిస్తూ, సమాన హక్కులను కల్పించాలని కోరుతున్నాను. సంక్షేమ రంగంలో తెలంగాణ రాష్ట్రం మొదటి రాష్ట్రంగా ఉందని ఏవిధంగా అంటున్నారో అదే విధంగా వారికి భారీ మొత్తంలో నిధులను కేటాయించాలని, కేటాయించడమే కాకుండా కేటాయించిన నిధులను ఖర్చు పెట్టినప్పుడే మొదటి రాష్ట్రం అవుతుందని, అప్పుడే నిజమైన అభివృద్ధిని సాధించడం జరుగుతుందని తెలియజేస్తూ ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: 2017, మార్చి 27, సోమవారం ఉదయం 10.00 గంటలకు తిరిగి సమావేశం అయ్యేందుకు సభను వాయిదా వేయడమైంది.

(The House, then adjourned at 1.40 p.m. to meet again at 10.00 a.m. on Monday, the 27th March, 2017.)

☺☺☺

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**